శిక్షాస్మృతిలో పరువు నష్టనిబంధనల సవరణకు ప్రభుత్వ సుముఖత
—4 వ పేజీ

ఆంధ్రపత్రిక

యూరప్ రక్షణ ఏర్పాట్లపై మాస్కోలో కమ్యూనిస్టు రాజ్యాల సంప్రతింపులు
—4 వ పేజీ

THE ANDHRA PATRIKA - MADRAS సంపుటం 41. సంచిక 237 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 1-12-1954 Reg. No.M. 1118 6 పేజీలు వెల 1అణా.

318931

ఆంధ్రలో అధ్యక్షుని పాలన అమలుకు రాజ్యసభ ఆమోదం

కాంగ్రెసులో విలీనం కాన డానికి ప్రజాపార్టీ నిరాకరణ

రాజమండ్రి సమావేశంలో గుంటూరు తీర్మానం పునరుద్ఘాటన

ఎన్నికల మైత్రికోసం కాంగ్రెసుకు విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, నవంబరు 29: కాంగ్రెసులో విలీనం కావడానికి నిరాకరిస్తూ, ఆంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గంవారు యివాళటి సమావేశంలో, లోగడ గుంటూరులో చేసిన తీర్మానాన్నే పునరుద్ఘాటించారు ప్రకాశంగారు అధ్యక్షులుగా అభ్యర్థుల నిర్ణయానికి, ఉమ్మడిగా పార్లమెంటరీ బోర్డును ఏర్పాటుచేస్తూ, కాంగ్రెసు ప్రజాపార్టీలమధ్య, ఎన్నికల మైత్రిని కుదర్చాలని, విజ్ఞప్తిచేస్తూగూడా, ఆంధ్ర ప్రజాపార్టీ కార్యవర్గంవారు తీర్మానించారు

ఆంధ్రప్రజాపార్టీ కార్యవర్గ సమావేశంపార్టీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతన శ్రీ విక్రమ హాలులో జరిగింది క్రియాశీల బత్తిన రామకృష్ణారెడ్డి, టి వి ఎస్ దేవపతి రావు, ఎస్ బాగన్న, పైడా వెంకట నారాయణ (ఎం పి) పడేపల్లి రామచంద్రరావు, రాజాసాగి సూర్యనారాయణరాజు, డి బసివిరెడ్డి కొరం కొండన్నదొర, జా ఎల్ బాగేశ్వర రావు, కోట వెంకటరంగం, పులేటి సీతారామయ్య, వాడపల్లి కృష్ణంరాజు, ఎస్ కె వి కృష్ణమాచారి, అర్ రాజగోపాలరావునాయుడు (ఏలూరు) గారలు యింకా పలువురు సమావేశానికి హాజరైనారు.

ప్రత్యేక ఆహ్వానితులే సుమారు 100 మంది వచ్చి ఉన్నారు సమావేశం సరిగా మధ్యాహ్నం 2-30 లకు ప్రారంభమైంది అధ్యక్షులు విశ్వనాథంగారు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులను గోపాలరెడ్డిగారికి, తివకు జరిగిన సంప్రదింపుల సారాంశాన్ని ఇంతవరకు జరిగిన పరిస్థితులను పథలో వివరించారు. కాంగ్రెసు ప్రజాపార్టీ ఎన్నికల మైత్రికి ప్రజాపార్టీ పరతులను వివరిస్తూ, విశ్వనాథంగారు ఒక ముసాయిదా విజ్ఞాపన తయారుచేసారు అది పథలో చదివి వినిపించారు ప్రకాశంగారు అధ్యక్షులుగా కాంగ్రెసు, ప్రజాపార్టీలకు అభ్యర్థులను నిర్ణయించేందుకు ఉమ్మడిగా ఒక సంఘాన్ని యేర్పాటుచేయాలని తమ విజ్ఞాపనలో విశ్వనాథంగారు తెలియజేశారు. ఆ విజ్ఞాపనలోని అంశాలను తీర్మానం రూపంలో పథవారు ఆమోదించారు. పార్టీ శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ముందు అవసరమైన సంప్రదింపులు వగైరా జరిపే అధికారం విశ్వనాథంగారికి యివ్వబడినట్లు తెలుస్తున్నది.

ప్రజాపార్టీ కార్యవర్గం ఆమోదించిన తీర్మానం ప్రతిని యీ పాయంత్రం రాజమండ్రిమీదుగా కలకత్తా మద్రాసు మెయిలులో వెడుతున్న శ్రీ ప్రకాశంపంతులుగారికి అందజేయబడింది ప్రకాశంకాంగ్రెసు అధ్యక్షులను గోపాలరెడ్డిగారికి గూడా తీర్మానం ప్రతి ఒకటి పంపబడుతుంది

కార్యవర్గ తీర్మానంలోని అంశాలపై ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు యిచ్చిన సమాధానమేమిటో తెలుసుకొని, ఆ మీమ్మట ప్రజాపార్టీ, ఎన్నికల సందర్భంలో ముందు తీసుకోవలసిన దర్యాప్తును నిర్ణయించుకొంటుందని తెలియవస్తోంది

తీర్మానంపూర్తి పాఠం

ఇవాళ ప్రజాపార్టీ సమావేశంలో ఆమోదింపబడిన తీర్మానం పూర్తి పాఠం

"ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ గోపాలరెడ్డిగారికి జరిపిన సంప్రదింపులగురించి, పార్టి కార్యదర్శి తెలిపిన విషయాలను యీ కమిటీగారు విన్నారు. ప్రస్తుత పరిస్థితిని గురించి శ్రద్ధగా జాగ్రత్తగా పరిశీలించిమీదట, రాబోవు ఎన్నికలలోనూ, ప్రజాపార్టీ కాంగ్రెసుపార్టీలు కలసి పనిచేయడం మంచిదని యీ కమిటీవారు అభిప్రాయపడుతున్నారు గత 18 నెలలోనూ, రాష్ట్ర పరిపాలనలో, యీ రెండు పార్టీలు కలసి మెలసి పనిచేశాయి గనుక రాబోవు ఎన్నికలలో గూడా కలసిపనిచేయడం విధాయకమని అలా పరస్పర సహకారాన్ని అహ్వానించడంగూడా అవసరం ఈ సమష్టియత్నంలో పాల్గొనదలచినవర్గాల సహకారాన్ని మేము ఆహ్వానిస్తున్నాము

అన్యోన్యసద్భావంమీద నేలలాంటి పరస్పరసహకారం యేర్పడాలి కాంగ్రెసులో విలీనం కావాలనే ప్రసక్తికి, పార్టీలలో మార్పుల రావాలనే సంభావనలకు వ్యవధి లేదు ఇలాంటి సమయాలలో, కాంగ్రెసు పార్టీ అలాంటి విషయాల ప్రసక్తి తేరాదు అంతేగాకుండా అన్యోన్య సహకారానికి అనువైన పరిస్థితి కల్పించాలి

ప్రస్తుతపరిస్థితిలో ఒక పార్టీగా ఉండాలనేవాదం పరిణామదశగాదు పరిస్థితులను సరిగా అర్థంచేసుకోలేదని ఆవాదంవల్ల తెలుస్తున్నది అసలుప్రభుత్వం పడిపోవడానికి, మిగతా పాటికన్నా కాంగ్రెసు పార్టీయే ముఖ్యంగా కారణం మిగతా పరిస్థితులలో, ఒక పార్టీవల్ల కలిగే ప్రయోజనాలను కొక్కి చెప్పవచ్చునేమోగాని, ప్రస్తుతం అలాంటి విషయాలను ఆలోచించడం అవసరమని తోచదు

(5 వ పేజీ చూడుడు)

విశిష్టమైన సంప్రదాయం ఏర్పాటైందని హోంమంత్రి ఉద్ఘాటన

న్యూఢిల్లీ నవంబరు 30: ఆంధ్రరాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలనాన్ని గురించిన ప్రఖ్యాపనాన్ని రాజ్యసభ నేడు నోటి ఓటుతో ఆమోదించింది ఈ ఆమోదానికి ముందు హోం మంత్రి డా॥ కట్జూ రెండురోజులు దీన్నిగురించి జరిగిన చర్చకు సమాధానం ఇచ్చారు

ఆంధ్రరాష్ట్రం విషయంలో రాష్ట్రపతి అవలంబించిన విధానాన్ని పత్యేకం ప్రదాయంగా డా॥ కట్జూ పేర్కొన్నారు ఏ రాష్ట్రంలో మంత్రివర్గం నిర్వాసక హిత్యాన్ని గడించి పడిపోతుందో, ఆ రాష్ట్రంలో ఈ సంప్రదాయాన్ని అనుసరించడం యోగ్యం అని గూడా ఆయన నిశ్చయించడం చేశారు

రాష్ట్రపతి ఈ దర్యాప్తుల ఎన్నికలు స్వతంత్రంగాను, ధర్మబద్ధంగాను జరగగల అవకాశం ఏర్పడుతున్నది ఇట్టి పరిస్థితులలో ఇంతకన్నా వేరుమార్గం ఏమీ లేదు అని ఆయన ఉద్ఘాటించారు

ఇంతకు ముందు ఆంధ్రదేశంనుంచి వచ్చిన సభ్యులు షేక్ గరీబ్, పొట్టూరు పర్యాటారాయణగార్లు రాష్ట్రపతి దర్యాప్తు హామీన్నూ మాటాడారు కిందటి ఎన్నికలలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణం అసలు సమస్యగా పరిణమించింది అప్పుడు ప్రజలు అందువల్ల ఏ ఒక్క పార్టీకి అధికారానికి పరిపంపలేకపోయారు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం విషయంలో అన్ని పార్టీలలోను ఏకార్థమతిత్వం వున్నది గనుక ఈ పని జరిగింది ఈ ఎన్నికలు అట్టిది కావు గనుక, ప్రజలు తమ సారి సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలరని గా ఏదో ఒక పార్టీని అధిక సంఖ్యాకంగా వుండేటట్లు చూచుకోగలరని ఆశిస్తున్నాను అని శ్రీ సత్యనారాయణ అన్నారు

మొదటిరోజు చర్చ వివరాలు

ఆంధ్రరాష్ట్రం పరిపాలనాభారాన్ని రాష్ట్రపతి స్వహస్తగతం చేసుకోవడాన్ని గురించి రాజ్యసభలో నిన్న నేడు చర్చ జరిగింది ఇది ఇంకా పూర్తికాలేదు హోంమంత్రి డా॥ కట్జూ రాష్ట్రపతి ఈప్రఖ్యాపనాన్ని ఆమోదింపవలసిందిగా కోరుతూ ఈ పథలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు ఇందువల్ల రాష్ట్రం ఎన్నికలు నిష్పాక్షికంగా జరగడానికి వీలు కల్గుతుందని ఆయన వాదించారు

శ్రీ బి. జి ఘోష్ (పి ఎస్ పి) ఈచర్చలో మాట్లాడుతూ జిల్లాలో అంతిటా ఎన్నికలు వచ్చినప్పుడు ఇదే పద్ధతిని అనుసరిస్తారా? అని అడిగారు

డా॥ కట్జూ తమ ప్రసంగంలో ఆంధ్రలో ప్రభుత్వాన్ని పడద్రోయ్యడానికి పి ఎస్ పి వారు కమ్యూనిస్టులతో చేతులు కలిపినందుకు వారిని విమర్శించారు

ఈచర్చలో శ్రీ పి సుందరయ్య (కమ్యూనిస్టు) గంటకుపైగా మాటాడారు హోంమంత్రి డా॥ కట్జూ లోక్ సభలో ఆంధ్రా కమ్యూనిస్టులను గురించి చేసిన ఆరోపణలను, వారి అధికారమీద సమకూరిన పెటుకొని పని చేస్తున్నారని అన్నమాటలను శ్రీ సుందరయ్య ఈప్రసంగంలో ఖండించారు కమ్యూనిస్టులు అధికారంలో లేనందుగా ఆంధ్రదేశం, రాజ్యాంగం ప్రతిష్ఠకోల్పోకుండా జరిగి అంతా సుకరమార్గాలలో వ్యవహారంగా తయారవుతుంది అని ఆయన చేసిన వ్యాఖ్యానాన్నిగూడా సుందరయ్యగారు పూర్వపక్షం చేశారు

డా॥ కట్జూ తమ ఉపన్యాసం ముద్యనిషేధం వ్యవహారాన్ని గురించి, ఆంధ్ర శాసనసభలోవున్న చిల్లరమల్లం పార్టీలను గురించి ప్రస్తావించి, ఇట్టి పరిస్థితులలో అధ్యక్షపాలనంకన్నా, ఎన్నికలకన్నా మంచి ఉపాయం ఇంకోటలేదని అన్నారు మద్యనిషేధం విషయంలో రాజ్యాంగం రాష్ట్రప్రభుత్వాలకు తమ విధానాలను నిర్ణయించుకోగల హక్కులను ఇచ్చివుంది ఆంధ్రమద్రాసు రాష్ట్రాలు కలిసి ఒక్క రాష్ట్రంగావున్న కాలంలో సమస్త మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని అమలు జరిపింది ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డప్పుడు అది వారసత్వంలోగా ఈ కొత్తరాష్ట్రానికి గూడా సంక్రమించింది. యీ సమస్యమీదనే ఆంధ్రప్రభుత్వ పతనం సంభవించింది రామమూర్తిమిటీ నిఘర్షలను అమలు జరపకపోయినందుకు మంత్రివర్గంలో శాసనసభ అవిశ్వాసాన్ని ప్రకటించింది ఆ కమిటీవారు మద్యనిషేధాన్ని పూర్తిగా రద్దు చేయమంటే కొంత పడిలించాలన్నారు మొత్తంమీద ఇది కారణంగా ఇంత పని జరిగింది అప్పుడు మంత్రివర్గం రాజీనామా ఇచ్చి, శాసనసభను రద్దు చెయ్యవలసిందని, కొత్త ఎన్నికలు జరపవలసిందని గవర్నరుకు సిఫార్సు చేసింది రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడడానికి, మద్యనిషేధం, అదిగా గల విషయాలను గురించి తమ అభిప్రాయాన్ని తెలియజేయడానికి ప్రజలకు ఈ అవకాశం కల్పించాలని ఇట్లు చేసింది

ఆ అనంతరం డా॥ కట్జూ ఆంధ్ర రాష్ట్ర శాసనసభలో వున్న చిల్లరమల్లర పార్టీలను గురించి, ఆ పార్టీల ఉనికివల్ల రాష్ట్ర రాజకీయాలలో ఏర్పడుతున్న అసిస్థిరచిత్తాలు హేతువులకైన నీతిగతులను గురించి, వివరించి ఈ రాష్ట్రం ఇకముందు గూడా ఇట్లు రాజకీయపేత్తలు చెలగాటులకు రంగభూమి కాకుండా చూడాలంటే అధ్యక్ష పరిపాలనం కన్నా ఇంకో మార్గం ఏమీ లేదని స్పష్టంచేశారు మార్చిలో ఈ రాష్ట్రంలో కొత్తప్రభుత్వం ఏర్పడవచ్చునని గూడా చెప్పారు ఆయన ఇంకా ఇట్లా అన్నారు "ఇటువంటి పరిస్థితులు ఏర్పడ్డప్పుడు న్యాయంగాను, స్వేచ్ఛగాను, నిర్బంధంగాను ఎన్నికలు జరగేందుకు వీలుగా ఇటువంటి సంప్రదాయాన్ని ఏర్పాటు చేసుకోవడం మంచిది అప్పుడు ఏ పార్టీ గాని ఈ ఎన్నికలు సరిగ్గా జరగలేదని, ఇదిఅనీ అదిఅనీ అనడానికి వీలు వుండదు అజ్ఞాయిషీ ప్రభుత్వం అంటూవుంటే ఇటువంటిగోల అంతా జరుగుతుంది

డా॥ కట్జూ అనంతరం శ్రీ సుందరయ్య, ఆ అంతరం శ్రీ విశ్వనాథం దాసు, ఆతర్వాత శ్రీ బి జి ఘోష్,

(5 వ పేజీ చూడుడు)

మద్యపాన నిషేధంపై రాష్ట్రాల విధానం

కేంద్రప్రభుత్వ ప్రశ్నలకు ఇరవై రాష్ట్రాల సమాధానాలు

న్యూఢిల్లీ, నవంబర్ 29: వివిధ రాష్ట్రాలలోనూ మద్యపాననిషేధం ఎంతవరకు అమలుజరిగింది, ఇకముందు తీసుకునే చర్యలు ఏమిటిఅనే అంశాలపై వివరాలను తెలుసుకునేందుకు కేంద్రప్రభుత్వం పంపినప్రశ్నావళికి మొత్తం 20 రాష్ట్రాలు జవాబుపంపినవని ప్లానింగ్ ఉపమంత్రి ఎస్ ఎన్ మిశ్రా నేడు రాజ్యసభలో వెల్లడించారు

"కాశ్మీర్ మినహా, మిగిలిన రాష్ట్రాలన్నీ మద్యనిషేధాన్ని సంపూర్ణంగానో లేక పరిమితంగానో అమలు జరపటంకానీ, అట్లా అమలుజరపటానికి నిశ్చయించటంకానీ చేసినవి కాశ్మీర్ మాత్రం తమ ఆర్థిక వ్యవస్థ విదేశీయాత్రికులమీద చాలాదూరం ఆధారపడి ఉంటుంది కనుక, మద్య నిషేధాన్ని అమలు జరపలేమని తెలియజేసింది

హైదరాబాద్‌లో కూడా ఇప్పట్లో సంపూర్ణ మద్యనిషేధ కార్యక్రమమేమీ లేదు వల్లమందు, గంజాయి వాడకంమాత్రం ఏడాదికి పదాలంతు చొప్పున తగ్గిందుపడుతున్నది దీని ఉద్దేశం వైద్యుల అనుమతి ఉన్నవారికి వీటిని వాడే అనుమతిచ్చే పరిస్థితులను తీసుకునిరావటం

పెళ్ళాలలో మద్యనిషేధం అమలుకు గట్టి చర్యలను వేటినీ తీసుకోలేదు ఇటీవలవరకూ ఆ రాష్ట్రం అధ్యక్షుని పాలనకింద ఉండటం మేదానికి కారణం ప్రస్తుతమంత్రివర్గం ఆ విషయమై పరిశీలనకు ఆలోచిస్తున్నది

కచ్చిరాష్ట్రంలో మద్యనిషేధాన్ని ప్రదేశ్ పెట్టటం ఇంకా జరగలేదు కాని, మద్య పానీయాల అమ్మకంపై అంతకంతకూ ఎక్కువ నిర్బంధాలు విధింపబడుతున్నవి ఆర్థిక కారణాల మూలంగా ఇప్పట్లో అక్కడ మద్యనిషేధాన్ని అమలుజరపటం సాధ్యం కాదని రాష్ట్రప్రభుత్వం చెపుతున్నది.' అని మిశ్రావివరించారు.

కన్వర్ సెన్ కమిటీ నివేదిక పరిశీలించే నందికొండ ప్రాజెక్టును సిఫార్సుచేశాం

ప్రభుత్వప్రకటనపై విమర్శిస్తూ విశ్వనాథంగారి స్పష్టీకరణ

రాజమండ్రి, నవంబరు 30 "కన్వర్ సెన్ కమిటీ నివేదికపై చీఫ్ ఇంజనీరు అభిప్రాయాలను పరిశీలించినమీదటే, అక్టోబరు 22 వతేదీ సమావేశంలో ఆంధ్రమంత్రివర్గం, కృష్ణపై ఒక్కనందికొండప్రాజెక్టునే, ప్రథమ పంచవర్షప్రణాళికలో చేర్పించాలని నిర్ణయించింది" అని మాజీ ఆర్థికమంత్రి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు యివాళ వెల్లడించారు

ఆంధ్ర మంత్రివర్గం నందికొండ ప్రాజెక్టు విషయమై, పూర్వపు శిథిలస్థితినే పునరుద్ఘాటించింది. అంతిమ నిర్ణయం యేమీ చేయనేలేదు అని ఇటీవల ఆంధ్ర ప్రభుత్వం చేసిన ప్రకటనకు సమాధానంగా విశ్వనాథంగారు యిలా తెలియజేశారు

"ప్రభుత్వప్రకటన బట్టి, ఆంధ్ర మంత్రివర్గం, ఆంధ్ర ప్రభుత్వం కొనట్టు సెక్రటేరియట్ వారు తీరికమామీదను ఉత్తర్వులు, శేష ప్రకటనలు గానో ప్రాపేటంతో అనుకూ, మంత్రివర్గ నిర్ణయాలు ప్రభుత్వ నిర్ణయాలుగా పరిగణింపబడవన్నట్టు భావించినట్లుగా కనపడుతోంది మంత్రివర్గం అక్టోబరు 22వ తేదీన సమావేశమైనప్పుడు, కన్వర్ సెన్ కమిటీ నివేదికను నందికొండ స్కీము పై చీఫ్ ఇంజనీరు అభిప్రాయాలను, పరిశీలించింది

నందికొండ ప్రాజెక్టు స్కీము పై దర్యాప్తు యింకా పూర్తి కాలేదని, ప్లానింగు కమీషన్ సైర్గన్ తన అభిప్రాయాలు తెలుపుతూ వ్రాసిన లేఖను గూడా మంత్రివర్గం పరిశీలించింది మంత్రివరంలోని బాలగాక, అనుభవజ్ఞులైన ఇంజనీరు గూడా, నందికొండ నివేదిక, ప్రస్తుతం చేపట్టిన మిగతా ప్రాజెక్టుల నివేదికల కంటే గూడా ఎక్కువ సమగ్రంగా ఉన్నదని అభిప్రాయపడారు కన్వర్ సెన్ నివేదికను చీఫ్ ఇంజనీరు అభిప్రాయాలను పరిశీలించి మీదటే, కృష్ణపై ఒక్క నందికొండ ప్రాజెక్టును మాత్రమే ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చాలని మంత్రివరం నిర్ణయించింది మంత్రివర్గ నిర్ణయం సమీక్షణ అయిన తర్వాతి ఆ నివేదికానికి, తగిన విధంగా లేఖలో పొందుపరచి ప్లానింగు కమీషన్‌కు పంపడం సెక్రటేరియట్ పని ఏ విధమైన స్వల్పవిషయాలపై వ్యాఖ్యలు అభిప్రాయాలు అవసరమైతే, అందువల్ల స్కీమును పూర్తిగా ఆమోదిస్తూ ప్రభుత్వం చేసిన నిర్ణయానికి మార్పురాబోదు మంత్రివర్గం నిర్ణయం, అప్పటి ప్రభుత్వ నిర్ణయమే సెక్రటేరియట్ తనపని పూర్తిచేయలేదు కాబట్టి ఆంధ్ర ప్రభుత్వం రాజీనామా యివ్వక పూర్వం నందికొండ ప్రాజెక్టును ఆమోదించలేదని గాని, దానికోసం పట్టుబట్టలేదనిగాని, యీ నాటి ఆంధ్ర ప్రభుత్వం అనడంలో అర్థంలేదు అలా అంటే మంత్రివర్గ నిర్ణయాల విలువ తగ్గించడం, వాటికి పరిగా అన్వయం చేప్పకపోవడం, ప్రజలను అయోమయస్థితిలో పెట్టడం మాత్రమే అవుతుంది."

ఇండియాకు టిటో ప్రయాణం

బెల్‌గ్రేడ్, నవంబర్ 29: యుగోస్లావ్ అధ్యక్షుడు మార్షల్ టిటో 18 రోజుల పాటు ఇండియాలో పర్యటించే నిమిత్తం నేటి రాత్రి ఇక్కడి నుంచి బయలుదేరారు

దక్షిణ కొరియా పార్లమెంటులో కొట్లాట: ఓడిన బిల్లు గెల్చినట్లు నిర్ణయం

సేవూల్, నవంబర్ 29: నేడిక్కడ దక్షిణ కొరియా శాసనసభలో ప్రభుత్వ పక్షంవారికూ ప్రతిపక్షాల వారికూ పెద్దపెట్టున కొట్లాట జరగ్గా, పాయుధ పోలీసులువచ్చి వారిని విడదీయవలసి వచ్చింది సింగ్మన్‌రీ తాను మూడోసారి అధ్యక్షుడుగా నిలిచేందుకువీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని ఒకబిల్లు ప్రతిపాదించగా శనివారంనాడు ఓడిపోయింది అతీర్మానం ఓడినట్లా గెల్చినట్లా అని మళ్ళీ నేడు చర్చ ప్రారంభించడంతో తిగాదా ప్రారంభమయింది

శనివారంనాడు సోటింగులో బిలుకు కావలసిన మూడింట రెండువంతుల మెజారిటీకి ఒకవోటు తక్కువయింది కనుక అది ఓడినట్లు అప్పుడు స్పీకరుగా పనిచేసిన ప్రభుత్వ పార్టి సభ్యుడు చౌసూన్‌జూ ప్రకటించారు కాని ఆయనే ఈచర్చవచ్చి, తన నిర్ణయం పొరబాటనీ, తిరిగి చర్చ జరగాలనీ అన్నాడు వాంతో గలాటా బయల్దేరింది ప్రభుత్వ వాదం ఏమిటంటే ప్రతిపక్షాలవారి సంఖ్య (60) మూడింట ఒక్కభాగంకన్నా తక్కువగా ఉన్నది కనుక, వాళ్ళ ప్రతిఘటన సాగనే లేదని

శనివారం సోటింగులో 7 గురు తటస్థంగా ఉన్నారు

పోలీసులువచ్చి జోక్యం కలిగించుకున్న తరవాతి ప్రతిపక్షాలపక్షాల సభ్యులందరూ, ఒక్కటు మినహాయింపవ్వనందరు స్వతంత్రులూ వాకౌట్ చేశారు అప్పుడు ప్రభుత్వపక్ష సభ్యులు ఒక స్వతంత్రుడితో కలిసి, ప్రభుత్వ బిల్లు నెగిలేలేవని తీర్మానించారు

వోటర్ల జాబితాలో పేర్ల సమోదుకు దరఖాస్తులు

ప్రధాన ఎన్నికోద్యోగి వివరణ

కర్నూలు, నవంబరు 30: 1950 నం ప్రజా ప్రాతినిధ్య నిబంధనావళి (వోటర్ల జాబితా తయారీ నిబంధనలు) 20 (3) క్రింద వోటర్ల జాబితాలలో పేర్లు చేర్చిందుకోసే విషయమై ఆంధ్ర ఎన్నికల ప్రధానాధికారి శ్రీ సీ వరదీనం గారు ఈవిధంగా ప్రకటిస్తున్నారు

"వోటర్ల జాబితాలలో పేర్లు చేర్చించుకోవటానికి నిర్దిష్టమైన దరఖాస్తు పనూ జా ఏదయినా ఉన్నదా అంటూ చాలామంది ప్రశ్నిస్తున్నారు అటువంటిదేమీ లేదు కాని దరఖాస్తులో ఈ క్రింది విషయాలుమాత్రం స్పష్టంగా వివరించాలి

దరఖాస్తుదారుని చిరునామా, పూర్వ్యంగా నివసించేస్థలం, వయస్సు, తండ్రిలేక భర్తపేరు, వోటరుగా పేరును మోదు చేయించుకోటానికి గల అర్హతలు ఏ నియోజకవర్గపు జాబితాలో పేరు చేర్పించుకోదలిచినది

ఏ ఇతర రాష్ట్రంలోనైనా వోటరుగా తన పేరు సమోదు చేయించుకున్నదీ లేనిది దరఖాస్తుదారులు స్పష్టంగా తెలపాలి ఒకవేళ అలా సమోదు చేయించుకొనివుంటే దానిని గురించిన వివరాలు తెలిపువరకాలి వోటరుగా, సమోదు చేయించుకోవటానికి గాని, ఎన్నికలలో వోటు వేయటానికి గాని తనకు సమ్మతంగా తెలిసినంతవరకు ఏ పట్టం తనకు అర్హుడుగా చేయలేదనికూడా అతడు వ్రాసివ్వాలి.

వోటుని కాకుండా, 1 రూ బిలుకగల ఇతర స్టాంపులు దరఖాస్తుపై అతికించాలి లైసెన్సుగల స్టాంపు విక్రేతల వద్ద ఇవి దొరుకుతాయి కాని ఎన్నికల డిప్యూటీ తహశీల్ దారులవద్ద ఉండవు

రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన వోటర్ల జాబితాల పునర్ముద్రణం జరుగుతున్నదని, పీటి పి లాంఛనప్రాయంగా డిశంబరు 10 వ తేదీలోగా ప్రకటిస్తారని, ఆయన తెలియపరిచారు శాసనసభ రద్దుచేసేపూర్వం 118 నియోజకవర్గాల వోటర్ల జాబితాలను పునర్విమర్శించి సెప్టెంబరు 80 వ ప్రకటించారు. వాటికే ఇప్పుడు 167 నియోజకవర్గాల వోటర్ల జాబితాలూగా పునర్వ్యవస్థీకరించి ప్రకటిస్తారు

లోక్‌సభ గరిష్ఠ సామాన్య ప్రమాణం

న్యూఢిల్లీ, నవంబరు 29: లోక్ సభలో ఇవ్వాళ డిప్యూటీ స్పీకరు మాడభూషి అనంతశయనం అయ్యంగారు తామాసభకు గరిష్ఠ సామాన్య ప్రమాణమని అభివర్ణించుకొన్నారు

ఇదిఎందుకు వచ్చిందంటే, ఒక సభ్యుడు మాట్లాడేది ఏమిటో ఎవరికీ అంతు పట్టినట్లు కనిపించలేదు. అంతట అయ్యంగారు ఆ సభ్యునితో, 'మీ వాదంఏమిటో కాస్త తెలిపేటట్లు చెప్పండి' అంటూ ఆ తెలియటానికి పరీక్షిత కనీసం తమకయినా తెలియటమేనని,ఎందుచేతనంటే తామాసభకు గరిష్ఠ సామాన్య ప్రమాణమనీఅన్నారు.

కృషికార్ లోక్ ప్రజాసోషలిస్టుల మైత్రికి అవకాశం

ఎస్. జి. రంగాగారి అభిప్రాయం

అహ్మదాబాద్ నవంబరు 29 ఆంధ్రలో జరగబోయే ఎన్నికల సందర్భంలో కృషికార్ లోక్ పార్టీ ప్రజాసోషలిస్టుపార్టీతో ఎన్నికలమైత్రి ఏర్పరచుకొనే అవకాశంకలదని తాము తలుస్తున్నట్లు ఎన్ జి రంగాగారు అన్నారు

డిసెంబరు 7 వ విజయవాడలో జరిగే తమపార్టీ సమావేశంలో ఏ రాజకీయ పక్షంతో ఎన్నికలమైత్రి కుదుర్చుకోవటానికి పూనుకొనుటందో నిర్ణయించుకొంటారన్నారు ప్రస్తుతం ఆంధ్ర కృషికార్ లోక్ పార్టీ శాసనసభ్యులు ఎన్నికలకు నిలబెట్టే అభ్యర్థుల జాబితా తయారుచేసేందుకు నియోజకవర్గాలలో పర్యటిస్తున్నారనీ, ఆ జాబితాను పార్టీకార్యవర్గ ఆమోదం కోసం పంపుతారనీ కూడా ఆయన వివరించారు

గుజరాత్ గ్రామసీమలో మూడు రోజులపాటు పర్యటించేనిమిత్తం రంగాగారు శనివారం ఇక్కడికివచ్చారు

కాంగ్రెస్ ఎగ్జిబిషన్

ఆవడి కాంగ్రెసు

అహ్వానసంఘంవారిచే ఏర్పాటు చేయబడినది.

ఈ జాతీయ ప్రదర్శనము 30 ఎకరముల విస్తీర్ణంలో

తేనాంపేట, కాంగ్రెస్ మైదానము

నందు 1955 జనవరి మొదటివారంలో ప్రారంభింపబడును

సామాన్య విస్తీర్ణముకంటె మూడు వంతుల అధికము కలిగి, స్వరాజ్యము పొందిన తరువాత భారతదేశము పొందిన అభివృద్ధి యీ ప్రదర్శనమునందు కనులపండుగగా కాంతగలదు

భారత ప్రభుత్వము, మద్రాసు ప్రభుత్వము, యింకను కుశదేశములలోని అనేక ప్రముఖ పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు యిందులో పాల్గొనుచున్నవి

జాతీయ వికాసమునకు ప్రధానాంగమైన పరోదయ కార్యక్రమము యిందులో అత్యంతప్రధానస్థానము వహించుచున్నది

ప్రదర్శనములతోపాటు ఆయా ప్రధాన సంకేతముల బహుళ ప్రచారము కూడా కలిపియున్నందున యిది నూత్న సంవత్సరములోని మహత్తర ప్రదర్శనము కాగలదు

స్టాల్సును, యితర వివరములకు 1954 డిశంబరు 18-వ తేదీలోగా క్రింది అడ్రసుకు వ్రాయండి:

ఫోన్: 86294

తంతి "EXHIBITION"

కన్వీనర్,
కాంగ్రెస్ ఎగిబిషన్,
మద్రాసు-6

సమితిభవనంలో ప్రదర్శన

న్యూయార్క్, నవంబర్ 29 అణుశక్తి శాంతియుత అవసరాలకు ఉపయోగించేవద్దతిని చూపించే ప్రదర్శనం ఒకటి నేడిక్కడ ఐక్యరాజ్య సమితి భవనంలో ఏర్పాటు చేయబడ్డది అమెరికా దీనిని ఏర్పాటుచేసింది.

అణుశక్తి, వినియోగాలకు సంబంధించిన యావత్తు కార్యకలాపాలనూ చూపించే ఈ సమూహ పరిశోధనల, యంత్రాల ప్రదర్శనను అమెరికా ఏర్పాటు చేసింది. ఈ సమూహ యంత్రాలన్నీ తయారు చేసే వ్యవసాయం, వైద్యం, పరిశ్రమల్లో అణుశక్తిద్వారా ఉపయోగాన్ని (రేడియో ఆక్టివ్ ఐసోటోప్స్) తెలియచేసేందుకు ప్రత్యేకమేర్పాట్లు చేయబడ్డవి

ఈ సమూహాలలోంచే మరికొన్ని డిసెంబర్ 18 న ఇండియా, పాకిస్థాన్ లకు పంపబడతవి

రాజమహేంద్రి (మద్రాస్) లో

కొత్త ప్రారంభము!
3-12-54 శుక్రవారంనుండి
విజయవాడ బహుకరించు
"చంద్రహారం" (తెలుగు)
నిర్మాత రామారావు • సావిత్రి • రేలంగి

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్.

(స్థాపితము : 1928)
ప్రధాన కార్యాలయం: మచిలీపట్టణం
సీజన్ డిపాజిట్లు.

మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీలందును సీజను డిపాజిట్లు 31-3-1955 తేదీతో గడువనున్నట్లు, యాదిగువ పదజాలంచిన పద్ధతిలో వడ్డీరేట్లకు 3 నుండి 8 మాసముల పరిమితికి తీసుకొనబడును

రూ. 1,000/-లు, అపైమొత్తము లకు మూడేళ్ళ సంవత్సరం కు 3 శాతమువడ్డీ
2 రు. 5,000/- లు, అపైమొత్తములకు, మూడేళ్ల సంవత్సరం కు 3/4 శాతమ
3 రు 10,000/-లు అపైమొత్తములకు, మూడేళ్ల సంవత్సరం కు 3/8 శాతమ

పి. లేశ్వరరావు రామచంద్రమూర్తి,
ఎం. పి., సి. పి. బి. ఎం.,
జనరల్ మేనేజరు.

అమ్మకానికి

సూపర్ డీలక్స్ ఫోర్డ్-30 HP 1947 మోడల్ - స్వంతదాహరణగానే నడపబడుతూ, అశ్రద్ధలేకుండా వుంటూన్నది, యెప్పటికప్పుడు సర్వీసు చేయబడుతూ, అయిదు కొత్తటైర్లు ట్యూబులతో కొత్త బ్యాటరీతోను, పైకట్టు అధికంగా బిగించబడిన అగేజ్ క్యారియరుతో, ముందుభాగములోను వెనుక కొనములోను బిగించబడిన ఒకటూ రిపెట్టు స్పీకరులు కలదియు - ఎలెక్ట్రిక్ ప్రచారంలో చక్కగా వుపయోగపడు మోటారు కారు విక్రయించబడును మీ ఆసక్తుల, క్రింది అడ్రసుకు తెలుపవలెను. టి. కృష్ణస్వామి,
సూపరింటెండింగ ఇంజనీరు
జనరల్ కాన్స్ట్రక్షన్ వర్కిల్
5/110, దాదాగార్డెన్స్,
25-11-54 బాల్టెస్ R S

మెండరు నోటీసు

కర్నూలు మెంటు విక్టోరియా హాస్పిటల్, (స్త్రీలకు & పిల్లలకు) విశాఖపట్నం

1955 ఏప్రిల్ 1-వ తేదీ నుండి 1956 మార్చి 31-వ తేదీవరకు పై ఆసుపత్రికి కావలసిన ఆహార సామగ్రి మందులు ఆసుపత్రి పరికరములు పట్టులు మొదలగువందులకై సూపరింటెండెంటు గారిచే 1955 జనవరి 8-వ తేదీ పోస్టు ద్వారా మరి 3 గంటలవరకు సీలువేసిన టెండర్లు డూప్లికేటులో అంగీకరింపబడునని యిందుటెంట నోటీసునివ్వడమయినది. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలో గాని లేక ఇంపీరియల్ బ్యాంకు యొక్క యే బ్రాంచిలో గాని, లేక ప్రభుత్వ ఖజానాలలో ఆంధ్ర ప్రభుత్వము వారి పేర "XXVII మెడికల్ - మిసలేనియస్- అను హెడ్డింగుక్రింద రు 5/- చెల్లించి పొందిన రశీదు చూపి, సూపరింటెండెంటువద్దనుండి టెండరు కండిషనులు, సామగ్రి వివరములు, రెండు కాపీల టెండరు ఫారములు గల పెట్టు ఒకటి పొందవచ్చును. ఒక్కొక్క పెట్టు ఫారములకు రు 0-1-8 వంతున వేల్యు టాక్సు రాయితుగా అధనంగా వసూలు చేయబడును

ప్రతి టెండరుపెంట ఒక సాల్వెన్సీ సర్టిఫికేటు జతపర్చి పంపవలెను పదవ సర్టిఫికేటును 1954 అక్టోబరు 1-వ తారీఖునకు దరిమిలా ఒక తహశీల్దారుగారి వంతకముతోగాని, లేక అట్టి సర్టిఫికేటు నకలుమీద ఒక గజిటెటెడ్ ఆఫీసరు వంతకముగాని పెట్టియుండవలెను

కే. కనకదుర్గాంబ,
మెడికల్ సూపరింటెండెంటు,
26 11 54 విశాఖపట్నం

మెండరు నోటీసు

కూళ్ల పంచాయితీ బోర్డుకు చెందిన యీ విసువ పనికి, సీలు టెండర్లు 14-12-54 తేది మంగళవారం సాయంత్రము 4 గంటలవరకు ప్రెసిడెంటు గారిచే పంచాయితీ బోర్డు ఆఫీసులో తీసుకొనబడును వివరములకు ఆఫీసులో తెలుసుకోవాలి

పనిపేరు	ఎస్టిమేటు మొత్తం.	డిపాజిటు మొత్తము
కూళ్ల పంచాయితీ ఆఫీసు బిల్డింగు కట్టుటం	రు 6,800/-	రు 815/-

కూళ్ల 26 11-54. } చిట్టూరి భుజబలరావు, ప్రెసిడెంటు, గ్రామ పంచాయితీ, కూళ్ల (తూర్పు గోదావరి జిల్లా)

రేడియో

గురువారం, డిసెంబరు 2

విజయవాడ

ఉ॥ 6-55 ప్రాగతం 7 తెలుగువార్తలు 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వార్తలు 12-30 మధ్యమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు ((ప్రసంగము) 1 (బి) వరకు 1-30 (ఎ) వరకు 1 40 హిందీ వార్తలు 1-50 తెలుగు వార్తలు 2 (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలలకు పందకపూర్ (ప్రసంగం) శిక్షణ తిన్నతు (ప్రసంగం) 4 ప్రాథమిక పాఠశాలలకు విమానదళము ప్రసంగం

సా॥ 5-30 పి సుబ్రహ్మణ్యశాస్త్రి వీణ 6 సంగీతకచేరి 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామ కార్యక్రమం 7 తెలుగువార్తలు 7-15 గీతావళి 7 30 (రి) టూ సుర్ హిందుస్థాని సిద్ధాంతము హిందుస్థాని ప్రగతి (ప్రసంగం) రెజినాడ్ గోపాలరెడ్డి 8-15 ద్వారం వెంకటస్వామినాయుడు వయొలిన్ కె సింహాచలశాస్త్రి మృదంగం (రాగం, తానం, పల్లవి) 9 ఆంగ్లమున వార్తలు 9-15 గీతావళి జి త్రీనివాసమూర్తి 9 30 గానసుధ (రి) 10 ప్రసార సమాప్తి

మద్రాస్ (ఎ)

ఉ॥ 6-55 ప్రాగతం 7 వాద్య సమ్మేళనం 7-15 తిమిళ వార్తలు 7-30 తిరువళ్ళూర్ విజయరాఘవన్ 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మా పాఠశాల (క) 1 మహిళామండలి కన్నడ ప్రాంతపు ప్రసిద్ధకథలు (ప్రసంగం) 1-30 (రి) 1-40 హిందీ వార్తలు 1-50 (రి) 2 తమిళము వార్తలు 2-10 (బి) వరకు 2 15 ఉపాధ్యాయులకు (క) 4 ప్రాథమిక పాఠశాలలు (క) 4-30 పాశ్చాత్య సంగీతం

సా॥ 5-30 వి కృష్ణస్వామి నాదస్వరం 6 ఆంగ్ల మున వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ఎస్ మురళి 7 తమిళ ప్రసంగం 7-15 తమిళ వార్తలు 7-30 కారికెట్-నిలయ విద్వాంసుడు 7-45 అరుట్ప (క) 8-30 పతంగ్ 'ప్రపంచ అటమ్ మహాపథ' (ఆంగ్లమున ప్రసంగం) ఢిల్లీనుండి 8 40 (బి) వరకు 9 ఆంగ్లమున వార్తలు 9-15 అనియారక్షణ (ఆంగ్ల ప్రసంగం) వి కె నరసింహన్ 9-30 (బి) వరకు 10 పాశ్చాత్య సంగీతం (రి).

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగువార్తలు 7-15 ఉదయగానము (రి) 7-30 (ఎ) వరకు

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మధ్యమిక పాఠశాలలకు 1 (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 (రి) 1-50 తెలుగువార్తలు 2 బిజ్రలు 2-15 ఉ॥ పాఠశాలలకు 4 ప్రా॥ పాఠశాలలకు 4-30 (ఎ) వరకు

సా॥ 5-30 (ఎ) వరకు 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 లలితగీతము 6-30 గ్రామ॥కార్యక్రమం 7 తెలుగువార్తలు 7-15 గీతావళి 7-30 (ఎ) వరకు 8 విజయవాడవరకు 8 15 పద్మక్కుడి వెంకటరామయ్యర్-రాగం, తానం, పల్లవి 9 (ఎ) వరకు 9-30 అరుణాచలకవి రామనాటకం-రామ పరశురామ సంవాదం 9-45 తిరుచిచరకు 10 శ్రోతలు కోరిన పాటలు (రి) 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్

ఉ॥ 6-55 సుప్రభాత్ 7 తెలుగువార్తలు 7-15 వసంతా సుందరం 7-45 గీత్ 8 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 భజన్ 8-45 ద్రాక్షారామ, భుజల్

మ॥ 12 30 (రి) 12-50 మరాఠీ వార్తలు 1 స్త్రీల సంగీతం 1-45 నాదస్వరం (రి) 1-50 తెలుగువార్తలు 2 పాఠశాలలకు.

సా॥ 5-30 భజన్ 5-45 తుమ్రీ భజన్ 6 గీత్ 6-15 దాక్షారామ భుజల్ 6-30 శాస్త్రీయ సంగీతం (రి) 6 40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమదుర్యోధనుడు (ప్రసంగం) 7 తెలుగువార్తలు 7-15 గ్రామసీమ సంస్కృతి కాశ్యవాయకులు: శిఖంతల (ప్రసంగం) బై. సీతాకుమారి 7-45 కన్నడమున వార్తలు 8 విజయవాడవరకు 8-15 పాత్ సే ఇక్కిస్ మాత్రా: భక్తా (అశారహ్ మాత్రా)-కిబ్లా షేర్ దావూద్ 8-30 ప్రసారగీత్ 9 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 వసంతా సుందరం 10 రాగవిహారం (సంగీత రూపకం) వ్యాఖ్యాన సహితము-తెలుగు, హిందీ 10-30 ప్రసార సమాప్తి

అమ్మకం-స్వంత పూచీమీద రు 1,000/- వరకు తేలికగా బాయిదాల్లో చెల్లించునట్లు యివ్వబడును వివరములకు- P O Box No. 3219, Bombay-3

కావలెను

నీల్కు, ఉలకా పస్త్రాలు, కాలువలు నుంచి మరకలు మీద అమ్మకపు ఏజంట్లు కావలెను Bharat Knitting Works, Ludhiana.

క్రీడారంగం

పాకిస్థాన్ పర్యటనకు ఇండియా క్రికెట్ జట్టు

పదిమంది పేర్ల ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 29 డిసెంబర్ 28 నుంచి పాకిస్థాన్‌లో పర్యటనచేసే భారత క్రికెట్ జట్టులో పదిమంది పేర్లను భారత క్రికెట్ బోర్డు అధ్యక్షుడు విజయా దేవిక్కడ ప్రకటించారు నాగపూరులో డిసెంబర్ 11 నుంచి 18 వరకూ జరిగే ఫైవ్ స్టేట్ క్రికెట్ పోటీ అయిపోయిన తరవాతి మరి ఆరుగురు పేర్లు ప్రకటించబడతవి

నేడు ఎన్నికైనవారు—వినూ మంకడ్ (కెప్టెన్), పి ఆర్ ఉమ్రిగర్, గులాం అహమ్మద్, జి ఎస్ రామ్‌చంద్, పి రాయ్, ఎం కె మంత్రి, పి పి గాడ్కారీ, ఎస్ పి సుప్తే, ఎస్ ఎన్ తిమాసే, పి హెచ్ పంజాబీ.

ఈ పదిమందిలో 8 మంది వెనకటెస్ట్‌ఆటలో పాల్గొన్నవాళ్లే పాకిస్థాన్ టస్ట్‌పోటీలో కూడా ఇంచుమించుగా ఈ జట్టే ఉంటుందని భావించబడుతున్నది

యూనివర్సిటీల బాడ్మింటన్

బొంబాయి, నవంబరు 28 గత సంవత్సర అఖిలభారత యూనివర్సిటీల బాడ్మింటన్ చాంపియన్ అయిన బొంబాయి ఈ ఏడుకూడా అఖిలభారత పైనల్సులో ప్రవేశించింది బొంబాయి నేడిక్కడ సౌత్ జోన్ ఫైనల్సులో బాంగ్లూర్‌ను ఓడించింది (8 0)

ఎస్ ఎ ఘల్మీకర్ పి డి దేవరస్ మా (15-10, 15-8), జాదేకర్ రత్నపారీకి (15-1, 15-5), జాదేకర్, ఘల్మీకర్ లు దేవరస్, రత్నపారీలను డబుల్సులోనూ (15-7, 15 8) ఓడించారు

కూనూరు ఫుట్‌బాల్‌లో కర్నూలు జట్టు

కూనూరు, నవంబరు 28 నిన్న ఇక్కడ వెలింగ్టన్ గోల్డ్ కప్ ఫుట్ బాల్ పోటీ క్వార్టర్ ఫైనల్సులో కర్నూలు ఫుట్ బాల్ ఎసోసియేషన్ మద్రాసు స్పోర్టింగ్ యంగ్ స్టర్స్‌తో డ్రా చేసింది. అదనపు టైములోకూడా ఎవ్వరూ గోల్ గోల్ చేయలేకపోయారు

కర్నూలు జట్టు - కరుణాల్ (గోల్కీ) జాఫర్ హుసేన్, కైరుద్దీన్, పన్నీ ఖాన్ అలాఖ్‌ఖాన్, సుబ్బయ్య, సుప్రభా, ఎం అజీజ్, దేవపాలన్, భుజాల్, గులాం అహమద్ ఖాన్.

కరన్నాలు క్రికెట్

కర్నూలు, నవంబర్ 29: గత ఆదివారంనాడు ఇక్కడ లీగ్ క్రికెట్ పోటీలలో పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ ప్రతినిధి కె ఆర్ మోహన్ 104 పరుగులు చేయటం, కర్నూలు క్రికెట్ క్లబ్ ఆటగాడు 66 పరుగులు అవుటు కాకుండా చేయటమేకాక, 17 పరుగులకు 6 వికెట్లను తీసుకొనటం ఆనాటి చెప్పుకోతగ్గ సంఘటనలు మెయిన్ పోటీలో కర్నూలు క్రికెట్ క్లబ్ పోస్టల్ రిక్రియేషన్ క్లబ్బును ఓడించింది

కర్నూలుక్లబ్ - 4 వికెట్లకు 220 డిక్లేర్డ్) ఎం కె రామమూర్తి 42, కె వేణుగోపాల్ అవుటు కాకుండా 66, ఉమర్ అవుటుకాకుండా 56, నాగరాజన్ 87 2, మోహన్ 78 8 2)

పోస్టల్ రిక్రియేషన్—164 (కె ఆర్ మోహన్ 104, వేణుగోపాల్ 1726, రామమూర్తి 56 8 4)

రెండవపోటీలో సంతోష్ క్రికెట్ క్లబ్బు కోల్స్ మెమోరియల్ కూర్చలను 48 పరుగుల తేడాతో ఓడించింది

సంతోష్-110 (డి వి రమణరావు 50, దివాకర్ 89 8 5, సుందర్ రావు 44 8 8), కోల్స్ మెమోరియల్-68 (రాధ 26 8 5, చంద్రశేఖర్ శాహి 18 8 4)

విజయవాడలో ఎథెలిటిక్ పరీక్షాకేంద్రం

విజయవాడ, నవంబరు 29 భారత ఎమెచూర్ ఎథెలిటిక్ ఫెడరేషన్ విజయవాడలో పోటీ నిర్వహణాధికారుల పరీక్షాకేంద్రం పెట్టటానికి నిశ్చయించారని ఆంధ్రా ఎమెచూర్ ఎథెలిటిక్ ఎసోసియేషన్ కార్యదర్శి వి సూర్యనారాయణగారు తెలియచేస్తున్నారు పరీక్ష డిసెంబర్ 26 న జరుగుతుంది ఉదయం 10 గంటల నుంచి థియరీ, మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రాక్టికల్ జరుగుతుంది

పోటీలలో పాల్గొన దలచినవారు డిసెంబర్ 15 లోగా ఆంధ్రా ఎమెచూర్ ఎథెలిటిక్ ఎసోసియేషన్ కార్యదర్శి (ఆంధ్రా వ్యాయామ కళాశాల, విజయవాడ) పేం 1 రూపాయి రిజిస్ట్రేషన్ ఫీజు 5 రూపాయలు పరీక్ష ఫీజుతో దరఖాస్తులు పంపాలి పరీక్షలో నెగ్గినవారికి ఒక సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది భారత ఫెడరేషన్ వారి బ్యాడ్జిని ధరించే అవకాశం వుంటుంది రాష్ట్ర పోటీలలోనూ నిర్వహణాధికారులుగా పని చేయవచ్చును

బ్రిస్బేన్ టెస్టులో ఇంగ్లండ్ పాలో ఆన్

బ్రిస్బేన్, నవంబరు 30: 100 మరు

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 30

బంగారం-నిండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-8 ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో పవర్ రు. 58-0-0
పెట్లబంగారం తులం రు. 87 8-0
మూడ బంగారు రు. 86 4-0
వీసమెండి తులం100కి రెడి రు. 156-0-0
చిల్లర ధర రు. 1-10-6

వెండి

(581 పౌ॥ 1-8 ఎక్సుసోపా గిడ్డంగులు పెనిసిన్-సేల్సుటాక్సుతో పవర్) రు. 111-112
వేరుశెనగనూనె ఎక్సు పెల్లర్ బిలో 8% (500పౌ) రెడి చిల్లరధర రు. 220-0-0
పెంకాయనూనె (37½ పౌనులో)
అంబుమార్కు రు. 80-0-0
ఎం ఎస్. బ్రాండ్ డబ్బా 80-0-0
రాజా రు. 29-8-0

ఆముదం

తిరుపత్తూరు (500 పౌ) రు. 175-0-0

బొంబాయిమార్కెట్

బొంబాయి, నవంబరు 30 ఇవాళ బొంబాయి పండి బంగారు మార్కెట్ పండి (100 తు) 154 1-0
బంగారం (1 తు) 86-7-0
వెండి 57-12-0

కలకత్తా ధరలు: రు 158-1-0, 86 12-0, 57-10-0.

న్యూయార్క్ దూది మార్చి వాయిదాధరలు

న్యూయార్క్, నవంబరు 29

న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు నేడీ విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభి ధర	34 60
నేటి ముగింపు ధర	34 78

విజయవాడ మార్కెట్ ధరలు

విజయవాడ, నవంబరు 30: ధాన్యం 166 పౌలిలుపస్తా కనుకు 19 0-0 రూ ఢిల్లి ఖోగాలు 21-0-0, అప్పుకు 19-4-0 రూ కె 12, 19-12-0, 24 నెంబరు రూ 22 8-0 బ్రహ్మ 15-4-0 గ్రోత్తఅప్పుకు 15-4-0

బియ్యం : 246 పౌనుల బస్తాకనుకు 47-0-0, ఢిల్లిఖోగాలు 52-8-0, కె 12, 47-0-0, నెం 24 58-8-0

వేరుశెనగ గింజలు: 177 పౌనుల 41-8-0

వేరుశెనగపిట్టు :160పౌనుల 10-12-0 రూ మూ కె 25 పౌనులు 10-18-0 మినుములు 240 పౌనుల బస్తా 29-0-0 పప్పు పెసలు 21-8-0 కందులు 18-8-0 రూ లు కనకలు 280 పౌనుల బస్తా 29-0-0రూ లు ఉలవలు 24-27, మిర్చి నుణుకు రకి 16-8-0, పెల్లం పాతదిరు 8 నుంచి8-8-0; కొత్తది రు 8-8-0 8-12-0వరకు. కొబ్బరికాయలు (పాత) వెయ్యి రు 148-145, కొత్తది రు 102-110 లు కొబ్బరినూనె29-4-0 ధనియాలు, 90 పౌ॥ రు 28 పండదారు 250పౌ॥లు90-12-0 ఉయ్యూరుపండదారు 277 పౌ॥ల 88-12-0పసుపు పుట్టి 450-0-0.

(స్వ వి)

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(కార్తూరి వీరయ్య కొట్టు)

హైద్రాబాద్, నవంబరు 30 :

పసుపుపల్లా	248-250-0-0
పెసలు	21-0-0-24-8-0
కందులు	28-0-0-26-8-0
మినుములు	26-8-0 80 8-0
ఉలవలు	18-0-0-20-0-0
లంకలు	
కందిపప్పు పెద్దది	87-89
కందిపప్పు చిన్నది	82-88
పెసరపప్పు	84 85-0-0
వేరుశెనగపప్పు	85-0-0-88
మినప పప్పు	45-48-0-0
ఆముదాలు	
చింతపండు	95-0-0-180-0-0
మిర్చి	110-0-0-200-0-0
పసుపులు	28-0-0-84-0-0
ధనియాలు	5-8-0-9-0-0
ఆవాలు	
ఉర్రగడలు	10-0-0 14-4-0
నువ్వులు	48-8-0-58-0-0

సులకే మొదటి ఇన్నింగ్సులో అన్ని వికెట్లూ పడకపడిన ఇంగ్లండ్ జట్టు 'ఫాలోఆన్' తీసుకొని, ఇవాళ శాలు గన రోజు ఆటముగిసేవరకే రెండవ ఇన్నింగ్సులో రెండు వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది.

స్కోరు వివరాలు : ఆస్ట్రేలియా మొదట ఇన్నింగ్సు 8 వికెట్లకు 601 పరుగులు చేసి ఆట డిక్లేర్ చేసింది.

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్సు 190 పరుగులు రెండవ ఇన్నింగ్సు (ఫాలో ఆన్) రెండువికెట్లకు 180 పరుగులు

మొదటి ఇన్నింగ్సు

ఎల్ హుటన్ (లాంగీ) 4 పరుగులు, ఆర్. సింప్సన్ (మిల్లర్) 2, ఎడ్రిచ్ (లాంగ్లీ) 15, మే (లిండ్‌వాల్) 1, కెడ్రీ (హోల్) 40, కెయిత్ (జాన్సన్) 88, కైవన్ (జాన్సన్) 7, కెస్టర్ (జాన్సన్) 5, అండ్రూ (లిండ్‌వాల్) 6, ఫ్లాటాం (జాన్‌సన్) 11, కాంప్టన్ (బాట్‌బెట్) 2 ఎక్స్ట్రాలు 9 (మొత్తం 190 పరుగులు)

వికెట్లు 1-4, 2-10, 3-11, 4 25, 5-107, 6-132, 7 141, 8-156 9-181

రెండవ ఇన్నింగ్సు

హుటన్ (లెగ్ బిఫోర్) 18, సింప్సన్ (రన్ బౌట్) 9, ఎడ్రిచ్ (బౌట్ కాలేదు) 68, మే (బౌట్ కాలేదు) 29 ఎక్స్ట్రాలు 1 (మొత్తం) 2 వికెట్లకు 180 పరుగులు 1-22,2-28)

(కాబుల్టర్)

శాంత, భద్రతల రక్షణలో యువకులపాత్ర

రాజగోపాలాచారిగారి అభిభాషణ

మద్రాసు, నవంబరు 29 యువజనుల ఉత్సాహశక్తులను పెద్దల నిగ్రహశక్తులతోకలిపి సర్వరంగాలలోను పురోగమనాన్ని సాధించాలని శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు నిన్న సాయంత్రం అన్నామలై మండిరంలో జరిగిన గుజరాతీ యువకమండలి 14 వ వార్షికోత్సవానికి అధ్యక్షతవహించి చెప్పారు సంఘ కార్యదర్శి రామనిక్కల్ శుకాగారు స్వాగతమిచ్చారు

శ్రీ ఆచార్యగారు తమ ప్రసంగంలో ఇల్లా చెప్పారు:

'ప్రపంచంలో యుద్ధ ప్రమాదం హెచ్చుగా ఉన్న ఈ సమయంలో భారతీయ యువకులు శాంతిభద్రతల రక్షణకు భారత ప్రభుత్వానికి తోడ్పడాలి యువకులు కమ్యూనిస్టు సిద్ధాంతాలు వుంచే గ్రంథాలను చదివిగా చూస్తున్నారు అట్టివారికి నా దొక సలహా ఆహారధాన్యాల కంట్రోళ్లు తీసివేసినప్పుడు జిల్లామంతా హర్షించి నది కమ్యూనిజమంటే ఆహార కంట్రోలు ఒక్కటేగాదు, పంచదార, బీడీలు, పెళ్ళిళ్లు, విద్య, రావుపుట్టుకలు, జీవితం యావత్తూ కంట్రోలే సంఘాన్నింతా ప్రభుత్వమే సర్వరంగాల్లోనూ శాసిస్తుంది కంట్రోలు మంచిదనుకుంటే అది పొరపాటు ఆహారధాన్యాలపై కంట్రోలు ఒకవాడు పెడితే తర్వాత మళ్ళీ ఎత్తివెయ్యకపోతే కొన్ని చిక్కులు యావత్తు పైన కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చి కంట్రోలు పెడితే దాన్ని నిర్మూలించడానికి ఎవరితరమూ గాదు. అదికాస్త మైన కంట్రోలైపోతుంది కంట్రోలు పెట్టడానికి వారికి ఒక పొరి వుందిచ్చారూ అ సంస్థల్లోనుంచి మళ్ళీ వదుల్చుకోలేము అయా దేశాలు కమ్యూనిస్టుదేశాలుగా మారుతున్నట్లు నిజానికి కాని ఏ దేశమైనా కమ్యూనిజాన్ని నిర్వర్తించిన నిజానికి కమ్యూనిజం ఒకపొరి అవలంబిస్తే మళ్ళీ దాన్ని వదులుకోవడం అనుకోవడమే! కమ్యూనిస్టురాజ్యాలలో అనేకమంది చూస్తూనే అవకాశమే ఉండదు అందువల్ల పుస్తకాలు చూసి తప్పు పుంతల్లో పడకుండని హితవుపలుకుతున్నాను"

నివాసదన్ కృషి

మద్రాసు ముఖ్యమంత్రి ప్రశంస

మద్రాసు, నవంబరు 30: మద్రాసు ముఖ్యమంత్రి కె కామరాజనాడారు గారు నిన్న సాయంత్రం పేరంబట్టులో నేవాసదనం పార్టీకోత్సవాలకు అధ్యక్షతవహిస్తూ ఆ సంస్థకు వెంకటసుబ్బారావు దంపతులు చేస్తున్న సేవను బహుధా ప్రశంసించారు అనాథలైన బాలికలకు విద్య బృత్తి, గరళ ఇట్టివంటివాటి అధికంగా పరిశీలిస్తున్నారు

నేవాసదన్ గౌరవ కార్యదర్శి శ్రీమతి వెంకట సుబ్బారావు పతి ముఖ్యమంత్రికి స్వాగతమిస్తూ గత రెండేళ్ళలో ఆడపిల్లలకు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు ప్రారంభించబడినవనీ, ఉద్యోగాలకు బట్టీవారికి తగిన తర్ఫీదుఇచ్చే తరగతులుగూడా ప్రారంభింప బడినవనీ చెప్పారు. అనుభవాలు ఇల్లా అన్నారు: నేవాసదనానికి పట్నంలో ఒకటి, తాంబరంలోమరొకటి శాఖలు కొత్తగా ఏర్పాటు 27 ఎండ్ల నుంచీ పట్నంలో ఈ శాఖ పనిచేస్తూ ఉన్నది ఇప్పుడు ఇందులో 820పిల్లలు ఉన్నారు శ్రీ కె వేణుగోపాలు సంస్థ సంఘ సభ్యులు పనితీరు కొంత వివరించారు తాంబరంశాఖ 1952 లో ప్రారంభింప బడినది ప్రభుత్వం దానికి 12 ఎకరాలభూమి ఇచ్చారు అనాథులైన చిన్నపిల్లలకు ఒక అనాథశరణాలయాన్ని స్థాపించ సంకల్పించాము దీనికి ప్రజలు ఉదారంగా విరాళాలివ్వాలని అర్థిస్తున్నాము"

ముఖ్యమంత్రి కామరాజ నాడారు గారు నేవాసదనం అనాథ బాలికలకు పాలిశెంట్లుగా చేస్తున్న సంఘసేవను పస్తుతిస్తూ ఇట్టి సంస్థలు దేశమంతటా వ్యాప్తి చెందాలన్నారు ప్రభుత్వము, ఉదారులైన ప్రజలుగూడా ఇట్టి మహత్కార్యాలకు సహాయపడటం విధ్యుక్త ధర్మమని ఉద్బోధించారు నేవాసదనంలోఉన్న పారిశ్రామిక కేంద్రం ఎంతయో ప్రశంసింప తగినదనీ ఉదాసులంతా ఈ సంస్థకు అన్నివిధాల సహాయ పడాలనీ కోరారు

ఎం లక్ష్మి అమ్మాళ్ గారు అభినందనాలు తెలిపారు విశేష నృత్య గాన ప్రదర్శనలతో సభ ముగిసినది

దక్షిణరైల్వే ప్రయాణీకుల సంఘం

మదరాసు, నవంబరు 27 మదరాసు హార్బరులో నవంబరు 25 వ తేదీని జరిగిన సభయందు దక్షిణరైల్వే ప్రయాణీకులసంఘము స్థాపింపబడింది ఈ సంఘానికి దిగువవారు కార్యనిర్వాహకులుగా ఎన్నుకోబడ్డారు అధ్యక్షుడు హేమీ మెహిద్దీన్ బుటి, ఉపాధ్యక్షుడు శ్రీ ఏ నరసింహులుబాయుడు కార్యదర్శి శ్రీ ఆర్ యస్ కుమారస్వామి సహాయకార్యదర్శి శ్రీయస్ మెరియ సూసై కోశాధికారి శ్రీ కె పెరుమాళ్ ఉడయార్ గారు

ఆంధ్రరాష్ట్ర గీతపనివారి మహాసభ

డిశెంబరు 6 న గుంటూర్లో జరుపుటకు ఏర్పాట్లు

గుంటూరు, నవంబరు 28 డిశెంబరు 6 వ తేదీన ఇక్కడ ఆంధ్రరాష్ట్రీయ గీతపనివారి మహాసభ జరపటానికి అభ్యుదయసంఘం ఏర్పాటు చేయబడింది గత బుధవారంనాడు ఇక్కడ శ్రీ కె అప్పలదాసయ్యగారి కంపెనీ ఆవరణలో ఆంధ్రరాష్ట్ర గీతపనివారి సత్యాగ్రహ కార్యాచరణ సంఘాధ్యక్షుడు శ్రీ అంకం వెంకటపతిగారి అధ్యక్షతన కార్యకర్తలు పనుచేశారు సమావేశమై క్రిందివారితో ఈ అభ్యుదయసంఘం ఏర్పాటుచేశారు శ్రీ యుతులు కాశా అంకయ్య (అధ్యక్షుడు) గుండుసుంట వెంకటేశ్వర్లు (కార్యదర్శి) దాసరి పూర్ణ చంద్రరావు వుయ్యూరు అదెయ్య, ముంతా వెంకటేశ్వర్లు, పిటారి అదెయ్య, కొమ్మనేని నాగయ్య అనుమోలు రాఘవయ్యగారలు మరికొంతమంది సభ్యులు

ఆంధ్రరాష్ట్ర కృషికార్-లోక్ పార్టీ నాయకులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు సభాధ్యక్షులుగా ఉండాలని ప్రజాసోషలిస్టుపార్టి నాయకుడు శ్రీ పడింపల్లి వెంకటలక్ష్మి నరసింహారావు పంతులుగారు ప్రారంభకులుగా ఉండాలని తీర్మానించారు స్వ వి

బియ్యం రవాణా చెయ్యడానికి వాగన్లు

తాడేపల్లిగూడెం వాణిజ్య మండలి విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, నవంబరు 27 తాడేపల్లిగూడెంనుంచి ఇతరప్రాంతాలకు బియ్యం పంపించే నిమిత్తం రైలు వాగనులు ఇవ్వనందువలనేగ అవసరం వివరించుతూ తాడేపల్లిగూడెం వాణిజ్య మండలివారు తాలూకా 25 వ తేదీనదక్షిణ మండల రైల్వే జనరల్ మేనేజరు, డిప్యూటీ జనరల్ మేనేజర్లకు ఒక విజ్ఞప్తి పంపర్చినారు ఈ పట్టణంలోని మిల్లు లన్నింటిలోనూ చాలా బియ్యం నిలవ ఉన్నదనీ ఇతర ప్రాంతాలకు సరఫరా పంపించడానికి వగాలంలో వాగనులు ఇవ్వనందుకనేపడంబల్ల కష్టములకు చాలా నష్టం సంభవిస్తున్నదనీ ఆ విజ్ఞప్తిలో వారు రైల్వే అధికారులకు తెలియచేశారు విషయాలన్నీ సమగ్రంగా పరిశీలించి వీలయినంతత్వరలో తగు చర్యలు తీసుకొనవలసిందిగా అభ్యర్థించారు

పశిపేదలకు రైల్వే అధికారుల రాక

నిడదవోలు, నవంబరు 28 దక్షిణ రైల్వేఉన్నతాధికారులు త్రియుతులు డి కె దేశాయి, ఎ ఆర్ రావు, ఇ. పి. జేకబ్‌వారి, యస్. కె ముఖర్జీ యం గణపతి, యం వెంకటరత్నం, యం వి. కాటన్స్ మున్నగువారు నిన్న ఇక్కడికివచ్చారు పశ్చిమగోదావరిజిల్లా ప్రయాణీకుల సంఘ కార్యదర్శి శ్రీ ఆలపాటి చంచయ్యగారు స్వాగతం ఇచ

సాంఘికసంక్షేమ సలహా సంఘ కార్యకలాపాలు

శ్రీమతి చెన్నఘంటమ్మగారి వివరణ

గుంటూరు, నవంబరు 26 ఆంధ్రరాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహా సంఘ సమావేశం డిశంబరు 15, 16, 17 తేదీల్లో గుంటూరులో జరుగుతుందని సంఘాధ్యక్షురాలు శ్రీమతి ఎ చెన్నఘంటమ్మగారు నేడు ప్రకటించారు జిల్లా కన్వీనర్లు, జిల్లా అధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఈ సమావేశానికి ఆహ్వానింపబడతారు

ఇదివరలో కేంద్ర సంఘంవారు సంస్థల కార్యక్రమవ్యాప్తికోసం భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం చేశేవారు కాదు కాని ఇప్పుడు 15,000 రూ కు మించకుండా ఆయా సంస్థలవారు ఎంత వెచ్చిస్తే అంతమొత్తాన్ని ఇవ్వటానికి కేంద్రసంఘంవారు నిశ్చయించారు. అని ఆమె "ఆంధ్రపత్రిక" విలేఖరికి చెప్పారు ఇంకా ఈ క్రింది విషయాలను కూడా ఆమె వెల్లడించారు

కొన్ని వీళ్లుగా పనిచేస్తున్న సంస్థలకు మాత్రమే ఇదివరకు ధనసహాయం అభించేది కాని ఇప్పుడు నూతన సంస్థలకు కూడా సహాయం ఇచ్చే విషయమై ఆ సంస్థలవారు దరఖాస్తులు పెట్టకుండా పరిశీలించగలరు అయితే కొరుకార్యక్రమంలో చేరిన అంశాలను అనుసరించటానికి పూనుకొన్న రిజిస్టర్డు సంస్థలకు మాత్రమే ఆ ధనసహాయం చేయబడుతుంది

వైద్యసహాయం, ప్రసూతి కేంద్రములను నిర్వహించే సంస్థలకు కేవలం ఇచ్చే విషయం కూడా కేంద్ర సంఘంవారు దరఖాస్తులు పెట్టకుండా పరిశీలిస్తారు సాంఘిక సేవకుల శిక్షణ శిబిరాలు ప్రారంభించటానికి ఇకముందు కేంద్ర సంఘం ఎక్కువ శ్రద్ధ వహిస్తుంది. చాలాకాలంగా కృషిచేస్తున్న సంస్థలు శిక్షణ శిబిరాలు జరపటానికి పూనుకుంటే కేంద్రసంఘంవారు ధనసహాయం చేస్తారు.

గ్రామాలలో శిక్షణలేకుండా పర్యవేక్షణ చేస్తున్న దాయాలకు కొంతకాలం శిక్షణ నివ్వటానికికూడా పూనుకుంటారు. పారిశ్రామిక సహకారసంస్థలు నెలకొల్పటం, కైలులో శిక్షణలను అనుభవించినవచ్చినవారికి తగిన వసతివృత్తులు కలిగించటం కాలా పరాధులకు విశాఖపట్నంలోనే కార్యక్రమం అమలుజరపటం పట్టకూడా ఎక్కువశ్రద్ధ తీసుకొనబడుతుంది. ద్వితీయ పంచవర్షప్రణాళికలో ఈకార్యక్రమాల ఖర్చుకు 15 కోట్ల రూ. మంజూరు చేయబడినాయి.

ఆంధ్రలో ఇదివరలో 17 అభివృద్ధి ప్రాజెక్టులు మంజూరుచేయబడినాయి అందులో 13 ప్రాజెక్టులు ఇదివరకే ప్రారంభింపబడినాయి త్వరలో ప్రారంభింపబడతాయి మిగిలిన 4 ప్రాజెక్టులన్నీ గ్రామాలకు సంబంధించినవే పట్టణాలలోనూ త్వరలో రకాభివృద్ధిప్రాజెక్టులు అరంభింపబడతాయి. బాటలో మొదట్టిది విజయవాడలో ప్రారంభం కానుంది.

సమావేశంలో పాల్గొనేవారంతా, అనంతరం తమ తమ జిల్లాలలోని వివిధ సంస్థలను సందర్శిస్తారు

మలయాకు గూర్ఖా సైనికుల ప్రయాణం

రాజ్యసభ ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, నవంబరు 29: భారత సేవలో పని చేస్తున్న గూర్ఖాల సంఖ్యను పెల్లడిచేయడం క్షేమం కాదని రక్షణశాఖ డిప్యూటీ మంత్రి సర్దార్ సుర్జిత్ సింగ్ శ్రీ వాలియల్లా ప్రశ్నకు సమాధానమిస్తూ ఈవేళ రాజ్యసభలో అన్నారు.

భారత భూభాగంలోనే గూర్ఖాల రిక్రూట్ మెంటు జరుగుతున్నదనీ ఆయన తెలిపారు.

మలయాలో సైనికులుగా పని చేయవారికి బ్రిటిష్ వారు గూర్ఖాలను చేర్చుకుంటున్న విషయమై శ్రీ భూపేశ్ గుప్తా చేసిన ప్రశ్నలకు డిప్యూటిమంత్రి ఈ క్రింది సమాధానం యిచ్చారు బ్రిటిష్ అధికారులు రిక్రూట్ చేసిన గూర్ఖాలు భారతదేశం గుండా వెళుతున్న సంగతి ప్రభుత్వంవారికి తెలిసే వున్నది మరో దోవ లేకపోవడంవల్ల వారు భారతదేశం గుండా వెళుతున్నారు వారు సామాన్య పౌరులుగా వెళ్ళుతున్నారు సైనిక దుస్తులు, తుపాకులు మున్నగునవి తరువాతి వారికి అభిస్తున్నవి"

గుప్తా ప్రశ్న సైనిక దుస్తులు ధరించిన గూర్ఖాలు కలకత్తా నుండి యిటీవల మలయా వెళ్ళారని ఒక కలకత్తాపత్రిక ప్రచురించింది ఆసియా దేశాలపై దండయాత్ర చేసే ఉద్దేశంతో వారేవారని భారత విదేశాంగశాఖ నుండి వెళ్లి నివ్వడం లేదని ప్రధాని నెహ్రూ ప్రకటించారు కలకత్తా విదేశాంగశాఖ నుండి సైనికదుస్తులు ధరించిన గూర్ఖాలు మలయా వెళ్ళారని పత్రిక ప్రకటించింది ఈ రెండు ప్రకటనలను ప్రభుత్వంవారు ఎలా సమన్వయం చేస్తారు"

పత్రికా జార్జలన్నీ నిజంకావని డిప్యూటి మంత్రి సమాధానం చెప్పారు

ఇటీ గూర్ఖాల ఫోటో ఒకటి ఉన్నదని గుప్తాగారు అన్నారు

ఈ ఫోటోను సర్దార్ సుర్జిత్ సింగ్ పరిశీలించి కోరెను.

శారదానది, మాల గడ్డలపై వంతెనలు

యలమంచిలి తాలూకా రైతుల నిర్ణయం

యలమంచిలి, నవంబరు 25 : యలమంచిలి తాలూకాలోని పలువాడు ప్రదేశానికి మారుమధ్యమున గల శారదానది, మాలగడ్డలపైన వంతెనలు లేకపోవుటచే రాకపోకలకు, దినుసుల రవాణాకు ఎన్నెన్నో ఇక్కట్లకు ప్రజలు లోనవుతున్నారనీ, అందువల్ల స్థానిక అభివృద్ధి నిమిత్తం క్రింద వంతెనలు నిర్మించటానికి ప్రభుత్వం పూనుకోవాలని తాలూకా రైతులు పెద్దకుంది తాలూకాకచ్చేరీలో జరిగిన వెంకట సూర్యనారాయణగారి అధ్యక్షతన ఇటీవల సమావేశమై తీర్మానించారు

మాలగడ్డ వంతెన కట్టుటకు అందజేయబడిన 25 వేల రూపాయలలో పంగోరు సొమ్ము ప్రభుత్వం గ్రాంటుగా ఇవ్వాలనీ, మిగిలిన పంగోరులో పంగోరు ధనరూపంలోనూ, మిగిలినది శ్రమదానరూపంలో ఇచ్చుటకు నిర్ణయిస్తూ, ధనసేకరణకు గాను ఒక సంఘం కడిమిశెట్టి వెంకట సూర్యనారాయణ గారి అధ్యక్షతన ఎన్నుకోబడింది: ఈసంఘానికి జాగిరెడ్డి పోతురాజుగారు కార్యదర్శిగానూ, గొంతిన పార్థసారథిగారు కోశాధిపతి గానూ, మరి పదిమందిని నియమించారు అవసరం వెంబడి సభ్యులను అదనంగా చేర్చుకొనుటకు అధికారం ఇచ్చారు

పల్లపువాడు ప్రదేశానికి చెందిన 30,40 శాతం గ్రామాలకు ఈవంతెనలు అవసరమైఉన్నాయి ముఖ్యంగా వర్షాకాలంలో చాలా ఇబ్బంది పడుతున్నారు

ధనసేకరణ విషయంలో దిమిల గ్రామంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో, ఆగ్రామస్థులు 5 వేలు రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసినట్లు రూఢిగా తెలియవచ్చింది

పైమా పత్రికకు హైవేస్ అసిస్టెంటు ఇరిజినీర్, తాలూకా తాసిల్దార్ గారలు కూడా ఆహ్వానింపబడ్డారు (స్వ వి)

పట్టాభిగారి ప్రతిభకు గవర్నర్ పదవి చాలదు

బందరు, నవంబరు 26: కాకర్లపట్టాభిగారి యోగ్యత కి గవర్నర్ పదవి తగినదికాదనీ, ఆయన యావచ్ఛక్తినీ వినియోగించి ప్రజలకు సేవచేయటానికి వీలున్న కేంద్ర మంత్రివర్గంలోనూ, రాష్ట్ర ముఖ్యమంత్రిగాగాని ఉండవలసిందనీ కాకి వాసుని పూర్ణ మల్లికార్జునుడుగారు డాక్టరుగారి జన్మదినోత్సవ సందర్భంలో సూచించారు

డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 75 వ జన్మదినోత్సవాన్ని తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు సూచిత ధనసంలో 24 వ తేదీన జరిపారు మహిళా సేవా మండలి వారు మాత్రయజ్ఞం జరిపారు

శ్రీమతి దుర్గా వెంకట రమణమ్మగారి అధ్యక్షతన సభ జరిగింది పట్టాభి కాంగ్రెసు భవన ఏర్పాటుసుగురించి జరిగిన కృషిని కొడాలి ఆంజనేయులుగారు వివరించారు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు కాళ్ళపలి అచ్యుతరామయ్య, తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి మండలి వెంకట కృష్ణారావుగారలు పట్టాభిగారి ప్రతిభనుగురించి మాట్లాడారు

శ్రీమతి రమణమ్మగారు మాట్లాడుతు గాంధిజీ మన్ననలను పొందిన మేధావి పట్టాభిగారనీ, ఆంధ్రలో జన్మించటమే ఆయన దురదృష్టమనీ అన్నారు ఆంధ్రుల దూరదృష్టి లేని తనాన్నీ, అనైక్యతనూ నిశితంగా విమర్శించారు

మండలి వెంకట కృష్ణారావుగారి అభినందనాలతో సభ ముగిసింది (ఒ వి)

స్థానికసంస్థల న్యాయవాదుల నిబంధనలు

సవరణ ముసాయిదా ప్రకటన

కర్నూలు, నవంబరు 28: మునిసిపల్ కౌన్సిళ్లు తమ న్యాయవాదుల నియామకం, వారికి చెల్లింపులనీన ఫీజుల విషయాలకు సంబంధించిన నిబంధనలను సవరించే ఉద్దేశంతో ముసాయిదా సవరణను ఇవాళ ఆంధ్ర ప్రభుత్వం ప్రచురించింది వీటి విషయంలో అక్షేపణలు, సలహాలుఉంటే స్థానిక స్వపరిపాలనా శాఖాకార్యదర్శి పేర పంపవచ్చు (1) స్థానిక న్యాయవాదులలో పదేళ్ళకు తక్కువ గాకుండా పనిచేసినవారికి బదులుగా 'ఏడేళ్లు' అని సవరించటం (2) ఎనిమిదవ నిబంధనలలోని '55'కు బదులు '60' ఏళ్లుగా సవరించటం, స్థానిక సంస్థలకు సంబంధించిన విషయంలో కూడా ఈ సవరణలు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

పశ్చిమ పాకిస్థాన్ పరిపాలన

ఖురో వివరణ

కరాచీ, నవంబరు 28 పశ్చిమ పాకిస్థాన్ ఏకీకరణ అయిన పిదప, మూడు లేక నాలుగు పరిపాలనాశాఖలు కొలకొల్పబడగలవనీ, వీటికి చీఫ్‌కమిషనర్లు అధ్యక్షులుగా వుంటారనీ సింధు ముఖ్యమంత్రి యం ఏ ఖురో నేడిక్కడ ఒక విలేకరుల సమావేశంలో వెల్లడించాడు ఈ నూతన పరిపాలనాయంత్రాంగంలో అవసరమైతే మరికొన్ని జిల్లాలు కొలకొల్పబడగలవని సూచించాడు సింధు మంత్రి చిన్న యూనిటుకు తగిన ప్రాతినిధ్యం యివ్వబడగలదనీ, రాష్ట్రంలోని కొందరు స్వార్థపరులు యీ ఏకీకరణను వ్యతిరేకిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నాడు పి టి ఐ

అమెరికానుంచి వస్తున్న అధ్యాపకులు విద్యార్థుల ప్రవర్తన

రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబరు 29 ఫుల్ బ్రైట్ ప్రణాళికను అనుసరించి ఇండియాకు వస్తున్న ప్రొఫెసర్లు, విద్యార్థులు, రాజకీయ ప్రచారం చేస్తున్నట్లు తెలిసి ప్రభుత్వం వారివిషయమై సమాచారాన్ని ప్రోగుచేస్తున్నది

తాము ఇట్లా చేస్తున్నట్లు నేడు రాజ్యసభలో శ్రీ వర్దార్ సింగ్ చేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ విద్యామంత్రి పార్లమెంటరీ కార్యదర్శి డా॥ కె ఎల్ శ్రీమాలి వెల్లడిచేశారు ఈ సమాచారాన్ని పోగుచేసిన తర్వాత, దాన్ని పార్లమెంటుముందు ప్రభుత్వం ముందు ఉంచుతారనికూడా ఆయన హామీ ఇచ్చారు

జాతీయ వికాస కృషి పథకంలో ప్రాథమిక విద్యావ్యాప్తికి స్థానం

శృంగవరపుకోట తాలూకా ప్రాథమికోపాధ్యాయుల సూచన

విశాఖపట్టణం, నవంబరు 28 : ప్రాథమిక విద్యావ్యాప్తిని జాతీయ వికాస కృషి, కమ్యూనిటీ ప్రాజెక్టు పథకాలలో ఒక ముఖ్యమైన భాగంగా ఎన్నాలని కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తూ, శృంగవరపుకోట తాలూకా ప్రాథమికోపాధ్యాయుల సమావేశంలో తీర్మానించారు నిన్న ఆలమందలో జరిగిన ఈ సమావేశానికి మూడు జిల్లాలోర్డు అధ్యక్షులు శ్రీ పి యల్ నరసింహారాజుగారు అధ్యక్షత వహించారు.

సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు రు 60-5-150 హయ్యర్‌గ్రేడు ఉపాధ్యాయులకు రు 50-2-90 లోయర్ ఎలిమెంటరీ గ్రేడు ఉపాధ్యాయులకు రు 30-2-50 ప్రకారం వేతనాలు యివ్వాలని సమావేశం వారు కోరారు ట్రైనేటు యూజువల్‌గా క్రింద ఉన్న ఉపాధ్యాయుల ఉద్యోగాలకు భద్రత కల్పించాలని, ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలలో ప్రతిరోజు కేలవు నిలువ పరిమితి తక్కువ పాఠశాలలలో పరి 45 నుంచి 90కి పెంచాలని, ఉపాధ్యాయులకు నివాసగృహాలు ఉచితంగా ఇవ్వటమో, లేక ఇంటిఅద్దె అలవెన్సు ఇవ్వటమో చేయాలనికూడా ఈ సమావేశం వారు అభ్యర్థించారు అందరు ఉపాధ్యాయులకు ఉపకారవేతన, ఇన్సూరెన్సు సౌకర్యాలు కలిగించాలని, ఎయిడెడ్ పాఠశాలలోనూ వేతనే, ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలలోగూడా ఉపాధ్యాయుల ఉద్యోగార్హతవయః పరిమితి 60 కి పెంచాలని, విద్యా, వైద్యాశాఖలలో కలుగుతున్న అభ్యుదయం ఉపాధ్యాయుల అనుభవానికి కూడా వచ్చేటట్లు మధ్య మధ్య ఉపాధ్యాయులకు "రిఫ్రెషర్ కోర్సు" లు పెట్టాలని కోరుతూ సమావేశంలో తీర్మానాలు చేయబడినాయి

55 ఏళ్ళ వయస్సుగలిగి, 10 ఏళ్లు విద్యాబోధనానుభవం గడించిన ఉపాధ్యాయులకు బోధనాధ్యక్షుడ శిక్షణ (ట్రైనింగు) పొందవలసిన అవసరం లేకుండా చేయాలనికూడా ఈ సమావేశంలో తీర్మానించారు రేడక రకాల ప్యూపిల్ అయిన విద్యార్థులను వేళే పరీక్షలేకుండానే మొదటిఫారంలో చేర్చుకోవాలని, జిల్లాబోర్డు ఉన్నత పాఠశాలలోకి తీసుకొనే అందరు సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులను ప్రాథమిక పాఠశాలలనుంచే తీసుకోవాలని, పాఠశాలలపనిచేసే కాలం అక్కడి పరిస్థితులను బట్టి ఏర్పాటుచేసే అవకాశం ఇవ్వాలని కూడా వారు కోరారు

సమావేశ ప్రారంభంలో శ్రీ కె సూర్యనారాయణ గారు స్వాగతం చెప్పారు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి సత్యనారాయణగారు సమావేశం ప్రారంభిస్తూ ఉపాధ్యాయులకు చాలా కొద్దిపాటి వేతనాలు ఇస్తున్నమాట నిజమేనని అయితే వ్యక్తి, కృతి గౌరవాభిక్యాన్ని నిరూపించే వేతన పరిమాణం కాదని, ఉపాధ్యాయులు తమ కార్యతను విస్మరించక, ప్రజాదరాభిమాన గౌరవాలను చూరగొనాలని ఉద్బోధించారు

శ్రీ నరసింహరాజుగారు తమ అధ్యక్షోపన్యాసంలో ప్రాథమికవిద్య 1987 నుంచి చాలా మార్పులకులోనైందనీ, పంచవర్ష ప్రతి కొత్తవిద్యామంత్రి కొన్ని సంస్కరణలు చేయబూనుకోవటం చేత ఈపరిస్థితి వచ్చిందని వివరించారు. పాఠశాలలు ఇన్ని విధాలవారి యాజమాన్యంక్రింద ఉండరాదని, ప్రభుత్వమే అన్ని పాఠశాలను తన క్రిందికి తీసుకోవాలని ఆయన సూచించారు అప్పటో బయటపడిలోటుతో నడుస్తున్న ఆంధ్రరాష్ట్రం ఇప్పుడీ పనిచేయలేక పోవచ్చునని, ప్రస్తుతం పొంబాయి ప్రభుత్వం ఈ పనిచేసి చూడబోతున్నది కనుక అపజయాలను చూచి తరువాత పూనుకోవచ్చునని శ్రీ రాజాగారు చెప్పారు పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల బాధ్యతను గుర్తించి గౌరవప్రదంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

వచ్చేసంవత్సరానికి తమ క్రిందివారిని కొత్త కార్యవర్గానికి ఎన్నుకున్నారు శ్రీయుతులు కె సూర్యనారాయణ, (అధ్య) కె సత్యనారాజు (ఉపాధ్య) ఎ లింగమూర్తి (కార్య) యం యల్ నరసింహం (కోశాధి) గారలు. (స్వ వి)

'ఆంధ్రలో డా॥ మోడీ నేత్రచికిత్సలు

కర్నూలు, నవంబరు 29 సుప్రసిద్ధ నేత్ర వైద్యులు డాక్టరు ఎమ్ పి మోడీగారు ఆంధ్ర ప్రాంతంలో మేలు నెల నుంచి అనేక కేంద్రాలలో చికిత్సచేస్తున్నారు మేనెలలో రాయదుర్గంలో తొలికేంద్రం ప్రారంభించబడింది అక్టోబరు నెలలో అనంతపురంలో రెండవసుకొంపని చేసింది మూడవసుజిలీ తాడిపత్రి, తరువాతి ప్రస్తుతం పంద్యాలలో సుకొంచేశారు రాయదుర్గంలో 8 వేల మందిని పరిశీలించారు 880 శస్త్రచికిత్సలు జరిపారు అనంతపురంలో పదివేలమందిని పరీక్షించి, 875 శస్త్రచికిత్సలు చేశారు తాడిపత్రిలో ఎన్నిండు వేల మందిని పరీక్షించి, 582 శస్త్రచికిత్సలుచేశారు పంద్యాల సుజిలీలో 5563 శస్త్రచికిత్సలు జరిగాయి రోజుకు పనటున 6 వందలకు పైగా పరీక్షించారు. వీటికి తోడు, ప్రతిమకొంలోనూ రెండు వేలకు పైగా ఉచితంగా మందులు పంపిణీచేశారు చికిత్సకై వచ్చే వారిలో తొమ్మిదివేలకు పనిగడ్డు దగ్గరనుంచి, ఒక ఏడాది తక్కువగా శతవృద్ధులు దాకా ఉన్నారని డాక్టరు ఫలితాగా అన్నారు మరణ శయ్యమీద ఉన్న వృద్ధదివితను, ఆమె బంధువులు డాక్టరుగారి వద్దకు తీసుకురాగా, కనుచూపుతో మరణించటం ఆమెకు సుఖంగా ఉంటుందని, వెంటనే అపరేషన్ చేసి, ఆమెకు కనుచూపును కలిగించారనే విషయం గమనించదగ్గది

పంద్యాల సుజిలీ పనతులు కలిగించి ఇతర ఖర్చులకు విన్నీ అండ్ కో వారు ఒక చెయ్యి రూపాయి ఇవ్వగా విరాళం ఇచ్చారు ఎస్ పి జి మిషన్ ఆసుపత్రివారు ఉచిత వర్సింగు సర్వీస్ ఏర్పాట్లు చేశారు మునిసిపాలిటీ హెల్తుశాఖ సిబ్బందీ డాక్టరు ఎమ్ సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతన కాంటరీ ఏర్పాటు చూశారు కర్నూలు-కడప కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రధాన సాంఘిక ఆర్గనైజర్ శ్రీమతి చంద్రమణిగారు తమ సిబ్బందితో తోడ్పడారు శ్రీమతి టి బి కాండీ గారు తమ బాలికల గైడ్సుతోనూ, వ్యాయామమండలి, మిత్రకళాసమితి, విద్యార్థుల సాంఘిక సేవా, స్కౌటుదళాలు, స్వచ్ఛంద సేవకు చేశారు మేడం శివయ్యశెట్టి, ఆర్ సుబ్బారాయుడు, జి నరసింహులు, డాక్టరు నారాయణగారలు పలువురకాల ఈ కార్యక్రమ నిర్వహణలో తోడ్పడారు

ఈకేంద్ర నిర్వహణకు మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ హెచ్ శేషు మాధవరావ్ గారి అధ్యక్షతన ఒక పౌర సంఘం ఏర్పడింది పి నాగభూషణం (ఉ అ) మల్లు సుబ్బారెడ్డి (కార్య) పాలిశెట్టి (వ కా) బాలసుబ్రహ్మణ్యం (కోశా) గారలు ఉన్నారు. ఈ సంఘంవారు 11 వేలకు పైగా విరాళాలు వసూలు చేశారు ఎల్ గరుడయ్యశెట్టిగారు వెయ్యి రు యిచ్చారు కర్నూలు కలెక్టరు వయ్యద్ అహమ్మద్ గారు 400రు గ్రాంటుఇచ్చారు ఒక తిరుపాళ్ళలా తయారైంది

డా॥ మోడీ డిసెంబరునెలలో బెంగుళూరుజిల్లాలో పర్యటించిన తర్వాత బెంగుళూరులో ఒక సుకొంత మైసూరు ముఖ్య మంత్రి హనుమంతయ్యగారు ప్రారంభిస్తారు

మైసూరు ప్రభుత్వం డా॥ మోడీ గారికి అనేక విధాల సహాయపడింది 1953-54 లో మైసూరు ప్రభుత్వం డా॥ మోడీ నేత్ర చికిత్సా శిబిరానికి 5 వేల రు గ్రాంటుగా యిచ్చింది కూర్గు ప్రభుత్వంకూడా సహకరిస్తోంది బొంబాయి ప్రభుత్వంకూడా సహాయపడుతుంది

డా॥ మోడీ బొంబాయి కళాశాలలో పట్టభద్రులై, అమెరికాలో శిక్షణపొందారు ఇంగ్లాండు, ఫ్రాన్సులలో ఉన్నత శిక్షణకై పర్యటించారు పంజాబ్, గుజరాత్, బొంబాయి, మద్రాసు, మైసూరు, హైద్రాబాద్ రాష్ట్రాలలో యిప్పటికి మొత్తం 150 మ కొంలను పైగా పడిపోరు. బెంగుళూరులోనేత్ర వైద్య పరిశోధన సంస్థ స్థాపనకు కృషి చేస్తున్నారు 4, 5 నెలల్లో యీసంస్థ పనికి ఉపక్రమిస్తుంది విదేశాల నుంచి కొత్త అహ్వానాలు వస్తున్నాయి డా॥ మోడీకి 37 సం॥ మాత్రమే వయస్సు ఉంది

ఆంధ్రలో అంధుల చికిత్సకు డాక్టరు మోడీగారి పథకం

కర్నూలు, నవంబరు 29 ఆంధ్రలో అంధులకు చికిత్సచెయ్యడానికి విని యోగపడే ఒక ప్రణాళికను డాక్టరు ఎమ్ పి మోడీగారు ఆంధ్రప్రభుత్వానికి సమర్పించారు ఈ ప్రణాళికను ఆంధ్రప్రభుత్వం ఆమోదించి మందులు, శస్త్రచికిత్సా పరికరాలు, పెట్రోలు మొదలయినవి పన్నులు చెయ్యడంద్వారా డాక్టరు మోడీ గారికి సహాయపడే పక్షంలో, ఆంధ్రలోని పదకొండుజిల్లాలలోనూ ఆయన పదకొండు నెలలు పర్యటించి అంధులకు చికిత్స చేస్తారు మొత్తం ఈ ప్రణాళికకు ఖర్చు సుమారు యాభయి వేలరూపాయలు మాత్రమే

నేత్ర శస్త్రవైద్యంలో విశేష ప్రఖ్యాతిగాంచిన డాక్టరు ఎమ్ పి మోడీ గారు ఈనెల 17 వ తేదీన సంద్యాలలో ఉచిత నేత్రచికిత్సాలయాన్ని నెలకొల్పారు అప్పటినుంచీ 558 మందికి నేత్ర శస్త్రచికిత్స చక్కగా చేశారు 11 వేలమందికంటే ఎక్కువమంది కండ్లను ఆయన పరీక్షచేశారు ఆంధ్రలో 1954 మే నుంచి డాక్టరు మోడీగారు ఏర్పాటుచేసిన ఉచిత తాత్కాలిక నేత్రవైద్యాలయాలలో సంద్యాలలో నెలకొల్పబడినది నాలుగవది అప్పటినుంచీ యీ సంద్యాల చికిత్సాలయం పూర్తిఅయ్యేవాటికి కళ్ళు బాగాకనిపించనివారూ పూర్తిఅంధులూ-మొత్తం 1890 మందికి ఆయన నేత్రప్రజాపం చేసినవాడవుతాడు అప్పటికి ఆయన పరీక్షచేసిన వారి సంఖ్య 41 వేలకు మించుతుంది వేదవారూ, భాగ్యవంతులకే పట్టింపులుగాని, చిన్నవాళ్ళూ పెద్దవాళ్ళూ అనే తేడాగానిలేకుండా ఆయన ఇంతమందికి నేత్రవైద్యం చేశారు

సంద్యాలలో తాను నెలకొల్పిన తాత్కాలిక నేత్రవైద్యాలయంలో శస్త్రచికిత్స చేసిన రోగులందరూ కోలుకొన్నతరువాత, వారిని ఇండ్లకుపంపించి డిసెంబరు 4 వ తేదీన డాక్టరు మోడీ బెంగుళూరువెళ్ళి అక్కడి తాత్కాలిక నేత్రచికిత్సాలయం నెలకొల్పుతారు

డాక్టరు మోడీ స్వస్థలం బొంబాయి రాష్ట్రంలోని బెల్గామ్ ఇంతవరకు ఆయన అయిదులక్షలకంటే ఎక్కువమందిని పరీక్షచేసి వారికి 40 వేల శస్త్రచికిత్స చేశారు.

భూదాన ఉద్యమం

ప్రభుత్వోద్యోగులపై నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 29 : భూదాన ఉద్యమంతో ప్రభుత్వోద్యోగులు అంతగా సంబంధం పెట్టుకోరాదని, ఇందుకుగాను భూములు గ్రహించడం వాటిని పంచడం మొదలయిన పనులు చేయరాదని ఇండియా ప్రభుత్వంవారు భావిస్తున్నారు.

రాజ్యసభలో నేడు శ్రీ జుల్ఫీకర్ ఎన్ చార్లింగ్ వేసిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ హోంమంత్రి శ్రీ పంతు ఈ విషయాన్ని ప్రకటించారు. ఇప్పటి అని ప్రభుత్వం ఇంతవరకు ఉత్తర్వులను మాత్రం జారీచేయలేదు గాని, జారీవైఖరి మాత్రం ఇది అని ఆయన అన్నారు ప్రభుత్వం జారీకి భూదానాన్ని ఉద్యమాన్ని గురించి దురభిప్రాయం విమోలేదని, ఆ ఉద్యమం యొక్క ఆశయాలను, లక్ష్యాలను ప్రభుత్వంవారు ఉన్నతమైనట్టివిగా గుర్తించివున్నారనికూడా ఆయనవివరించేశారు అయితే ఇది ప్రభుత్వ కార్యకలాపాల్లో భాగంకాదు దేశంలో పెద్దలయిన దేవసేవకులు, సంఘ సేవకులు తమ ఉద్యమాన్ని నడిపిస్తున్నారు ఇతర రాజకీయ పక్షాలవారు గూడా దీనికి తోడ్పడుతున్నారు ఈ పరిస్థితి ఇట్లా వున్నప్పుడు ఇందులో ప్రభుత్వోద్యోగులు గూడా పాల్గొన్నట్లయితే, ఈ ఉద్యోగుల రాజకీయపక్షాలకు కార్యక్రమాలలో బహిరంగ సభలలో ప్రేక్షకులు పాల్గొనేటట్లు నవ్వుతూండగా అన్నారు ఆయనవరూడా పక్షపాతవాదులు ప్రధాని అమధ్యకాన్నాళ్లపాటు రాజకీయాలు వదలి మరో వృత్తి ఏదైనా స్వీకరించాలని తమకు వున్నట్లు సూచించిన సంగతి తెలిసిందే ఇవ్వాళ సభలో అడిగినప్రశ్నకు తెచ్చి తాను రాజకీయాలు వదలటం కష్టం అని ధ్వనిస్తూ ఈ మాటలన్నారు

వృత్తి మార్చుకోవటంలో గల కష్టం

న్యూఢిల్లీ, నవంబరు 28 ఎవరి వృత్తిని వారు మార్చుకోగలవటం పొరపాటనీ, అది చాలా కష్టమనీ, కమ్మరి కుమ్మరి కాజాలడనీ ప్రధాని నెహ్రూ ఇవ్వాళ బహిరంగ సభలో ప్రేక్షకులు పాట్లకు నెక్కలయేటట్లు నవ్వుతూండగా అన్నారు ఆయనవరూడా పక్షపాతవాదులు ప్రధాని అమధ్యకాన్నాళ్లపాటు రాజకీయాలు వదలి మరో వృత్తి ఏదైనా స్వీకరించాలని తమకు వున్నట్లు సూచించిన సంగతి తెలిసిందే ఇవ్వాళ సభలో అడిగినప్రశ్నకు తెచ్చి తాను రాజకీయాలు వదలటం కష్టం అని ధ్వనిస్తూ ఈ మాటలన్నారు

మరుద్దామన్నా మరవనివ్వని అటంబాంబు

న్యూఢిల్లీ, నవంబరు 28: భారత దేశం అటంబాంబును తయారు చేయలేదనీ, చేసే ఉద్దేశంకూడా లేదనీ, ఆశాభావిస్తూ లేదనీ ప్రధాని నెహ్రూ ఇవ్వాళ బహిరంగ సభలో ఉపన్యసిస్తూ అన్నారు ఈ బాంబులను గురించి మరిచిపోవటం మంచిదంటూ, కాని అది మన నెత్తిమీద వేళ్లాడుతూంటే మరిచిపోవటంమాత్రం ఎట్లా సాధ్యమని అన్నారు

ఈ అణుశక్తి మనుగడకాన్ని అదుపులో వుంచటంలో మానవునికి వుంటే శక్తి మానుష్యాలమీద మానవకోటి భవిష్యత్తు ఆధారపడివున్నదన్నారు

రష్యా శాంతి సూచనలు

యార్క్ ఆర్చిబిషప్ హితవు

యార్క్, నవంబర్ 29: రష్యా శాంతి సూచనలన్నీ రాజకీయ ఉచ్చులు సుకొనే పొరబాటు చేయబడ్డాయని యార్క్ ఆర్చిబిషప్ డా॥ సిరిల్ గార్బెట్ నేడు క్రైస్తవులందరినీ హెచ్చరించారు

రష్యా సూచనలు శాంతి సంప్రదింపులకోసం జాగ్రత్తగా చేసే ప్రతిపాదనలు అయి ఉండవచ్చునని, నిజంగా శాంతి అవకాశాలున్నవేమో వాటిని తెరచి చూడటం అవసరమనీ డా॥ గార్బెట్ హెచ్చరించారు

కాంగ్రెస్ ప్రదర్శనంలో చిత్రకళా ప్రదర్శనం

మదరాసు, నవంబరు 29 : రేపాంపేట కాంగ్రెస్ స్థలంలో జరపబడనున్న మన జరుగబోయే అఖిలభారత ఖాదీ స్వదేశీ పారిశ్రామిక ప్రదర్శనమందు చిత్రకళా ప్రదర్శనమేర్పాటుచేయనున్నట్లు నిర్వహించబడియున్నది. ఇందులో చిత్రరచన శిల్పము వ్యాపారవస్తువుల ప్రదర్శన చిత్రాలు ఛాయాచిత్రాలాళులుంటుంది 5 నుండి 12 వయస్సులోపు పిల్లల చిత్రాల ప్రత్యేక శాఖకూడా ఉంటుంది.

ఈ తమకళాపదార్థములకు బహుమతులు వర్టిఫికేట్లు యివ్వబడుతుంది.

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.

(స్థాపితము : 1908)

అనుబంధపొందిన మూలధనం	—	రు. 2.40 00,000
జారీచేసి చందాచేసిన మూలధనం	—	రు 2.00 00 000
చెల్లింపబడిన మూలధనం	—	రు 1 00 00 000
రిజర్వు నిధులు	—	రు 1 28 00 000

హెడ్ ఆఫీసు: బరోడా

మద్రాసు ఆఫీసు : 8, ఎల్లుబాలచెట్టి వీధి, మద్రాసు 1

1 నుండి 12 శాఖలవరకు విస్తరించాయి దేశీయుల్లు అంగీకరించబడుతుంది.

సరళవస్తుమీద వడ్డీరేట్లు తెలుసుకొనవచ్చును.

పేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు : వంద వరకు 2% వడ్డీ ఇవ్వబడును. కాలపరిమితి కాలపరి విత్‌డ్రాయల్సు. అయితే విత్‌డ్రాచేయు మొత్తమునకు పరిమితిలేదు. ముఖ్యమైన విదేశకేంద్రముల కన్నిటిమీద లెటర్సు ఆఫ్ క్రెడిట్ జారీచేయబడును విదేశ విజ్ఞాన వ్యాపారము చేయబడును.

అన్నివిధములైన దేశీయ-విదేశీయ బ

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ మార్గశిర శు॥ షష్ఠి 1954 సం॥ డిసంబరు 1 బుధవారం బు॥ షష్ఠి రా 8-56 శ్రవ 19-17 వర్జ్యం 26-22 ల రా 1-1 కు
శు॥ పక్షము డిసెంబరు 3 శనివారం శు॥ పక్షము రా 8 45 ధని 19-55 వర్జ్యం రా 2-24 ల 4 5 కు

ఆంధ్రపత్రిక

ఒక రోజుని మొదలిడించిన పరకళ యుక్తియును తన మనంబున కగు జాడలను నవిపేయనునికి
మహాయనము పరమపదర్మపరమంబెల్లన్ (మహాభారతము)

శ్రీ జయ సం॥ మార్గశిర శు॥ షష్ఠి
బుధవారం

ప్రజాపార్టీ నిర్ణయం

కాంగ్రెసులో కలిసి పోరాదని ప్రజాపార్టీవారు తీర్మానించినందుకు వారిని ఎవ్వరూ విమర్శింపరు పేరుగా వుండిపోవాలని నిశ్చయించుకున్నందుకు వారిని అభినందింపవచ్చును కాంగ్రెసును వదిలి వేరే పార్టీలు పెట్టిన అగ్రనాయకులు పార్టీలను, ఆ పార్టీ సభ్యులను వదిలివేసి తిరిగి కాంగ్రెసులో చేరిపోతున్నారు అయినా పంతులుగార్ని వదలలేకుండా వున్నారు అందుకుగాను కాంగ్రెసుతో ఎన్నికల మైత్రి కాంక్షిస్తున్నారు. ఇది జరిగేదా కాదని ప్రజాపార్టీలో తెలియనివారెవ్వరూ లేరు అభ్యర్థుల నియామకానికి ప్రకాశంగారు అధ్యక్షులుగా కాంగ్రెసు ప్రజాపార్టీ ప్రతినిధులతో ఒక సంయుక్త పార్లమెంటరీ బోర్డును నియమించాలనే చిత్రమైన సూచనను చేస్తున్నారు ఈ ప్రజాపార్టీ నాయకులు ఈ సూచనను కాంగ్రెసు విచారణకై తీసుకోనదని విశ్వనాథం గారు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులతో సంప్రతింపులు జరిపిన తర్వాత కూడా గ్రహించలేక పోయినారా! "ప్రజాపార్టీకి ఇన్ని స్థానాలు కావాలి అని ఇస్తే కాంగ్రెసులో చేరగలం" అని స్పష్టంగా చెప్పడిస్తే రాజకీయ ఎక్కువ అవకాశం వుంటుందేమో! అసెంబ్లీ సభ్యత్వం విషయంలోనే వీరికి పట్టుదల వున్నట్లు, ఒక్క పార్లమెంటరీ బోర్డు నిర్మాణంపైనే పట్టుదల కూడాపడంవల్ల స్పష్టమౌతున్నది. "కాంగ్రెసులో చేరము"ని ప్రకటించకల్గిన ధైర్యం ఎన్నికల వ్యవహారం వచ్చేసరికి వీరికి లేకుండాపోయింది.

ప్రజాపార్టీవారికి అనుసరణీయమైన మార్గం ఒక్కటే మంచికిగాని, చెడుకుగాని వీరందరూ ఇంతవరకూ ప్రకాశంగారి వెంటవుంటూవచ్చారు అందువల్ల లాభాలుపొందారో, నష్టాలు భరించారో వారే చెప్పగలరు. లాభ నష్టాలతో నిమిత్తంలేకుండా కేవలం పంతులుగారిపట్ల గౌరవం, వారి నాయకత్వంలో విశ్వాసం వుండే వారింతకాలం చేసి వుంటే ఇప్పుడూ అలాగే చేయవచ్చును లేదా ఇటీవల వారు తెలుపకుండా, తమ అభిప్రాయం తెల్సుకోకుండా కాంగ్రెసులో చేరిపోయినందున వారిలో విశ్వాసంపోతే గౌరవంగానే వారికి దూరంగా వుండిపోవచ్చును పేరేపార్టీగా నిలబడలేమేమో అన్న అనుమానం వున్నప్పుడు పార్టీని రద్దుచేసి చేయవచ్చును

ప్రకాశంగారు తిరిగి కాంగ్రెలో చేరడం వీరికి సమ్మతంగాదు కనుక నెవరు కాంగ్రెసులో చేరరాదని నిశ్చయించారు ఇక స్వశక్తిపై ఆధారపడి ఎంతవరకు పార్టీని నిర్వహించుకు రాగలరో విచారించుకోవాలి మనస్సాక్షికి మీదా, కాయం ఒకచోట పెట్టుకొని వ్యవహరించి ప్రయోజనం లేదు

శ్రీత్రివేదీతో మద్రాసు ముఖ్యమంత్రి గోష్ఠి

మద్రాసు, నవంబరు 30 మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడారు, పబ్లిక్ వర్క్సు మంత్రి రామ్నాడు రాజాగారలు ఆంధ్రగవర్నరు శ్రీ ఎం, త్రివేదిగారిని గిండీ రాజభవనంలో ఇవాళ ఉదయం 11 గంటలకు చూసి, 11-45 వరకు మాట్లాడారు మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఇవాళ సాయంత్రం 4 గంటలకు త్రివేదిగారిని చూశారు

రేపు ఉదయం 9½ గంటలకు ప్రజారోగ్యశాఖ డైరెక్టరు డా॥ కోతి దక్షిణామూర్తిగారు గవర్నరుతో మాట్లాడుతారు

శిక్షాస్మృతిలో పరువు నష్టానికి సంబంధించిన సెక్షన్లు

సవరణలను ప్రభుత్వం ఆలోచించగలదని లోక్‌సభలో దాతార్ హామీ

న్యూఢిల్లీ, నవంబరు 29 క్రిమినల్ ప్రొసీజరు కోడులోనివివాదగ్రస్తములైన మూడవపద్దు క్లాజులకు ప్రతిపాదించే సవరణలను గూర్చి ఆలోచించ ప్రభుత్వం సుముఖంగా ఉంటుందని ఈవేళ లోక్ సభలో మూడవజరిగింది

మంత్రులకు, ప్రభుత్వోద్యోగులకు మూడవపక్షం కలిగించే ఆరోపణలు జరిగినప్పుడు శిక్షార్హం కాకుండా చేయడానికి పబ్లిక్ ప్రాసిక్యూటరుకు అధికారమిస్తున్న క్లాజుపై వివరంగా చర్చ జరిగినప్పుడు కాంగ్రెసు సభ్యుడు శ్రీ నేమి శరణ్ శెయిన్ మాట్లాడుతూ శేషు దాఖలయినప్పుడు నిందితుడుపబడిన వ్యక్తి నిరపాధి బోనులోనికి తీసుకు నిరపరాధి ఏర్పాటు ఉండాలని కోరారు ఈపరిస్థితినిగూర్చి ఆలోచించ హోం మంత్రి బాగ్దాదం చేశారు

న్యాయశాలురను అధికారులు అనినీ తిపరులైన ఉద్యోగులను శిక్షించడం న్యాయశాస్త్రానికి చేస్తున్న మార్పువల్ల సుకరమవుతుందని శ్రీ శెయిను వాదించారు కాని చాలామంది సభ్యులు యీబాధ్యాన్ని అంగీకరించలేదు

వివరమైన చర్చ

మంత్రులు, ప్రభుత్వోద్యోగుల మూడవపక్షానికి సంబంధించిన క్లాజులపై వివరంగా చర్చ జరిగినప్పుడు శ్రీ పాధ పనుపై (కమ్యూనిస్టు, పశ్చిమ బెంగాలు) ఆక్లాజులను తీవ్రంగా విమర్శించారు హోం శాఖమంత్రి అన్నట్లు ఈక్లాజులనీతి బాహ్యతను పల్లడిచేయడానికి బదులు, విమర్శిస్తూ అణచివేసే చట్టమనీ, పత్రికలనోరు నొక్కి వేస్తాయని ఆయన అన్నారు

ఈసవరణలకు ఆయన కొన్ని సవరణలు సూచించారు ఈక్లాజుల వ్యాప్తిని ఒక్క రాష్ట్రపతికి మాత్రమే పర్యాప్తంచేయడమూ, వ్యవహారం ప్రారంభించే అధికారములు ఆటార్నీ జనరలుకు, లేక అడ్వొకేట్సు జనరలుకు మాత్రమే యివ్వడమూ, శేషు ఓడిపోతే ముద్దాయికి ఒక వేయి రూపాయల పరిహారం యివ్వడమూ ఈ సవరణల ఉద్దేశ్యమై వున్నది.

ఉప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ మూల్‌చంద్ డ్యూంతే మాట్లాడుతూ ఒక ఉద్యోగిపై పరువునష్టం కలిగించే ఆరోపణలు జరిగినప్పుడు ఆ ఉద్యోగి విషయమై విచారణ జరపాలి ఆ విచారణ ఫలితాలు తెలిసిన మీదటనే మూడవపక్షం దావా దాఖలు చేయాలి ఉద్యోగులతో పాటు పౌరులను రక్షించడం గూడా ప్రభుత్వ విధి అని అన్నారు

పూర్వపు సంస్థానాధీశుల రక్షణ చట్టంపలె ఈ చట్టం 'నీతిబాహ్యులకు నిరంకుశాధికారుల రక్షణ చట్టం' అవుతుందని హైదరాబాదు స్వతంత్ర సభ్యుడు దాశి జయసూర్యా ఉద్ఘాటించారు

1942 సం॥ నుండి ప్రభుత్వోద్యోగులలో నీతిబాహ్యత హెచ్చిపోయినందువల్ల మంత్రులకు ప్రభుత్వోద్యోగులకు రక్షణ ఇవ్వడం ఎంతమాత్రమూ సమంజసం కాదని శ్రీ జోగావట్ (కాం. బొంబాయి) అన్నారు అనినీతి నిర్మూలన చట్టాన్ని అమలుపుచేయాలని కోరారు

అనినీతికి పాల్పడ్డారనే నేరము ఋజువైన ఆఫీసర్లను శిక్షించడానికి బదులు వారిని రక్షించడానికి ప్రభుత్వంవారు ప్రయత్నిస్తున్నారని శ్రీ ఉమాచరణ పట్నాయక్ ఆరోపణ చేశారు

క్లాజులోని ఏర్పాటు న్యాయకోలు రక్షణ అధికారులకు బలం చేకూరుస్తుందని శ్రీ శెయిను చెప్పారూ అప్రతిష్ఠపాలు కావించబడిన వ్యక్తిని సాక్షిగా పిలవాలని సూచించారు

ఇట్టి లోపాలు చేసే విషయం ప్రభుత్వ ఆలోచనలో వున్నదని హోం శాఖ డిప్యూటీమంత్రి శ్రీ బాజార్ తెలిపారు.

ముద్దాయిలకు సాక్షుల బాబ్జాలాల సప్లయి

క్రిమినల్ ప్రొసీజరు కోడ్డు బిల్లుపై ఈవేళ లోక్ సభలో క్లాజువారీ చర్చ జరిగినప్పుడు పోలీసులకు సాక్షులు యిచ్చిన బాబ్జాలాలను ముద్దాయిలకు సప్లయి చేయడానికి సంబంధించిన కొన్ని క్లాజులను సభవారు ఆమోదించారు

ఒక్క క్లాజుమాత్రము రేపటివరకు ఆగిపోయింది ఈ క్లాజుకు ప్రతిపాదించబడిన సవరణనుగూర్చి ఆలోచించడానికి వ్యవధి కావలెనని సభ్యులు కోరారు ఒకవేళ సాక్షి పోలీసులకు అదివరకు యిచ్చిన బాబ్జాలమును ఉపయోగించి, కోర్టువారి అనుమతితో ఆతని రెచ్చగొట్టే హక్కును ఈ క్లాజు ప్రాసిక్యూషన్ వారికి యిస్తున్నది

ఈ క్లాజుకు శ్రీ పటస్కర్ (కాం బొంబాయి) ప్రతిపాదించిన సవరణను హోంశాఖమంత్రి అంగీకరించారు ఒక సాక్షి చెప్పినది నిజంకాదని ఋజువు చేయడానికి ప్రాసిక్యూషనువారు ఉపయోగించుకున్న బాబ్జాలములోని ఏ భాగమునూ ముద్దాయికి వ్యతిరేకమైన సాక్ష్యంగా వుపయోగించగూడదని శ్రీ పటస్కర్ సవరణ కోరుతున్నది.

ముఖ్య క్లాజు ఇరిగిన తర్వాత క్లాజులు సంబంధించిన సవరణలు సూచించారు

సవరణలను ప్రభుత్వం ఆలోచించగలదని లోక్‌సభలో దాతార్ హామీ

బెంగాలు హిందూ మహాసభ ప్రతినిధి ఎన్. సి ఛటర్జీ మాటాడుతూ 'ఈ క్లాజు ఉపద్రవకరమైనది అది పరలో తిమకు యిచ్చిన బాబ్జాలాలకు పాత్రులు కట్టుబడి వుండేటట్లు చేయడానికి ఈ క్లాజు పోలీసులకు అవకాశం యిస్తుంది' అని అన్నారు

ప్రతిపాదులు ప్రాసిక్యూషన్ సాక్షులను తమవైపు తిప్పుకోకుండా చేయడానికి ఈ క్లాజు అవసరమని శ్రీ ఎస్ వి. గాడ్గిల్ (బొంబాయి) అన్నారు

కట్టుబడి సమాధానం

సభ్యుల భయములు పారరహితమైనవని కర్చ కు సమాధానమిస్తూ హోంశాఖమంత్రి అన్నారు 'సాక్షి ఎంతవరకు నిజం చెప్పుతున్నాడు? అతని సాక్ష్యమును ఎంతవరకు నమ్మవచ్చు? అనే విషయాన్ని కోర్టువారు నిర్ణయించుకోవడానికి మాత్రమే ఈ క్లాజులు పనికివస్తవి పోలీసులు దర్యాప్తు చేసే పద్ధతిని, చేరసులను పట్టివేసే పద్ధతిని డెయిలీలు జారీ పద్ధతిని అభివృద్ధి చేయాలని సభ్యులు కోరారు. ఈ విషయాలను గూర్చి ఆలోచించడానికి త్వరలో అన్ని రాష్ట్రాల హోంశాఖ మంత్రులు సమావేశ పరుపుతాము' అని కట్టూ సమాధానం చెప్పారు

డిసెంబరు 14 న పదే శాంగ వ్యవహారాల చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 29: లోక్ సభలో విదేశాంగ వ్యవహారాల చర్చకు గాను డిసెంబరు 14, 15 తేదీలలో 8 గంటలు ప్రత్యేకించారని ఈ వేళ అధికారరీత్యా తెలిపింది

మొదటరోజున 5 గంటలు, రెండో రోజున మూడుగంటలు చర్చ జరుగుతుంది,

బేసబబు కారణాలతో డిటెన్షన్

హైకోర్టులో హైద్రాబాదు పత్రికారచయితల అర్జీలు

హైదరాబాదు, నవంబరు 29 ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద ప్రస్తుతం డిటెన్షనులో ఉన్నటువంటి అయిదుగురు స్థానిక ఉర్దూపత్రికా రచయితల తరపున హేబియస్ కార్పస్ దరఖాస్తులు ఇవాళ హైదరాబాదు హైకోర్టులో దాఖలు చేయబడ్డాయి.

స్థానిక ఉర్దూపత్రికలకు చెందిన ఈ పత్రికారచయితలను గత ఆగస్టులో గుల్బర్గా, నిజామాబాదులందు పాత్రికేయుడా ప్రతిపాదనలకూ, తత్సంబంధసంగా జరిగిన కల్లోలాలకూ సంబంధించినట్లే కారణాలు తీసుకున్నారు

తమ డిటెన్షనును సవ్వేన కారణాలుఅస్పష్టంగానూ, అనిశ్చితంగానూ ఉన్నాయనీ, అసలు ఆకారణాలను ఆధారపడినవి సమాచారం పరుపుతామని అని కట్టూ సమాధానం చెప్పారు

ఉద్యోగుల బర్తరఫ్

కర్నూలు, నవంబరు 29: 1954 ఏప్రిల్ లో మెడికల్ శాఖలో ఒక హెడ్ గుమాస్తాను, యిద్దరు పోలీసు కానిస్టేబిల్సును, రెవిన్యూశాఖలో ఒక జవానును ఉద్యోగం నుండి బర్తరఫ్ చేసినట్లు, యివాళ తెలుపబడిన ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడింది

ఒక ముద్దాయి పేరిట సబ్ ఇన్‌స్పెక్టరుకు ఇంక్రిమెంటు (వేతనం హెచ్చింపు) రెండు సంవత్సరాల పాటు నిలిపివేయబడినట్లు గూడా యీ ప్రకటనలో తెలుపబడింది.

1955 లో ప్రభుత్వ సెలవులు

కర్నూలు, నవంబరు 29 1955 లో యీ దిగువ పండుగలకు ప్రభుత్వోద్యోగులకు సెలవులు యిస్తు ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది

జనవరి 1 శుక్ర సంవత్సరాది రవివారం, 26 రిపబ్లిక్ దినోత్సవం శుక్రవారం, ఫిబ్రవరి 20 మహాశివరాత్రి శుక్రవారం, 16 పుట్టి శ్రీరాములు జయంతి 25 తెలుగు సంవత్సరాది. ఏప్రిల్ 1 శ్రీరామనవమి, మే 24 రంజాన్, జూలై 30 (బ్యాంకు లెఖ్ఖల అర్ధ సంవత్సర పూర్తి) జులై 30 బక్రీదు ఆగస్టు 8 శ్రావణపూర్ణిమ, ఆగస్టు 15 భారత స్వాతంత్ర్యోత్సవం ఆగస్టు 29 మొహర్రం, సెప్టెంబరు 9 శ్రీజయంతి 20 విజాయదశమి, అక్టోబరు 1 ఆంధ్ర రాష్ట్ర వార్షికోత్సవం, అక్టోబరు 2 గాంధీజయంతి, అక్టోబరు 15 మహాలయఅమావాస్య, 24, 25, 26 ఆయుధ పూజ 29 మిలాడినబి నవంబరు 13, 14 దీపావళి, డిసెంబరు 25 క్రిస్మస్, డిసెంబరు 31 బ్యాంకుల సంవత్సర లెఖ్ఖల పూర్తి కోరకు.

వ్యవసాయ వస్తువుల ధరలు

పెంచటానికి ప్రభుత్వ నిరాకరణ

లోక్‌పార్టీ అసమ్మతివారం: రంగాగారి ప్రకటన

అహ్మదాబాద్, నవంబరు 29 వ్యవసాయ వస్తువుల ధరలను ధాన్యశేకరణ ధరల స్థాయిలైన పెంచటానికి ప్రభుత్వం నిరాకరించినందుకు వ్యతిరేకత వెల్లడించేనిమిత్తం తమపార్టీ దినంబరు ఆఖరున 'అసమ్మతివారం' జరుపుతుందని ఎన్ జి రంగాగారన్నారు

వ్యవసాయ వస్తువుల ధరలను ధాన్యశేకరణ ధరలస్థాయిలో స్థిరపరుస్తామని ధరలు మరీ పడిపోకుండా చూడటం ప్రభుత్వబాధ్యతఅని, శ్రీ శేషాద్రి అయ్యర్ 'మా రైతులకు' మాట ఇచ్చివున్నారు ఇప్పుడు ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవలసిన సమయంవచ్చింది లేకపోతే రాజకీయ, ఆర్థిక క్షీణపరిస్థితి ఏర్పడి తీరుతుంది వ్యవసాయవస్తువుల ధరలు చాలాతోట్ల నూటికి 25 వంతులు, కొన్నిచోట్ల నూటికి 40 వంతులు పడిపోయాయి, వ్యవసాయదారులు విపరీతపరిస్థితులకు గురిఅవుతారు పారిశ్రామిక రంగంలోకూడా ధరలు పడిపోతున్నాయి నిరుద్యోగం ప్రబలిపోకూడుండటం దీనికే సూచిస్తుంది ఈ ధరలు పడిపోవటాన్ని అరికట్టటానికి ప్రభుత్వతీరు వెంటనే చర్యలు తీసుకోకపోతే, ప్రజల జీవనప్రమాణాలను పెంపొందించటంలో పంచవర్ష ప్రణాళిక విఫలమవుతుందని అని రంగాగారన్నారు

కార్మికులకు ప్రాతినిధ్యం వహించే సంఘం

బొంబయి చట్ట సవరణ సక్రమమేనని నిర్ణయం

బొంబయి, నవంబరు 29: పారిశ్రామిక సంబంధాలచట్టం వర్తించే ఏసంస్థలోగాని పనిచేసేవారిలో నూటికి 15 మందికి మించి ఏసంఘంలో చేరివుంటే ఆ సంఘమే ఆ సంస్థ పనివారందరికీ ప్రాతినిధ్యం వహించాలి అని బొంబాయి శాసనసభ ఈ మధ్య పారిశ్రామిక తగాదాల (అప్పిలేట్ ట్రిబ్యునల్) చట్టం (1950) కి ఒక సవరణ చేసింది. ఈ సవరణ చెల్లదని ప్రకటించవలసిందిగా రెండు కార్మిక సంఘాలు పెట్టుకొన్న పిటిషనులను ఇక్కడి లేబర్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఫుల్ బెంచివారు విచారించి, నేడు ఆసవరణ చెల్లుతుందనీ, ఆ సవరణ ప్రకారం పరిగణన పొందే సంఘమే కార్మికులప్రతినిధిగా వ్యవహరించదగుననీ నిర్ణయించారు ఈ సవరణ తాలెల 12 నవే అనులులోకి వచ్చింది అయినా పనకటేశకుల విషయంలోకూడా ఇది వర్తిస్తుంది.

ఏదైనా తగాదా వచ్చినప్పుడు ఈ చట్టంప్రకారం ట్రిబ్యునల్ ముందు తమ పంగతి చెప్పుకోవటానికి కార్మికుల కందరికీ హక్కు వుంటుంది కాని ఈ వ్యవహారంలోకి పరిగణన పొందిన కార్మిక సంఘం ఏదైనా ప్రవేశిస్తే మటుకు అది కార్మికులందరి తరఫున వ్యవహరించవలసి వుంటుంది అప్పుడిక కార్మికులు వ్యక్తిగతంగాగానీ, వేరేసంఘం ద్వారాగానీ ట్రిబ్యునల్ ముందు ఏమీ చెప్పకొనటానికి వీలుండదు

ఆంధ్రరాష్ట్రానికి ఇద్దరు డెవలప్‌మెంట్ కమిషనర్లు!

మద్రాసు, నవంబరు 30 ఆంధ్రరాష్ట్రంలో ఇద్దరు డెవలప్ మెంటు కమిషనర్లను ఆంధ్రప్రభుత్వం వారు నియమించినట్లు ఇపుడు కనుగొనబడినది రెవిన్యూబోర్డు రెండవసభ్యుడు శ్రీ ఎం పి పాయ్ ఐ సి ఎస్ గారు డెవలప్ మెంటు కమిషనరుగూడా అయివున్నారు. తర్వాత డా॥ బి పటరాజన్ గారినిగూడా డెవలప్ మెంటు కమిషనరుగాను, అభివృద్ధిశాఖ జాయింటు సెక్రటరీగాను ఆంధ్రప్రభుత్వం వారు నియమించారు ఆంధ్రరాష్ట్రానికిఇద్దరు "డెవలప్ మెంటుకమిషనర్లు" తారసిల్లారనీ, ఈపరిస్థితి విచిత్రంగా ఉన్నదనీ, డా॥ పటరాజన్ గారిని జాయింటు సెక్రటరీఅంటే సరిపోదాఅని ఆంధ్ర రెవిన్యూబోర్డువారు ఆంధ్రప్రభుత్వానికి సూచించినటుల తెలుస్తోంది

కమూరి నీల నాట్యం

రేపు డిశంబరు 1 వ తేదీ సా 6 30 గంటలకు మైలాపూరు రసికరంజనిసభా హాలులో శ్రీమతి దమయంతి కమూరి నీల (విమల) భరత నాట్యం ప్రారంభప్రదర్శనం జరుగగలదు వ్యా॥ ఎ. ఎస్ కె అయ్యరు గారు అధ్యక్షత వహిస్తారు

మదరాసు, నవంబరు 30: అనయూర్ కళాక్షేత్రి యాజమాన్యమున రేపు డిశంబరు 1 వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఎగ్మూరు మ్యూజియం థియేటరులో పి కారద నాట్య ప్రదర్శనం జరుగనున్నది.

యూరప్ రక్షణ చర్చలకు కమ్యూనిస్టు రాజ్యాల సమావేశం

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా రక్షణ కట్టుదిట్టాలు అవసరమని మాలటోవ్ ఉద్ఘాటన

మాస్కో, నవంబరు 29: పశ్చిమ జర్మనీ ఆయుధపునర్ధారణపై ఒప్పందాలు ఆమోదించబడే సమయంలో యూరప్‌లో శాంతిని కోరే రాజ్యాలన్నీ సమయోచితంగా ఆలోచించి, పారిస్ ఒప్పందాలదృష్ట్యా, కట్టుదిట్టమైన పద్ధతిలో రక్షణ ఏర్పాట్లు చేసుకోవడం అవసరమౌతున్నదిఅని సోవియట్ విదేశాంగమంత్రి మాలటోవ్ నేడిక్కడ యూరప్ రక్షణ వ్యవహారాలపై చర్చించడానికి సమావేశమైన కమ్యూనిస్టు రాజ్యాలను ఉద్దేశించి చెప్పారు

ఈ యూరప్ రక్షణ సమావేశానికి పశ్చిమరాజ్యాలను రష్యా ఆహ్వానించింది ఇవాళ సమావేశం ప్రారంభమయినవేళకు తూర్పుయూరప్ కమ్యూనిస్టురాజ్యాలు ఎనిమిదింటి ప్రతినిధులు వచ్చారు ఒకపక్క సమావేశం సాగుతూనే ఉండగా, ఉత్తర అట్లాంటిక్ మండలి దేశాలనుండి ఒక్కొక్కరే తాము ఈ సమావేశానికి రాదలచలేదని తెలుపుతూ పంపిన లేఖలు రాసాగాయి

పశ్చిమ జర్మనీ ఆయుధ పునర్ధారణపై పాశ్చాత్యరాజ్యాలు చేసుకున్న ఒప్పందాలపై ఆమోదపు ముద్రలు పడే పర్యంతం రష్యాతో యూరప్ సమస్యలపై చర్చించడానికి తాము రాదలచలేదని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు సమాధానాలు పంపాయి మాస్కోలోని అనయాన్యాల ప్రతినిధులు ఆలేఖలను విదేశాంగకార్యాలయంలో అందచేశారు

మొత్తానికి నేటిసమావేశానికిపశ్చిమ రాజ్యం ఒకటికూడా హాజరు కాలేదు

రష్యా, కెకోస్లొవాకియా, పోలెండు, తూర్పుజర్మనీ, హంగరీ, బల్గేరియా, రుమేనియా, అల్బేనియా రాజ్యాల మాత్రమే హాజరైనట్లు సోవియట్ అధికార వార్తాసంస్థ టాస్ తెలియచేసింది. కమ్యూనిస్టు చైనా తరపున ఒక ప్రతినిధి వచ్చారనీ, ఆయన పరిశీలకుని హోదాలో చర్చలకు హాజరైనాడనీకూడా టాస్ చెప్పింది.

పశ్చిమ మాస్కోలోని స్పిరిడోనోవా భవనంలో ఈ సమావేశం ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు (స్థానిక కాలమానం) ప్రారంభం అయింది

సోవియట్ విదేశాంగమంత్రి ప్రారంభోపన్యాసం చేస్తూ, యూరప్‌రక్షణకై సమష్టిగా కట్టుదిట్టమైన ఏర్పాటుచేసే నిమిత్తం నిర్దేశించబడిన ఈ సమావేశానికిఆహ్వానించబడినరాజ్యాలన్నీ రాజాలక పోయినందుకు తాము చింతిస్తున్నారని అన్నారు. యూరప్ సమష్టి రక్షణసమస్య ఈనాడు ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నది శాంతిని కాంక్షించే యూరప్ రాజ్యాలు,ఇవాళ్లుగా శాంతిపరిరక్షణకూ, ఆత్మరక్షణకూ చేసుకొన్న ఏర్పాట్లతో తీసుకున్న చర్యలతో నేటి పరిస్థితుల దృష్ట్యా తృప్తిపడి ఊరుకోవడంపాధ్యం కాదు పై కారణంవల్ల, ఆహ్వానాలకు అంగీకరించి, నేటిసమావేశానికి వచ్చిన రాజ్యాలతోనే, యూరప్ రక్షణపై చర్చలకు ఉపక్రమించి ముందుకు సాగడం అవసరమని సోవియట్ ప్రతినిధివర్గం అభిప్రాయపడుతున్నది అని మాలటోవ్ చెప్పారని టాస్ వార్తాసంస్థ తెలియచేసింది మాలటోవ్ ప్రతిపాదనను పోలెండ్, కెకోస్లొవాకియా ప్రతినిధులు బలపరచారు ఆపైన తూర్పుజర్మనీ, హంగరీ, బల్గేరియా, అల్బేనియా, రుమేనియా, సవజైనా ప్రతినిధులు అంగీకారం ప్రకటించారు

సోవియట్ విదేశాంగమంత్రి మాలటోవ్ ఇంకా ఇలా చెప్పారు.

"పశ్చిమ జర్మనీ ఆయుధ పునర్ధారణపై పాశ్చాత్య అగ్రరాజ్యత్రయం వారు ఉత్తర అట్లాంటిక్ మండలితో ఒప్పందాలు చేసుకున్నారు దీనివల్ల పశ్చిమ జర్మనీ సైనికశక్తి తిరిగి అవతరిస్తుంది సాయుధమైన ఈ రాజ్యం ఉత్తర అట్లాంటిక్ మండలిలో సూపశ్చిమ యూరప్‌కూటమిలోనూ చేరుతుంది ద్వితీయ ప్రపంచ యుద్ధానంతర్యం పశ్చిమ యూరప్‌రాజ్యాలు అనుసరించిన విధానాలే ఈవాడు ఈ పారిస్ ఒప్పందాల ధోరణిలో ప్రతిబింబిస్తున్నవి మళ్ళీ యుద్ధాలు వచ్చిపడడం, రాజ్యాలు ముక్కలుకట్టి పోరాడడం నివారించడం అవసరం జర్మనీ సమస్య పరిష్కరించాలి యూరప్‌ఖండంలో శాంతిభద్రతలు పరిరక్షించాలి ఈ కారణాలవల్ల సోవియట్ యూనియన్ పారిస్ ఒప్పందాలను తిరస్కరిస్తున్నది

రష్యాకు ఫ్రాన్సు సమాధానం

పారిస్, నవంబరు 29 పాల్గొనే రాజ్యాల సభ జరగాలంటూ రష్యా ప్రాపిన ఉత్తరానికి నేడు ఫ్రాన్సు తన ప్రత్యుత్తరాన్ని అందజేసింది ఈ పశ్చిమరాజ్యాల రక్షణ కలాపాన్ని గురించి ఒప్పందాలను ఆ ఒప్పందం కాలూపు రాజ్యాలన్నీ ఆమోదించిన అనంతరం ఈ సభ జరిగితే బాగుంటుందని ఇందులో ఫ్రాన్సు సూచించింది

అక్టోబరు 27 న ఒక ఉత్తరాన్ని, నవంబరు 18 న ఒక ఉత్తరాన్ని మొత్తం రెండు ఉత్తరాలను రష్యా పశ్చిమదేశాలవారికి అందజేసింది ఈ రెండు ఉత్తరాలూ అఖిల యూరోపా రక్షణను గురించి సమాలోచనలు జరగడానికి ఒక సభ జరగాలని, జర్మనీ పక్షతను పురస్కరించుకొని పాల్గొనే రాజ్యాలసభ జరగాలని రష్యా సూచించింది ఈ రెండు ఉత్తరాలకు ఫ్రాన్సు నేడు ప్రత్యుత్తరం పంపించింది

ఇవ్వాళ్ళ ఈ ఉత్తరం పూర్తి పాఠం ప్రకటితం కాలేదుగాని దాని సంక్షిప్తపాఠం ప్రకటింపబడింది బరోపా రక్షణకు సంబంధించి మంచి అవకాశం వున్నదని తోస్తే ఈ పాల్గొనే రాజ్యాల విదేశాంగ మంత్రులు కలిసి చర్చలు జరపవచ్చునని ఇందులో సూచింపబడింది

ఈ ఉత్తరంలో ఈ క్రింది ప్రతిపాదనలు సూచా పున్నాయి (1) ఆస్ట్రియా రాజ్య సంధిని గురించి ఒప్పందం కుదరాలి / (2) జర్మనీలో స్వతంత్రమైన ఎన్నికలను గురించి తన వైఖరి ఏమిటో రష్యా వ్యక్తంచెయ్యాలి. (3) బరోపాకు సంబంధించిన అన్ని సమస్యలను గురించిన్నీ ఉత్తరప్రత్యుత్తరాలు జరగాలి వాటిని గూర్చి ఆ అనంతరం పాల్గొనేరాజ్యాల విదేశాంగ మంత్రులు చర్చించవచ్చు ఈ ఉత్తరప్రత్యుత్తరాలు ముఖ్యంగా బరోపా రక్షణ వ్యవహారాలసంబంధించి జరగాలి (4) పరిస్థితులు అనుకూలంగా వుంటే, అప్పుడు అఖిల బరోపా రక్షణ సభను ఏర్పాటుచేయవచ్చు ఇతర రాజ్యాలను ఆహ్వానించవచ్చు, రక్షణ వ్యవహారాన్నిగురించి ఆలోచించవచ్చు

మైసూరు అసెంబ్లీలో కాంగ్రెసు బలం

82 కు పెరుగుదల

బెంగుళూరు, నవంబరు 29, కొత్తగా ఇరువురు స్వతంత్ర సభ్యుల చేరికతో మైసూరు శాసనసభలోని కాంగ్రెసు పార్టీ బలం 82 కు పెరిగింది

పార్టీకార్యవర్గం ఇవాళ ఇక్కడ సమావేశమై, యం. రాజశేఖరమూర్తి హెచ్ శివరుద్రప్ప గార్లను కాంగ్రెసుపార్టీసభ్యులుగా చేర్చుకోవడానికి నిశ్చయించారు వారిద్దరూపార్టీ ప్రమాణ పత్రాలపై సంతకాలుచేశారు ఇటీవలనే వారిద్దరు కాంగ్రెసుసభ్యులుగా ఎన్నికైనారు

ఆంగ్లో ఇండియన్ వర్గ ప్రతినిధియైన జామిసేడ్ సభ్యునితోపాటు అసెంబ్లీ సంఖ్యాబలం పంద.

మైసూరు మహారాజు పెద్దపులి వేట

మైసూరు, నవంబరు 29 జరుపులోనూ, పరిసరాలలోనూ అఖిలభారత పశుసంవర్ధనశాఖ ఒక సుగ పెద్దపులిని మైసూరు రాజప్రముఖ్ ఇవాళ హతమార్చారు

జాలుగున్నర అడుగుల ఎత్తూ 10 అడుగుల పొడుగూ, 900 పౌండులకు మించిన బరువూ గల ఈ మహాజంతువు ఇక్కడికి సుమారు 80 మైళ్ళ దూరాన ఉన్న హెగ్గడదేవనకోట చెరువులోని కారడవుల్లో కాల్చి చంపబడింది

ఈ పెద్దపులి ఆ ప్రాంతంలోని గ్రామస్థులను భీకరాతంకానికి గురిచేసినట్లూ, గత రెండుమాసాలుగా వారి పశువులనుచాలా వాటినిలాగుకొనిపోయి తిన్నట్లు పెట్టుకొన్నట్లూ చెప్పబడుతున్నది

శరణార్థులకు పరిహారం

శీఘ్రంగా కొనసాగించాలని మంత్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, నవంబరు 29 భారత ప్రభుత్వ పునరుద్ధరణశాఖ కార్యకలాపాలు శీఘ్రంగా జరుగుతున్నవనీ, కాందిశీక ఆస్తిపంపకములు (క్లయిమ్స్) తమ పనులను యింత శీఘ్రంగానే కొనసాగించాలని ఈ వేళ పునరుద్ధరణశాఖ మంత్రి యిక్కడ ఉద్బోధించారు

కాందిశీక ఆస్తిపంపకములపై యీ వేళ ఇక్కడ ప్రారంభమైంది. కాందిశీక ఆస్తికి సంబంధించిన సమస్యలను గూర్చి, పరిహారమునుగూర్చి ఈ క్లయిమ్స్ మూడు రోజుల పర్యంతము చర్చలు జరుపుతారు

ఈ సభను ప్రారంభిస్తూ శ్రీ శెయిను ఇలా అన్నారు: కేంద్ర పునరుద్ధరణ శాఖను మూసివేసే పనులు ప్రారంభం కావలసిన సమయం వచ్చిందని గత జూలైలో శ్రీనగరమున జరిగిన పునరుద్ధరణశాఖ మంత్రుల సభలో చెప్పివున్నాను పరిహారమును తంతడమే ఈశాఖ ముందు వెరవేర్చవలసిన ముఖ్య కర్తవ్యము. పునరుద్ధరణ కార్యకలాపాలు

కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించడానికి ఆసియా దేశాలకు ఇతోధిక ఆర్థిక సహాయం

—ఐసెన్‌హోవర్ చర్య

వాషింగ్టన్, నవంబరు 29 : ఆసియాలో దారిద్ర్యాన్నీ, కమ్యూనిస్టు స్వతంత్రాన్ని ఎదుర్కొనిపోరాడే నిమిత్తం అద్భుత దేశాలకు ఇతోధికమైన ఆర్థిక సహాయాన్ని చేయవలసివున్న అవసరాన్ని అమెరికా అధ్యక్షుడు ఐజన్‌హోవర్ గుర్తించినవాడై అందుకుగాను ఒక కొత్తకార్యక్రమాన్ని ఆలోచించి, దాన్ని కాంగ్రెస్‌చేత ఆమోదింపచేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. రేపు జనవరిలో జరిగే కాంగ్రెస్ సమావేశానికి తన కార్యక్రమాన్ని నివేదిస్తారు

అమెరికా ప్రభుత్వం ఉద్యోగులు ఈ కార్యక్రమాన్ని "ఆసియా సంతాన" కార్యక్రమం అంటున్నారు దీని మూలంగా అమెరికా చేస్తున్న విదేశీసహాయ కార్యక్రమంలో విపరీతమైన మార్పులు జరుగగలవని, అట్లా ప్రపంచ రక్షణ వ్యవహారాలను గూర్చిన ఆలోచనలు గూడా మారగలవని, ఈ విషయాలన్నింటిని ఆయన కొత్త కాంగ్రెస్ సమావేశంకు పంపే రాజ్యస్థితి ప్రకటనలో వివరించగలరని అంటున్నారు 1953 లో ఐసన్‌హోవర్ అధికారం చేపట్టిన అనంతరం ప్రారంభించిన ఆరంభాలలో ఇది అప్రస్ఫుటమైన అంశంగా తేలు పొందగలదని గూడా కొనియున్నారు ఈ కార్యక్రమాన్ని జాతీయ భద్రతాసమితి ఆమోదించవలసి వుంటుంది అందుకు యీ వారు సహకారానికి ఒప్పుకోకుండా నిరాకరించినవారి బాధ్యత వహించాల్సి ఉంటుంది "

కొంబట్టు యీ కమిటీవారు యీ దిగువ సూచనలను చేస్తున్నారు (1) కాంగ్రెసు, ప్రజాపార్టీ అభ్యర్థులను, యీ రెంటితో కలవదలచుకొన్న మిగతావర్గాల అభ్యర్థులను, నిర్ణయించడానికి, ప్రకాశంగారు నైర్మల్యంగా, ఒక ఉమ్మడి పార్లమెంటరీబోర్డును యేర్పాటుచేయాలి (2) ఏ పార్టీకి చెందినవారు, ఏ పార్టీ తరఫున విలిచెట్టాలి యిత్యాది విషయాలలో గట్టి పట్టింపులు లేకుండా, విద్యావర్గ ప్రజలకు భాగా యిష్టులైనవారిని అభ్యర్థులుగా నిర్ణయించాలి (3) సాధ్యమైన పద్ధతులలో రాష్ట్ర పునర్నిర్మాణాన్ని సాగించేందుకు తమ శక్తి సామర్థ్యాలను యావత్తూ ఉమ్మడిగా కలయబోసి కృషి చేసేందుకుగాను ఉద్దేశింపబడిన యీ పద్ధతి యెంత అవసరమో, ఆవశ్యకమో పిటర్లకు తెలిపేందుకు ఉమ్మడిగా విజ్ఞప్తిచేయాలి "

కాంగ్రెస్‌లో చేరం: ప్రజాపార్టి నిర్ణయం

(1 వ పేజీ తరువాయి)

చిందడానికి మనకున్న సల్పర్యవధి చాలదు "

కరాష్ట్రంలోని మిగతాపార్టీలు, తమంతటతామే ఒంటరిగా వ్యవహరిస్తే ఏమీ సాధించలేమని తెలుసుకొన్నాయి అదేవిధంగా కాంగ్రెసు గూడా, తమంతటతాను ఏమీ సాధించలేదని తెలుసుకోవడం నుంచిది మనపై నిర్మాణాత్మకమైన దృక్పథం ఉండాలి మన శక్తిసంపదలను విభాగించుకొనడంకన్నా, వాటిని ఏకం చేసుకొనడానికి అంగీకరించాలి లేకపోతే, ఫలితాలు క్రింద జనరల్ ఎన్నికలకంటే, గూడా దారుణంగా ఉంటాయి అందుకు యీ వారు సహకారానికి ఒప్పుకోకుండా నిరాకరించినవారే బాధ్యత వహించాల్సి ఉంటుంది "

కొంబట్టు యీ కమిటీవారు యీ దిగువ సూచనలను చేస్తున్నారు (1) కాంగ్రెసు, ప్రజాపార్టీ అభ్యర్థులను, యీ రెంటితో కలవదలచుకొన్న మిగతావర్గాల అభ్యర్థులను, నిర్ణయించడానికి, ప్రకాశంగారు నైర్మల్యంగా, ఒక ఉమ్మడి పార్లమెంటరీబోర్డును యేర్పాటుచేయాలి (2) ఏ పార్టీకి చెందినవారు, ఏ పార్టీ తరఫున విలిచెట్టాలి యిత్యాది విషయాలలో గట్టి పట్టింపులు లేకుండా, విద్యావర్గ ప్రజలకు భాగా యిష్టులైనవారిని అభ్యర్థులుగా నిర్ణయించాలి (3) సాధ్యమైన పద్ధతులలో రాష్ట్ర పునర్నిర్మాణాన్ని సాగించేందుకు తమ శక్తి సామర్థ్యాలను యావత్తూగా ఉమ్మడిగా కలయబోసి కృషి చేసేందుకుగాను ఉద్దేశింపబడిన యీ పద్ధతి యెంత అవసరమో, ఆవశ్యకమో పిటర్లకు తెలిపేందుకు ఉమ్మడిగా విజ్ఞప్తిచేయాలి "

గోపాలరెడ్డిగారితో విశ్వనాథంగారి చర్చలు

ఆంధ్రప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నిన్న సాయంత్రం యిక్కడ ప్రజాపార్టీ అధ్యక్షులను శ్రీ విశ్వనాథంగారిని కలుసుకొని మాట్లాడారు వారి ఉభయుల అభిప్రాయాలు యే మంత పన్నిహితంకాలేదని తెలిసింది (స్వ వి)

శ్రీ పడింపల్లి రామభద్రరాజు

రాజమండ్రి, నవంబరు 29 : మాజీ ఆంధ్ర శాసనసభ సభ్యుడు శ్రీ పడింపల్లి రామభద్రరాజుగారు, తాను ప్రజాపార్టీ సభ్యుడుగానే ఉండాలో లేక కాంగ్రెసులో చేరాలో యింకా నిశ్చయం చేసుకోలేదని చెప్పారు.

రామభద్రరాజుగారు యిదివరకే యిక్కడ ప్రజాపార్టీ కార్యవర్గ సమావేశానికి హాజరైనారు కార్యవర్గం ఆమోదించిన తీర్మానంతో తాను పూర్తిగా ఏకీభవించడం లేదని అన్నారు అయితే, తీర్మానంలోని యేయే విషయాలు తనకు సమ్మతం లేదో ఆయన వివరించి నిరాకరించారు

బ్రిటన్‌లో భారత హైకమిషనరు

లండన్, నవంబరు 29 బ్రిటన్‌లో ఆక్టింగ్ హైకమిషనరు శ్రీ బి ఎన్ చక్రవర్తి, తన ఉద్యోగకాలం పూర్తి అవడంవల్ల రేపు సెలవుపై భారతదేశానికి వస్తున్నారు

చేరీలో భారత రాయబారిగా వుండిన శ్రీ చక్రవర్తి గత ఆగస్టులో శ్రీ ఎమ్ జె దేశాయిస్థానే హైకమిషనర్ అయినారు శ్రీ దేశాయిని వైట్‌హాల్ యుద్ధ విరామ అజమాయిషీ కమిషన్ అధ్యక్షుడుగా నియమించారు

గ్రామవైద్య పరీక్షలు

మద్రాసు, నవంబరు 30 1954 అక్టోబరులో జరిగిన గ్రామవైద్య పరీక్షలో ఈ క్రిందివారు ఉత్తీర్ణులైనవారని ప్రభుత్వంవారు ప్రకటించారు

మద్రాసు కేంద్రం-మొదటి తరగతి 37 మంది ఒక్కరే

రెండవ తరగతి ఏలూరు కేంద్రం-1 నుంచి 21 వరకు, 28 నుంచి 85 వరకు.

మద్రాసు కేంద్రం-36, 38 నుంచి 44 వరకు, బళ్లారి కేంద్రం-45 నుంచి 52 వరకు.

ఆంధ్రలో శాసనాధికారాలను రాష్ట్రపతిలోనిహితంచేసేయత్నం

హోంమంత్రి చర్య రాజ్యాంగ విరుద్ధం కాదని రాజ్య సభాధ్యక్షుని నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 30 ఆంధ్రరాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన ఏర్పాటును రాజ్యసభ ఆమోదించకముందే, ఆంధ్ర శాసనసభ అధికారాలను రాష్ట్రపతిలో నిహితం చేయటానికి ఒకబిల్లును ప్రతిపాదింప నుద్దేశించినట్లు హోంమంత్రి లోక్‌సభకు తెలపటం రాజ్యసభను అమర్యాద పరచినట్లు కాదని రాజ్యసభ అధ్యక్షుడు డాక్టర్ రాధాకృష్ణన్ ఇవ్వాళ నిర్ణయించారు

హోంమంత్రి ఇట్లా చేయటం పై భూపేష్‌గుప్త ఇవ్వాళ ఒక ప్రత్యేక వాక్కుల తీర్మానాన్ని ప్రవేశపెట్టగోరగా అధ్యక్షుడు ఈ నిర్ణయం చేశారు నిన్న కట్టూ రాష్ట్రపతి ఫర్మానాను ఆమోదించవలసిందనే ప్రతిపాదన చేసిన అనంతరం పుచ్చలపల్లి సుందరయ్యగారు ఈ అంశాన్ని ప్రస్తావించి, ఇది కూడా రాజ్యాంగాన్ని అతిక్రమించటమేనని వివరించారు

అధ్యక్షుడు ఇట్లా అన్నారు రాజ్యాంగంలోని 356-వ విబంధన ననుసరించి రాష్ట్రపతి చేసే ఫర్మానాను పార్లమెంటు ఉభయసభలూ ఆమోదించవలసి వున్నదన్న మాట నిజమే, సందేహంలేదు కాని ఈబిలును ప్రతిపాదింప నుద్దేశించింది 357-వ నిబంధన ప్రకారం ఈ నిబంధనలో రాష్ట్రపతి ఒక రాష్ట్ర పరిపాలనను స్వీకరిస్తూ ఫర్మానా జారీ చేయాలనే వున్నది కాని, దానిని పార్లమెంటు ఆమోదించాలని లేదు ఎట్లా వున్నా రాష్ట్రపతి ఫర్మానా పార్లమెంటు ఆమోదం లేకుండానే రెండు మాసాల పాటు అమలులో వుండవచ్చు కనుక ఆ రెండు మాసాలు పార్లమెంటులో నిహితమై వున్న అధికారాలను మరొకరికి అప్పగించవచ్చు కాబట్టి ఇందులో రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించటమేమీ లేదు.

పోతే, రాజ్యాంగ నిబంధనలు ఎట్లా వున్నప్పటికీ, ఫర్మానాను ఉభయ సభలూ ఆమోదించక ముందు అటువంటి బిల్లును ప్రవేశపెట్టటం మర్యాదకు విరుద్ధం కాదా అని అడిగటం సబబుగానే వుంటుంది కాని, అటా యూనీవా కూడా, హోంమంత్రి ఫర్మానాపై తమ ప్రతిపాదనను రాజ్యసభ ఆమోదించగలదనే వుద్దేశంతో, లోక్‌సభలో ఒక బిల్లును ప్రతిపాదించాలని తమ వుద్దేశమని తెలిపారే గాని, ఆ బిల్లును ఎప్పుడు ప్రవేశపెట్టేది తెలపలేదు కనుక లోకసభ అనెడాలో, ఆ బిలును ప్రతిపాదించటానికి అనుమతి బహుశా హోంమంత్రి ప్రతిపాదనను చేర్చటం రాజ్యసభను అమర్యాద పరచినట్లు కాదు.

ప్రొద్దుటూరు లోస్త్రీ దుర్మరణం

ప్రొద్దుటూరు, నవంబరు 28 మేడా బాగమ్మ అను 62 సంవత్సరాల వయస్సు గల వైశ్య స్త్రీ వడ్లకాలి మరణించినది

ఆంధ్రలో గీత సత్యాగ్రహుల విడుదల

శ్రీ త్రివేదీతో ప్రధానమంత్రి టెలిఫోన్ సంభాషణ

లోక్‌సభలో వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 30: ఆంధ్రరాష్ట్రంలో కల్లుగీత సత్యాగ్రహం నిలిపివేయ బడినందువల్ల, అరెస్టు చేయబడిన గీత సత్యాగ్రహుల వందిరినీ వెంటనే విడుదల చేయవలసిందని తాము రెండురోజులక్రితమే ఉత్తర్వులు జారీ చేసిఉన్నట్లు ఆంధ్రగవర్నరు శ్రీ సి ఎం త్రివేది ప్రధాని నెహ్రూకు నిన్న టెలిఫోన్ ద్వారా తెలియచేశారు

ప్రధాని ఈ విషయాన్ని ఇవాళ లోక్‌సభలో స్పీకరుకు తెలిపినమీదట స్పీకరు దాన్ని సభ్యులకు చదివి వినిపించారు

ఇందు పై కమ్యూనిస్టుపాయపడుతూ గోపాలన్ నిన్న ప్రతిపాదించిన విరామతీర్మానం ఓటుకు పెట్టబడలేదు.

గీత సత్యాగ్రహుల విడుదలకు సంబంధించిన సమాచారాన్ని కమిష్కరుటానని ప్రధాని నెహ్రూ నిన్న లోక్‌సభలో చెప్పారు ఆ ప్రకారమే ఆయన ఆంధ్రగవర్నరుతో టెలిఫోన్ ద్వారా మాట్లాడి అధికారిక సమాచారాన్ని లోక్‌సభకు అందచేశారు (యు. పి ఐ)

ఆసియా-ఆఫ్రికా సభ

కొలంబో, నవంబరు 29 జకార్తలో జరుగనున్న ఆసియా ఆఫ్రికా సమావేశానికి, అని తాము అనుకుంటున్న రాజ్యాలలో లేకపోయినా, చైనా, టర్కీ, జపాన్, ఇజ్రాయిల్ రాజ్యాలనుగూడా ఆహ్వానించవలసిందిగా సింహళం, ఇండోనేషియాకు తెలియచేసింది

సింహళం ప్రభుత్వోద్యోగులు తమ ప్రభుత్వం ఈ సూచనను పంపి కొద్దిరోజులైందని, ఈ సమావేశానికి ఈ రాజ్యాలనుగూడా ఆహ్వానించాలని ఎక్కువసూచన చెయ్యడంగాక, ఆఫ్రికా, ఆసియా ఖండాలకు చెందిన ఈ రాజ్యాలను వదలిపెట్టడం మంచిది కాదనే రకంగా ఈ ప్రతిపాదనను అందచేసినట్లు పేర్కొంటున్నారు.

ఈరాజ్యాలకు సమితిలో సభ్యత్వం లేదని విలపడం లేదంటే, సిలోను, జోర్డాన్‌లకుగూడా అట్టి సభ్యత్వం లేదని, సిలోన్‌కు కొలంబో రాజ్యం కాబట్టిఆహ్వానించాలంటే, జోర్డాన్ కొలంబోరాజ్యం కాదని, అందువల్ల అట్టికారణాలను పెట్టకొని ఈ పై రాజ్యాలను ఆహ్వానించడం, మానుకుంటున్నట్లయితే, అదితక్కువకూడదని సిలోను ప్రభుత్వం ఈ ఉత్తరంలో ఇండోనేషియాకు తెలియచేసినట్లు తెలుస్తున్నది.

అసియా, యూరప్‌లలో సహజీవన సాధకాలు

యుగోస్లావియా వార్తాసంస్థ ప్రతినిధితో ప్రధానమంత్రి సంభాషణ

న్యూఢిల్లీ, నవంబరు 29 ఒకరి వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోకుండా వుండటం ప్రాతిపదికగా వుంటే దేశదేశాలమధ్య భిన్నాభిప్రాయాలు తొలగిపోగలవనటంలో తమకేమీ సందేహంలేదని ప్రధాని నెహ్రూ అన్నారు

యుగోస్లావియా వారాసంస్థ 'తాన్‌జుగ్' ప్రతినిధి నెహ్రూను కలుసుకొని కొన్నిప్రశ్నలు వేశారు వాటికి నెహ్రూ ఇచ్చిన సమాధానాలు ఇవ్వాళ ప్రకటించబడినాయి

నేడు ప్రపంచంలో, ఆసియాలోనూ, యూరోపులోనూ సహజీవనం ఏర్పరచి, సెంపాందించడానికి గల పాటికాశాలేమిటని నెహ్రూను అడిగారు దానికి ఆయన ఈదిగువ విధానమిచ్చారు యూరోపులోకంటే ఆసియాలో దీనిని సాధించటం సులభమని నాఅభిప్రాయం ఎందుచేతనంటే ఆసియాలో పాతకలహాలు, సంఘర్షణల స్మృతులు తక్కువ ఒకవిధంగా ఇది నూతనప్రారంభం. యూరోపులో పాత జ్ఞాపకాలు వుంటూనే వుంటాయి అయినా ఆసియాలోనూ, యూరోపులోనూగూడా, ఒకరి వ్యవహారాలలో మరొకరు జోక్యం చేసుకోకుండా వుంటే ప్రాతిపదికపై భయాలూ, అనుమానాలూ పోగొట్టుకోగల మనటంలో నాకు సందేహంలేదు

ఆసియాలో శాంతియుత సహజీవనానికి కొన్ని దేశాలపై ఇంకా పలు రాజ్యాల అధిపత్యం వుండటం అడ్డంగా వుంటోంది అంటే ఆసియా దేశాలకు జాతీయ స్వాతంత్ర్యం సంపూర్ణంగా ఇచ్చివేయబడాలన్న మాట ఆఫ్రో ఆసియా సమావేశంలో ఈ విషయం చర్చకు వస్తుందో లేదో చెప్పజాలను కాని అందులో పాల్గొనే దేశాలకు అన్నిటికీ సమస్యలుగావున్న అంశాలు కొన్నివున్నాయి వాటిలో ఈ పలపవిధానం ఒకటి అని నెహ్రూ ఇతరప్రశ్నలకు సమాధానమిచ్చారు

భారతదేశం అన్నిదేశాలతోనూ స్నేహసంబంధాలు పెటుకోవటానికి ప్రయత్నిస్తోందనీ, 'ఇతర దేశాలకు వ్యతిరేకంగా ముఠాకట్టే' పట్లు అరమిచ్చే పనులు మానివేస్తున్నదనీ నెహ్రూ పునరుచ్చారించారు యుగోస్లావియా భారతదేశాలమధ్య మంచి సంబంధాలు వుండటం విభిన్న వ్యవస్థలు గల దేశాలు సహజీవనం కొనసాగించగలవనేకాక, అని ఒకదానిమంచి మరొకటి నేర్చుకోగలవనీ, వివిధమార్గాలలో ఒకదానికొకటి సహాయ సహకారాలు చేసుకోగలవని కూడా ఋజువుచేస్తుందన్నారు సహజీవనమనేది ఒక స్పష్టమైన ఊహామాత్రమే కాదనీ, అన్నిదేశాలమధ్యా సన్నిహిత, సమధిక, అవగాహన, స్నేహ, సహకారాలు సాధించేందుకు ఒక స్పష్టమైన ప్రయత్నమనీ అధ్యక్షుడు టిటో అన్నదానితో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నామన్నారు

అంతర్జాతీయ పరిస్థితి నేడు, ఇది వరకటంకేటే ఎక్కువ ఆశాజనకంగా వున్నదనీ, అది శుభసూచకమని కూడా అయన అన్నారు.

అధ్యక్షుని పాలనకు రాజ్యసభ ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

ఆపిమ్మట శ్రీ సురేంద్ర మహంతి ఆ అనంతరం డాక్టర్ పి సుబ్బరాయన్, శ్రీ హెచ్. పి పాత్రో, డాక్టర్ అన్నిభోజ్, ప్రభృతులు మాట్లాడారు శ్రీ విశ్వనాథదాస్, రాష్ట్రపతి ప్రఖ్యాపనాన్ని బలపరుస్తూ ఆంధ్ర దేశంలో అంతా కమ్యూనిస్టులను బలపరిచేస్తున్నారని, శ్రీ సుందరయ్య చెప్పే మాటల్లో నిజంవుంటే, ఆయన ఎన్నికలను చూచిగాని, రాష్ట్రపతి ప్రఖ్యాపనాన్ని చూచిగాని భయపడ వలసింది ఏమీలేదని, పైగా తమ పార్టివారు మెజారిటీ సంపాయించేందుకు ఇటి సదవకాశాన్ని కల్పించినందుకు సంతోషించవలసి వున్నదని అన్నారు పూర్వం ఎన్నికల్లో ఓటర్లు మధ్య నిషేధం కావాలని ఓటుచేశారు ప్రజలు ఈఅభిలాషనుకాదనవలసిన్లో కూర్చుండే సభికులు కొద్దిమంది తృణీకరించడం అభాగ్యం అన్నారు

శ్రీ బి సి ఘోష్ (పి ఎస్ పి) మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రంలో గవర్నరు ప్రతిపక్షాన్ని పిలిచి ప్రభుత్వం ఏర్పాటుచేస్తారా అని అడక్కపోవడం తప్పేనన్నారు అసలు ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుచేసినప్పుడే ఎన్నికలను జరిపి వుండవలసిందని, అట్లు జరపకపోవడంవల్ల ఇది అంతా జరిగిందని, అక్కడ కాంగ్రెస్ వారు అధికారంకోసం కాదనవలసిందని శ్రీ సుందరయ్య చేసిన ఆరోపణకు ప్రత్యుత్తరం ఇస్తూ, ఈ భూమిలో నూరాది మంది పాపిపంతే ఎడం దొరికితే ప్రభుత్వం పెట్టాలని మీరు కలలుగంటున్నారు అని ఎన్నడూ భయపడవు అన్నారు

డా॥ అన్నిభోజ్ తమ ఉపన్యాసంలో ఆంధ్ర ప్రతిపక్షాలవారు కల్లుగీతనుటకు సమర్థించి తమ మనుష్యుల లోవున్న అక్రమ వ్యవహారాన్ని సంతాయటపెట్టుకున్నారని రాష్ట్రపతి మహాత్మాగాంధీగారి ప్రియాసుచరులూ పికరని, అయన పరిపాలనా నీతి ఆంధ్రలో ప్రకటించడం ఉచితంగా వున్నదని అన్నారు

శ్రీ సుందరయ్య ప్రసంగం

కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ సుందరయ్య రాష్ట్రపతి ఈ ప్రఖ్యాపనాన్ని ప్రతిఘటించారు ఆంధ్రరాష్ట్రంలో లంచగొండితనం, రాజ్యాంగాన్ని భ్రష్టం చెయ్యడం, సుందరమల్లాయ పేపాలు చెయ్యడం అన్నలక్షణాలు ఎక్కడన్నావుంటే అవి అన్నీ కాంగ్రెసు వారిలో వున్నాయని, ఆ పనులు అక్కడ జరిగితే అందుకు కాంగ్రెసువారే బాధ్యులని అన్నారు ఈ కాంగ్రెసుపార్టీ చేయు అబద్ధాలలో రాష్ట్రంలో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసింది అప్పటి నుంచి ఈ 18 నెలలు అది అధికారం చెయ్యగల్గిందంటే, లోక్ సభలో డా॥ కట్టూగారు వివరించివున్న పద్ధతులను అనుసరించే నిల్వగల్గింది మీరు శ్రీ ప్రకాశంకు ముఖ్యమంత్రి పదవిని ఇచ్చారు దానితో పి ఎస్ పిని చీల్చారు. శ్రీ తిరుమలరెడ్డిని మంత్రిని చేశారు దానితో కే ఎల్ పిని బద్దలు చేశారు శాసనసభలో కొంతమంది స్వతంత్రులువున్నారు వారికి ఉద్యోగాలు ఎజమాపి కొనివేశారు ఈ వ్యవహారం అంతా ఇట్లా జరిగి వుండగా, లోక్ సభలో మాట్లాడుతూ డా॥ కట్టూ, కమ్యూనిస్టు ఈ పనులు చెయ్యడానికి అధికారంకోరుతున్నటు పేర్కొన్నారు నిజానికి ఆ పనులు కాంగ్రెసువారు ఆచరించివేశారు అన్నారు ఈ పనులు చేయడమే కాక, అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెసువారు ప్రాంతీయ దురభిమానాలను, కుల దురభిమానాలను, రాజధాని సమస్యను ఆధారంగా తీసుకొని రెచ్చగొట్టారని, హైకోర్టు స్థాపన, తిరుపతి విశ్వవిద్యాలయం ఏర్పాటు వంద కాళ్ల లోగూడా ఈ దురభిమానాన్ని ప్రోత్సహించారని చెప్పారు

ఆంధ్రరాష్ట్ర శాసనసభలో పార్టీల బలాబలాలను గూర్చి హోంమంత్రి ఇచ్చిన లెక్కలను వాటిని పట్టుకొని, హోంమంత్రిగారికి తోడిదేశాల్లో నే తప్ప, మాడికల్లో అభినివేశం వున్నట్లు కన్పించదని శ్రీ సుందరయ్య పేర్కొన్నారు లోక్ సభలో ఈ వ్యవహారాన్ని గురించి మాట్లాడినప్పుడు డా॥ కట్టూ తన వాదాన్ని పోషించే ఆంధ్రదాయకులు ప్రకటనలనే ఉటంకించారు తమగాని, తితిదులలోలికి పోలేదు ఆంధ్ర శాసనసభలో కమ్యూనిస్టులబలం 42 దాకా వుంది కమ్యూనిస్టు టిక్కట్టుమీద ఎన్నికఅయిన స్వతంత్రులు కొందరున్నారు వీరుగాక విశాఖపట్నం నుంచి వచ్చిన స్వతంత్రులు కొందరు నిమ్న జాతిసభ్యులు ఒకరు, తమ అండతో ఎన్నికఅయిన ప్రాంతీయ ఎం పి పి సభ్యులు కొందరు, మాకు బాహటగా నిలుస్తామన్నారు పి ఎస్, పి జాతుకుడు కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడితే, దాని గుణాగుణాలను బట్టి పరిశీలిస్తామని ప్రకటన చేశారు పోతే కే ఎల్ పి లోకి కుంది మమ్మల్ని బలపరుస్తామన్నారు ఈ బలాన్ని ఇట్లు చూచుకొని, ఆంధ్ర శాసనసభ ప్రతిపక్షనాయకుడు తాను రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తానని, ఏర్పాటుచేసి మూడురోజుల్లో శాసనసభ ముందు నిలబడతానని గవర్నరుకు తెలియజేశారు కాని గవర్నరుగారు పక్షపాతంతో ప్రవర్తించి, ఆ అవకాశాన్ని ప్రతిపక్షులకు లేకుండాచేశారు

ముద్యపాలనిషేధం విషయంలో డా॥ కట్టూగారు తమ వాగ్దానాలకు పడుసు పెట్టారు గాంధీ సిద్ధాంతాల పేరు చెప్పి పి ఎస్ పి వారికి విజ్ఞప్తిచేస్తున్నారు ఈ సందర్భంలో రామమూర్తి కమిటీ నివేదికాంశాలు యెట్లా వున్నాయో కొంచెం చిత్తిగించడం గూడా అవసరం వారు ఈ నిషేధం ప్రహసనం క్రింద తయారైందన్నారు దొంగకాపడం గృహపరిశ్రమ అయిందన్నారు అక్కడినుంచి చరిత్ర ప్రారంభమైంది ఆంధ్రరాష్ట్ర శాసనసభ వారు అధిక సంఖ్యాబలంతో ఆ నివేదికలోని సిఫార్సులను అమలుచేయవలసిందని ప్రభుత్వాన్ని ఆదేశించారు కాంగ్రెసు ప్రభుత్వం ఈ తీర్మానం వచ్చినప్పుడు "డివిజన్"గూడా కోరలేదు ఆ పథ వాయిదాపడ్డ తర్వాత ఉపముఖ్యమంత్రిగారు ప్రభుత్వం శాసనసభ ఈ నిర్ణయాన్ని అమలు పరచదని ఒక ప్రకటనచేశారు ఇట్లు ఒకసారి కాదు, ఐదుసార్లు, ఈ ప్రభుత్వ శాసనసభ నిర్ణయాలను ధిక్కరించింది ఈ ధిక్కరణను సహించడం అసాధ్యం అయిన కారణంచేత అదివ్యవస్థ తీర్మానం వచ్చింది శాసనసభ దాన్ని నెగ్గించింది.

ఆంధ్రదేశంలో ఒక్కకమ్యూనిస్టులే కాదు, కాంగ్రెసువారు గూడా ఈ మద్యనిషేధం వద్దన్నారు యెందుకు అన్నారుకో రామమూర్తి కమిటి దీన్ని "ప్రహసనం" అంది దొంగబట్టీలను పటిరపరిశ్రమలంది అందువల వద్దన్నారు ఈ విధంగా మూసే ఆంధ్రలో ఏర్పడ్డి ప్రతిష్టంభన రాజ్యాంగ ప్రతిష్టంభన కాదని తేలిపోతుంది ఇక ఈప్రతిష్టంభన ఎక్కడ వుందికో కాంగ్రెసుపార్టీలో వుంది ఈ ప్రతిష్టంభనతో అఖిలభారత కాంగ్రెస్ పార్టీని తినివేస్తున్నది దాన్ని మధ్యంచెయ్యడానికి ఈశాసనసభ కన్ను రద్దుచేశారు అధ్యక్షుని పరిపాలనాన్ని విధించారు

ఎన్నికలకు సంబంధించినంతవరకు అక్కడ అజ్ఞాయిషీ కాంగ్రెస్ ప్రభుత్వము వున్నదాకో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లుతోందాకో లేకపోతే కాంగ్రెసు గవర్నరు పరిపాలనకాసుతోందాకో అన్నది ప్రశ్న కాదు పీటిల్లో ఏదివున్నా ఒక్కటే, భేదం ఏమీలేదు ప్రకాశం మంత్రివర్గం అజ్ఞాయిషీప్రభుత్వాన్ని పర్గించి సమాచారంలోజాల్లోను తాను నియమించిన ఉన్నత రహస్యాలు ఖాళీ ఉద్యోగుల సంఖ్య, అభివృద్ధిఖాళీ ఉద్యోగులసంఖ్య అల్పమైనదైనట్లు, మరో 27 మంది డిప్యూటీ పంచాయత్ అధికారులను నియమించింది

ఇక మద్యనిషేధాన్ని బలపర్చడానికి మహాత్మాగాంధీ పేరునుగూడా బయటికిలాగారు అయితే ప్రకాశం ప్రభుత్వము బయటికిపోయేముందు నిషేధ పారా పర్మిట్లు కావాలంటే కాట్టరు పర్టిఫికెట్ అవసరమని ఉత్తర్వులు జారీచేసిపోయింది! ఇదిగూడా గాంధీగారి సిద్ధాంతమేనా? అని ప్రశ్నించి, శ్రీ సుందరయ్య హోంమంత్రి డా॥ కట్టూ వున్నదిక్కుతిరిగి, "వ్యావిరా! మీపప్పు ఉడకనప్పుడల్లా గాంధీ జపం చెయ్యడం మానివెయ్యండి అయన పేరును పప్పులో కాలు వేసినప్పుడల్లా బజారుకు ఎక్కించకండి" అని హెచ్చరించారు.

ఢిల్లీ - పెకింగ్ విమాన యానం

రాజ్యసభలో రవాణా ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 30 : ఇండియా చైనాల మధ్య విమానయానం నిర్వహణకు ఒక ఇండియా విమానసంస్థ పని చేసే విషయమై చైనా ప్రభుత్వం - సూత్రప్రాయంగా అంగీకరించిందనీ, బదే దీనిపై ఇరు ప్రభుత్వాలు ఒక ఒప్పందం కుదుర్చుకొనే పర్యంతం ఇది ఆచరణలోకి రాదనీ కేంద్రరవాణా ఉపమంత్రి రాజ్ బహదూర్ ఇవాళ రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానరూపేణా తెలియచేశారు

ఒప్పందం ఒకటి ఏర్పాటు చేసే నిమిత్తం ప్రయత్నాలు జరుగుతున్న మనికూడా ఆయన చెప్పారు పి టి ఐ

రాజ్యసభలో శ్రీ కృష్ణ కుమార్ జోషీ వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ డిప్యూటీ ఆర్థికమంత్రి శ్రీ ఎం సి షా కాశ్మీర్ రాబడిపన్ను, తితిదిపాలాళాఖలు అభివృద్ధిశాఖల్లో పూర్తిగావిలీనం చెయ్యబడినాయని, రెండు శాఖల్లోను రాబడిపన్ను ఆదాయం పాలు 1 కి 15 లక్షల రూపాయలుగాను, తితిదిపాలాళాఖవల్ల ఆదాయం 8 లక్షల 50 వేల రూపాయలుగాను వుంటుందని కేంద్రం అంచిస్తున్నదని చెప్పారు పోతే కాశ్మీర్‌తో చేసుకున్న ఏర్పాట్లప్రకారం రాబడిపన్ను ఆదాయంలో 100 కి 50 రూపాయలు ఆ సంస్థానానికి జమ చేస్తారు సమాలు అయినదాంట్లో 4% ఇస్తారు.

ప్రభుత్వోద్యోగుల పరువునష్టం

శిక్షాస్మృతిలో నిబంధనల సవరణకు ప్రభుత్వ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 30: ప్రభుత్వోద్యోగి పరువునష్టాన్ని గురించి, ఏ సామాన్య అధికారంవారో గాక, సాక్షాత్తూ ప్రభుత్వమే దండనీతి చర్యలను మంజూరు చేయవలసి వుంటుందని క్రిమినల్ ప్రొసీజరులోని (సవరణ) బిల్లుకు శ్రీ వెంకటరామన్ తెచ్చిన సవరణను అంగీకరించడానికి ప్రభుత్వం లోక్‌సభలో నేడు తన అభిప్రాయాన్ని తెలియజేసింది.

ఇదికాక, మరో రెండు సవరణలను గూడా అంగీకరించడానికి ప్రభుత్వం నేడు అభిప్రాయాన్ని ప్రకటించింది (1) ఏ వ్యక్తిపట్ల ఈ పరువు నష్టపుపని చేయబడిందో ఆవ్యక్తి ప్రాసిక్యూషన్ సాక్షిగా, కోర్టువారు అట్లా పనికిరాదంటే తప్ప, పరీక్షించాలి ఇది ఒక సవరణ (2) రెండో సవరణ ముద్దాయికి ఇచ్చే పరిహారానికి సంబంధించింది ముద్దాయిమీద తెచ్చిన ఆరోపణలు అబద్ధమైనవని, అల్పమైనవైనా, ఈ పరిహారం 1000 రూపాయలకు మించకూడదని ఈ సవరణ సూచిస్తున్నది ఇది రెండు గూడా శ్రీ ఆర్. వెంకటరామన్ తెచ్చిన సవరణలే.

అయితే విమర్శకులు ఈ సవరణలతో తృప్తిపడటంలేదు ఈ సవరణలను ఆమోదించినా, పెద్దమనుష్యుల తరగతి ఒకటి తయారౌతుందే వున్నదని న్యాయంయందుఅంతా సమానమేఅన్న ప్రధాన సూత్రాన్ని ఈ సవరణలు తృప్తిపరచలేక పోతున్నాయని వీరు అంటున్నారు.

మరొక సవరణకు ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 30: మంత్రులు ప్రభుత్వోద్యోగులు పరువునష్టం వ్యవహారాన్ని సరించిన కొత్త పద్ధతిని పత్రికల్లోపడ్డ వాటిపటనున్న మర్యాదకరమైన వార్తాపట్లనున్ను మాత్రమే అనుసరింప జేస్తామని నేడు లోక్ సభలో హోంమంత్రి డా॥ కట్టూ హామీఇస్తూ అంగీకరించి, అందుకు ప్రభుత్వం ఆమోదాన్ని ప్రకటించారు

ఈ ఆమోదించడం యెక్క అర్థం ఇది పత్రికలోవన్నా మంత్రులను గురించి, ప్రభుత్వోద్యోగులను గురించి పరువునష్టం వ్రాతలు పడితే, పబ్లిక్ ప్రాసిక్యూటరే కంప్లయింటు తయారేస్తారు జోటిమాటలవల్లవ

హైద్రాబాదు పారిశ్రామిక కార్మిక గృహాలు

ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి రాక

హైద్రాబాదు, నవంబరు 28 కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి మంత్రి శ్రీ వర్దార్ స్వరణ్ సింగ్ యిక్కడకు డిసెంబరు 8 వ తేదీన వస్తారు యిక్కడి బిర్కాంపల్లిలో పారిశ్రామిక కార్మిక గృహాలను ప్రారంభిస్తారు ఈ గృహాలు ప్రభుత్వ పారిశ్రామిక కార్మిక గృహ నిర్మాణ స్కీము క్రింద నిర్మించబడ్డ గృహాలే. జాంబడికు బయలుదేరి వెళ్లి, అక్కడనున్న సుప్రసిద్ధ నీటిపారుదల పథకాన్ని సందర్శిస్తారు 8 వ తేదీకి హైద్రాబాదుకు వచ్చి, ఆ రోజునే ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

ఆంధ్రగవర్నరు హైద్రాబాదుకు రాక

హైద్రాబాదు, నవంబరు 28 గవర్నరు శ్రీ చందూలాల్ త్రివేదీ డిసెంబరు 8 వ తేదీ ఉదయానికి కర్నూలునుంచి ఇక్కడకువచ్చి, కొద్ది సేపు ఉండి విమానంమీద ఢిల్లీకి బయలు దేరుతారు. ప్రస్తుత కార్యక్రమం ప్రకారం డిసెంబరు 8 వ తేదీకి తిరిగి వస్తారు

బెంగుళూరులో సారస్వతసభ

శ్రీ కాటూరి వెంకటేశ్వర రావుగారి ప్రసంగం

బెంగుళూరు, నవంబరు 26: స్థానిక ఆంధ్ర సారస్వతవిజ్ఞాన సంఘంవారి అధ్వర్యాన గత ఆదివారంనాడు సారస్వతసభ జరిగింది విద్వాన్ శ్రీ కె వి శ్రీ కంఠశాస్త్రిగారు అధ్యక్షత వహించారు. శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు గారు సభలో ప్రసంగించారు

సంఘాధ్యక్షుడు శ్రీ పి జి రామచంద్రప్రసాద్, శ్రీ వెంకటేశ్వరరావు గారిని పరిచయంచేశారు శ్రీ వెంకటేశ్వరరావుగారు తమ ప్రసంగంలో భారత రామాయణ ఇతిహాసములు మానవజీవితానికి, విజ్ఞానానికి ఏవిధంగా ఉపకరిస్తున్నదీ వివరించారు. వీటిపై అధునికులు విస్తృత పరిశోధనలను ఉందవలసుకు అయిన విధానం తెలుపుతూ ఈవాటి ప్రజలను పెంపొందించాలని కూడ్వలు వాటిని వ్రాయలేదని దృష్టాంతపూర్వకంగా వివరించారు ప్రసంగసభాన శ్రీ వెంకటేశ్వరరావుగారు, సింగరి సూరన్న గారి కళాత్మకోద్దేశ కృతివైశిష్ట్యాన్ని విశదీకరించారు

కేంద్రకళాశాల ప్రధానాంధ్రోపన్యాసకులు శ్రీ విశ్వనాథశాస్త్రి, పోర్టు ఉన్నతపాఠశాల ఆంధ్రోపాధ్యాయులు విద్వాన్ శ్రీ యస్ రాజుపన్తు, పురపాలకోన్నత పాఠశాల ఆంధ్రోపాధ్యాయులు శిరోమణి విద్వాన్ శ్రీ యస్ వేణుగోపాలస్వామిగారలు పాల్గొనగా సభ జరిగినది

'త్రివేణి' పత్రిక సహాయసంపాదకులు, ప్రకాశకులు విచ్చేసి సంఘ కార్యకలాపాలను ప్రశంసించారు.

శ్రీ యస్ కె నారాయణగారి వందనాలతో సభముగిసింది

భద్రావతిలో విచిత్ర సంఘటన

డబ్బుతో కోతి చెలగాట

బెంగుళూరు, నవంబరు 28 భద్రావతిలో ఒకకోతి డబ్బుతో చెలగాట ఆడటం ప్రజలను ఆకర్షించిందని స్థానిక దినపత్రిక ఒకవార్తను ప్రచురించింది

బియ్యం అమ్ముతున్న ఒకస్త్రీ వద్దనున్న ఒకపంచిని ఒక కోతి ఎత్తుకు ఇంటికప్పుమీదకు పోంది ఈపంచిలో మొత్తం 780 రూపాయల నోట్లు కాగితాలు ఉన్నాయి అనంటికప్పుమీదనుంచి, ఆకోతి క్రిందఉన్న జనం మీదకు గుప్పెడు, గుప్పెడు డబ్బు విదిజల్లటం ప్రారంభించింది

మొత్తం 700 రూపాయలు పక్కింది మిగతా కాగితాలను తన ఒడిలో భద్రంగా దాచుకుని చూస్తూ కుయిందింది పి టి ఐ

నారసింహ లేహ్యము

బంగారు చేర్చబడినది. మేహము నిశ్శాకత నిస్సత్తువ శుక్ల వస్థిమము మహరించి బలము కాంతిని వీర్యవృద్ధిని గలిగించు సర్వప్రసాదము 20 తూ డబ్బీ రు. 3.4 0 పోస్టేజ 15 అ పి పి పి కి కంపెనీ "ఆయుర్వేద సమాజం" పెరిదేవి వెల్లూరు జిల్లా

స్థాపితము: 1920 A.D.
రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డ్)
సర్వవిధ సర్వరోగ నివారణులు
మరియు
శుద్ధ కాల్షియం గ్యాలక్టేట్ ఫాస్ఫేట్
తయారు చేసికము
రెడ్డి అండ్ కో., గోపాలపురం
డాక్టరు కాలనీ (రిజి)కలదు

దేశీయ ఇంజన్ల నిర్మాణ ఖర్చు

లోక్ సభలో ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 29 దేశీయ రైల్వే ఇంజన్ల నిర్మాణ ఖర్చు 5 82 లక్షల రూపాయలని రైల్వే డిప్యూటీ మంత్రి శ్రీ అలగేసన్ ఈవేళ లోక్ సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు చిత్తరంజన్ ఫాక్టరీ పెట్టబడి ఖర్చు పై వడ్డీ యిందులో చేరలేదు

ఇటీవల విజయవాడలో అర్ధరిచ్చివఇటీరకపు యింజన్ నిర్మాణ ఖర్చు అందవా 5 25 లక్షల నుండి 5 50 లక్షలకు పెరుగుతున్నదని ఆయన తెలిపారు.

కొలంబో ప్రణాళిక క్రమం పరించి కెనడానుండి భారతదేశానికి 120 ఇంజన్లు అందవలసివున్నదనీ, ఈసహాయము లో 100 కి 10 శాతంలు గ్రాంటని అలగేసన్ తెలిపారు

భారతదేశానికి విదేశాల సహాయం

అమెరికా మున్నగు దేశాలు ఇచ్చిన ఋణాలతో ఏడేళ్లలోపైనా పరిశ్రమ భారతదేశం సామగ్రి కొనవచ్చునని అర్థిక శాఖ డిప్యూటీ మంత్రి ప్రకటించారు

శ్రీమధుర్ ప్రశ్నలకు సమాధానమిస్తూ 1954-55 లో యితర దేశాలు భారతదేశానికి అనుమతించిన సహాయమునుగూర్చిఆయన ఈక్రింది లెక్కలు తెలియజేశారు

(1) ఆస్ట్రేలియా: ఒక వేయి మీటర్ గేజ్ వాగన్లు వీటి ధర యింకా తెలియదు

(2) కెనడా 60 ఇంజన్లకు గ్రాము విద్యుచ్ఛక్తి పరిఫరా కార్యక్రమాలకు చిన్న థర్మల్ పెట్టకుగాను 135 లక్షల డాలర్లు

(3) అమెరికా గోధుమలు, పత్తి మున్నగు మిగులు వ్యవసాయవస్తువులకు ఇనుము, ఉక్కు, వాగన్లు డి డి టి లకు గాను 2 50,000 డాలర్లు కేటాయింపు 605 ల డాలర్ల కేటాయింపు

(4) న్యూజిలాండు దుగ్ధ పరిశ్రమాభివృద్ధి స్కీములకు గాను వ్యవసాయంలో పంపే వస్తువులను భారతదేశ ప్రార్థనపై చేర్చారా లేక అమెరికన్ వాణిజ్యవర్గాల కోర్కెపై చేర్చారో అని శ్రీ భూపేష్ గుప్తా అడిగారు అమెరికా నిరతిమైన ఉద్దేశాలకుగాను మొత్తాలు కేటాయించిందనీ, ఆ ఉద్దేశాలేవో జాబితాలో ఉన్నవని డిప్యూటీ మంత్రి సమాధానమిచ్చారు.

విదేశాలకు బియ్యం ఎగుమతి

ప్రస్తుతం ఇండియా 2 లక్ష 8 లక్షల టన్నుల బియ్యం విదేశాలకు ఎగుమతి చేసే స్థితిలో కలదని వచ్చేసంవత్సరం కొంత ఎగుమతి చేయగలమని ఆశిస్తున్నామని ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప నేడు లోక్ సభలో శ్రీమతి తారకేశ్వరినిస్లాకు తెలియజేశారు కొనుగోలుచేసే దేశాలు యిదివరకే కంట్రాక్టులు చేసుకొనివున్నవనీ, భారతదేశం మార్కెట్లో ప్రవేశించడం కొంచెం ఆలస్యమైందనీ తెలియజేశారు

ఇటీవల చెన్నాతో జరిగిన వాణిజ్య సంప్రదాయం ప్రకారం బియ్యంతో సహా కొన్ని సరుకుల ఎగుమతి దిగుమతులకు అవకాశం కల్పించబడింది (ఉభయ దేశాల చటాలకు లోబడి) చైనాకు ప్రత్యేకరకానికి చెందిన బియ్యం ఎగుమతి చేయాలన్న మరుక ఏమీలేదు అయినా టిబెట్టుకు 4500 టన్నుల బియ్యాన్ని టన్ 0-15-0 వంతున పరిఫరా చేయడానికి అంగీకరించామని కూడా శ్రీ కృష్ణప్ప వివరించారు.

రెండోపంట తృప్తికరంగా వుండగలదని శ్రీ పంజాబ్ రావ్ దేశ్ముఖ్ ఆశాభావం ప్రకటించారు ఆహార ధాన్యాల ధరలు నిలకడగా ఉన్నవని అంతగా తగ్గడం, హెచ్చడం జరక్కపోవచ్చునీకూడ చెప్పారు పి టి ఐ

వేరుసెనగ నూనె ఎగుమతి

న్యూఢిల్లీ, నవంబరు 28 ధరలను సమస్థితికి తీసుకువచ్చే నిమిత్తంగాను, వేరుసెనగ నూనె అధికం ఎగుమతులకు నేడు భారత ప్రభుత్వం అనుమతించింది ఈ ఎగుమతులు ఇల్లు 1955 మార్చి 31 దాకా సాగవచ్చు

1955 మార్చిలోపలనుంచి 15 వేల టన్నుల ఆముదం నూనెను విదేశాలకు ఎగుమతికి గాను విడుదల చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది

కలకత్తా సమీపంలో భూకంపం

కలకత్తా, నవంబరు 28 గత రాత్రి కలకత్తాలో కలిగిన భూకంపము యొక్క మూల స్థానము నగరమునకు 40 మైళ్లలోపు దూరంలో వుందిందని షిలాంగ్ భూకంప పరిశోధనాలయ అధికారి రీత్యా ప్రకటించింది భూకంపముయొక్క మూలస్థానము కలకత్తా నగరానికి యింతదగ్గరగా రావ్వడం లేదు కంపం ఒక్క సెకండు మాత్రమే జరిగింది ఆస్తికి నష్టంకలిగినట్లు యింతమటుకు తెలియలేదు ఈ భూకంపముయొక్క స్వరూప స్వభావములను బట్టిచూస్తే దాని మూలస్థానంలో కంపం చాలా తీవ్రమైనదిగా వున్నట్లు కనిపిస్తున్నదని అలిపూరు వాతావరణ పరిశోధనాలయంవారు ప్రకటించారు ఈ భూకంపముయొక్క మూలస్థానం కలకత్తాకు 800 మైళ్లు దూరంలో వున్నదని వీరు అంటున్నారు మూలస్థానంలో కంపం స్వల్పమైనదని షిలాంగ్ భూకంప పరిశోధనాలయంవారు ప్రకటించారు.

హైద్రాబాద్ స్థానిక శాఖా ఇంజనీర్లు

రెండురోజులు సమావేశమై అనేకవిషయాలపై చేసిన నిర్ణయాలు

హైద్రాబాద్, నవంబరు 26 స్థానికపరిపాలన ఇంజనీరింగు సర్వీసుల పాలనను పొందుపరచుటానికి, పనుల నిర్వహణలో సమర్థతాస్థాయిని పెంచటానికి స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ గోపాలరావ్ ఎక్బోటే అధ్యక్షతన జరిగిన స్థానిక పరిపాలనాశాఖ ఇంజనీర్ల మహాసభ నిర్ణయాలను చేసింది వివిధ ఉపసంఘాలు పంపిన ప్రతిపాదనలను చర్చించి, ఆమోదించారు

ఈ మహాసభ ఇక్కడ 23, 24 తేదీలలో జరిగింది

పట్టణ మంచినీటిపథకాలు, మురుగునీటి పారుదల సౌకర్యాలు ఇంతివరకూ 23 పట్టణాలకు కలిగించబడ్డాయి రాబోయే పథకాలలో ఈ సౌకర్యాలు కనీసం 140 పట్టణాలకు కలిగించటం అవసరం 10 కోట్ల రూపాయలు దాదాపు ఖర్చయే ఒక కార్యక్రమాన్ని మహాసభ ఆమోదించింది ఏటా ఒకకోటి రూపాయలు కేటాయించాలన్నారు అందుకు అవసరమైన నిర్మాణ, పర్యవేక్షణ, పబ్లిసిటీలను ఏర్పాటు చేయాలన్నారు

మంచినీటిపథకాలు, డ్రైయినేజీ సౌకర్యాలు ఏర్పాటైన పట్టణాలలో ఎక్కువలంలో విద్యుచ్ఛక్తి పరిఫరా స్కీములను ప్రారంభించవలసిన అవసరాన్ని ప్రభుత్వం ఆలోచించాలని సూచించారు నీటిపన్నులు, పనుల్లతో పంపింగు, ఫిల్టరేషన్ యంత్రాలు నిర్వహించటంవంటి అంశాలలో తీసుకోవలసిన ఉచితదర్శనను సూచించారు

గ్రామీణ మంచినీటిపథకాలు విషయంకూడా చర్చించారు స్థూతులు త్రివ్వేళాఖవారు ఇంతవరకూ రాష్ట్రంలోని 8 వేల గ్రామాలలో 7 వేల గ్రామాలకు నీటి సౌకర్యాలను పూర్తిచేశారు నీటినుంచి రోగాలు రాకుండా రక్షితమంచినీటిసరఫరా ప్రతి గ్రామంలో ఏర్పాటుకు 24 వేల నూతులు నిర్మించవలసి ఉంది ఈ కార్యక్రమాన్ని పూర్తిచేయటానికి పదికోట్లు దాదాపు ఖర్చు కావలదనీ, ఏటా 60 లక్షల రూపాయలకు తక్కువ కాకుండా కావాలనీ, బడ్జెట్టులో కనీసం 20 లక్షలరూపాయలను ప్రభుత్వం కేటాయించాలనీ కోరారు మిగతా మొత్తం జిల్లాబోర్డులనుంచి, విరాళాలద్వారా పొందటానికి ప్రయత్నించవచ్చన్నారు

గృహాల కొరతవిషయంలో ఉపసంఘం హైద్రాబాద్, సికింద్రాబాద్ నగరాలలో, తదితర పట్టణాలలో దాదాపు 50 వేల ఇండ్లు నిర్మించవలసిఉన్నదనీ, గ్రామీణ ప్రాంతాలలో 2 లక్షలదాకా నిర్మించవలసి ఉన్నదని సూచించారు హైద్రాబాద్ నగరంలో దాదాపు 5500 గృహాలు నిర్మించబడి, తక్కువ అద్దాయం వచ్చేవారికి కేటాయించారు ప్రస్తుతం, 5 వేల దరఖాస్తులు అమలులో ఉన్నాయి రెండేళ్లుగా కొత్త దరఖాస్తుల స్వీకరణ ఆపు చేయబడింది గృహనిర్మాణానికి ఏటా కనీసం 50 లక్షల రూపాయలు కేటాయించవలసి ఉంది గ్రామాలలో నిపుణుల ఆజ్ఞా యిస్తీకింద గ్రామస్థులు తమంతట తామే గృహాలు నిర్మించుకోటానికి ప్రోత్సహించాలని భావించారు

స్థానికాభివృద్ధి కార్యక్రమాలు, జాతీయదినాల సంబంధాలపనుల విషయంలో సమర్థతతో కార్యక్రమాలు నిర్వహించటానికి వీలుగా జాబితాలో కార్యక్రమాలు ఖరారు చేయబడాలనీ, రోడ్కరూపంలో ఇచ్చే విరాళాల వసూలుకు రెవిన్యూ అధికారులే బాధ్యత వహించాలనీ ఉపసంఘం సూచనలు చేసింది

ప్రస్తుత స్థానిక పరిపాలనాశాఖా పనులలో, పరిపాలనా విషయాలలో గల లోపాలను సవరించటానికి గాను, 1947 లో తయారు చేయబడిన ముపాయిదా నిబంధనలను అవసరమార్పులతో అరులు జరపాలని ఉపసంఘం అధ్యర్థించింది ఇంజనీర్ల నిత్యనైమిత్తిక వ్యవహారాలకు సంబంధించిన మరికొన్ని సూచనలు చేయబడ్డాయి

(స్వ వి)

చైనాకు బర్మా ప్రధాని ప్రయాణం

రంగూన్, నవంబరు 29: బర్మా ప్రధాని ఊను చైనాలో పర్యటనార్థం పెకింగు ఆహ్వానాన్ని పురస్కరించుకొని నేడు బయలుదేరి వెళ్లారు ఈయన అచ్చట 15 రోజులుంటారు

ప్రధాని ఊతో పాటు ఆయనభార్య, కొంతమంది బర్మాప్రభుత్వ ఉద్యోగులు పోతున్నారు

చైనాను తిరిగివచ్చే సందర్భంలో ఆయన కంబోడియాలో రెండురోజులు ఆగుతారు

మద్రాసు గవర్నరు

మద్రాసు, నవంబరు 30 మద్రాసు గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు డిసెంబరు 4 నుంచి 12 వరకు లక్షద్వీపాలు అమినీదీవులను చూస్తారు 18 వ తేదీకి మద్రాసు తిరిగి వస్తారు.

ఎగుమతి వ్యాపారంలో ప్రభుత్వం ప్రవేశించడమనేది లేదు

కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ కృష్ణమాచారిగారి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 28 ఇండియా ప్రభుత్వం తానై దేశం ఎగుమతి వ్యాపారంలో ప్రవేశించదనీ, ఈ వ్యాపారం ఇప్పుడు ఎట్లా జరుగుతున్నదో, ఇ ముందుగూడా అట్లాగే జరుగుతుందిగాబట్టి దాన్ని గురించి ఎవరుగాని ఎట్టి భయాన్ని గాని పెట్టుకోనవసరం లేదని కేంద్రవాణిజ్య పరిశ్రమలమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు ఎగుమతి వ్యాపారం సలహా సంఘం అర్ధవార్షిక సమావేశంలో మాట్లాడుతూ అన్నారు,

ఎగుమతి వ్యాపారంలో అయితే, కొన్ని కొన్ని సందర్భాలలో ప్రభుత్వం తానై ఈ వ్యాపారంలో దిగవలసి వస్తున్నది ఎగుమతి వ్యాపారంలో అట్లా చేయవలసిన అవసరం కన్పించదు, అందువల్ల మామూలు పద్ధతులను అనుసరించే ఎగుమతి బజార్లను విస్తృతం చేసుకోవడం యోగ్యంగా కన్పిస్తుంది అనిగూడా ఆయన వివరించారు

ఈ సందర్భంలో శ్రీ కృష్ణమాచారి నూనెగింజల ఎగుమతి కొటాలను హెచ్చించడానికి ప్రభుత్వం చేసుకున్న నిశ్చయాన్ని గూర్చి గూడా ఒక ప్రకటన చేశారు ఇప్పటినుంచి 1955 మార్చివరకు ఈ పద్ధతిని అనుసరిస్తాం అప్పుడు తిరిగి ఈ పరిస్థితిని గూర్చి పునః ఆలోచనలు చేసుకోవచ్చు అన్నారు

బ్రిటన్ నుంచి దిగుమతి అవుతున్న పత్రాలమీద ఇక్కడి పన్నులు వేస్తుంటే అక్కడి వర్తకులు చేస్తున్న ఫిర్యాదులను గురించి ఈ సభలో వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ హెచ్ వి ఆర్ అయ్యంగారు కొన్నిమాటలు చెప్పారు ఈ ఫిర్యాదులను గూర్చి ఆలోచించి ప్రభుత్వంవారు ముందు "కోటాలపద్ధతిని ఎత్తివేశారు ఇంతకంటే ఇంకా ఏమన్నా చెయ్యవలసివుండటం అంటే దిగుమతి సుంకాలను తగ్గించవలసి వుంటుంది ఆ పరిస్థితిని గూర్చి అవసరమైతే తిగిన అదనపు చర్చివస్తుంది అలోచిస్తామని అన్నారు

ఈ సలహా సంఘం చేసే ఉదయం డిప్యూటీ వాణిజ్యమంత్రి శ్రీ నిత్యానంద కానుంగో అధ్యక్షతన సమావేశం అయింది ఈసందర్భంలో మాట్లాడుతు శ్రీ కానుంగో ఈసంవత్సరం జూన్ నెల ఆది మనఎగుమతులు ఏ విధంగా వృద్ధిఅవుతూ వచ్చింది వివరించారు ఎగుమతి వ్యాపారంవల్ల వస్తున్న ఆర్జనను ఇంకా వర్తకులు పెంపు చేసుకోవలసివున్న అవసరాన్ని గూర్చి గూడా ఆయన వారికి విజ్ఞప్తి చేశారు

సభ కొంతసేపు జరిగిన తర్వాత కృష్ణమాచారివచ్చి అధ్యక్షస్థానాన్ని స్వీకరించారు అంతలో ఒక విలేకరి "ఏమండీ! మీరు రాజీనామా ఇచ్చారటగదా?" అని ప్రశ్నించగా, ఆయన వవ్వుతూ ఇక్కడ ఈసంఘ సమావేశంలో రాజీనామా ఇచ్చివచ్చిన మనిషిలాగా కన్పిస్తున్నానా" అని మేలం ఆడారు

ఈసమావేశంలో ఈసలహా సంఘం వారు జరిగిన అరుసెలలుగా జరిగిన దేశం ఎగుమతి వ్యాపారాన్ని గురించి సవిమర్శకంగా చర్చ చేశారు వస్త్రాల ఎగుమతులను గురించి శ్రీ శాంతిలాల్ మంగళదాస్, శ్రీ ఎన్ ఎన్ వాడియా ప్రభృతి అనేకమంది మాట్లాడారు వీరంతా మతికవస్త్రంమీద ఎగుమతి పన్నును రద్దుచేయడం యోగ్యం అని, అట్లు చేస్తే వస్త్రం ఎగుమతులకు ప్రోత్సాహం కల్గుతుందని సూచించారు వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ అయ్యంగారు ప్రభుత్వం వారి విధానాన్ని వివరిస్తూ క్రమంగా ఈ పన్నులను తగ్గించడమే ప్రభుత్వ ఆశయం అని, ఇప్పుడు ఇక ఈ బట్టల ఎగుమతిని గురించివున్న పన్నుల్లో మిగిలివున్నది ఈ మతిక వస్త్రాలమీద పన్ను మాత్రమేనని, దీన్నిగూడా తీసివేస్తే వచ్చే సంవత్సరంలో ఇక ఈ సంఘం కలుసుకుని చర్చించవలసిందేమీ వుండదని, ప్రభుత్వం ఈపన్నుల వ్యవహారాన్ని గురించి జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని, అదను వచ్చినప్పుడు తగినపని చేస్తుందని వివరించారు

బట్టలవ్యాపారంపుసంబంధించిన ఎగుమతులప్రోత్సాహానికి ఒకసంఘంవున్నట్లు మరికొన్ని వస్తువుల వ్యాపారాన్ని గురించిగూడా అట్టి సంఘాలను ఏర్పాటు చెయ్యడం అవసరమని శ్రీ శాంతిలాల్ మంగళదాసుగారు, దేశం ఎగుమతి వ్యాపారాన్ని సమస్థితికి తీసుకు రావాలని, సూలుసుగూడా ఎగుమతి చెయ్యవిధ్వాలని శ్రీ సెనిల్లివాడియాయన్నారు కోరారు ఇప్పుడు మతికవస్త్రంమీద ఎగుమతిపన్నును తొలగించడం మంచిది కాదని శ్రీ డబ్ల్యు ఏ జాకెప్ అన్నారు ఎగుమతి పన్నుల విధింపు చెల్లింపులపద్ధతిలో ప్రాదుర్భవిస్తున్న కష్టనిష్ఠురాలను గురించి శ్రీ ఎన్ ఎన్ కారా, సెనిలివాడియాలు మాట్లాడారు శ్రీ కారాగూడా మతికబట్టను విదేశీవిఫణులకు ఎక్కువివ్వడం తగదని సలహా ఇచ్చారు

ఈ చర్చకు సమాధానం ఇస్తూ వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ హెచ్ ఆర్ వి అయ్యంగారు సూలు ఎగుమతులను గూర్చిన సూచనలను గురించి ముఖ్యంగా ప్రసంగించారు కొంత భాగం సూలు ఎగుమతులకు సడలింపులనిందని పత్రికలు జపాను ఇప్పుడు కొనపరిశ్రమలను ప్రారంభించడం గమనించదగ్గ విషయం అమెరికాకు వారు దగ్గరగా వుండటం పాంతరిక విషయాలలో వారికివున్న నైపుణ్యాం, ఇవన్నీ అమెరికా వారి పట్ల ఆదరంతో వ్యవహరిస్తుందన్న విషయాన్నిగూడా ఈ సందర్భంలో మనం విస్మరించకూడదు వీటన్నింటికి తట్టుకుంటూ మనం నిలబడవలసి వుంది అట్లు నిలబడగలమనే ధైర్యం కూడ వుంది అని ఆయన అన్నారు

పుగాకు వ్యాపారాన్ని గురించి శ్రీ టి టి రంగాచారి మాట్లాడారు ఈ వ్యాపారం అభివృద్ధికి గాను పనిచెయ్యడానికి విదేశాలకు పంపిస్తున్న ఉద్యోగస్థులకు భత్యాలు బాగా ఇవ్వాలని, అప్పుడు వారు బాగా తిరిగి, బాగా పని చెయ్యగల్గుతారని ఆయన అన్నారు పుగాకు ఎగుమతి సంఘాన్ని పునరుద్ధరించి నప్పుడు దాన్ని గుంటూరులో గాని, రాజమండ్రిలో గాని పెట్టాలని, విదేశాలకు ఎగుమతి అయ్యే పుగాకు ఈ రెండు ప్రాంతాల్లోనే ఉత్పత్తి అవుతూ వున్నందువల్ల ఆ పనిని అట్లాగే చేయవలసివున్నదని, ఇందుకు డిబ్బు యేమన్నా కొరవగావుంటే ఎగుమతి అవుతున్న పుగాకుమీద పాము 1 కి 0 0 1 చొప్పున పెన్సు విధించవచ్చునని సూచించారు శ్రీ ఎస్ యల్ కారా బీడీ పుగాకును గురించి మాట్లాడుతూ పర్షియన్ సింధుశాఖకు పోకపోవడం పోతున్న ఇట్టి పొగాకుమీద విధిస్తున్న పన్నులు ఎగుమతి వ్యాపారాన్ని బాధిస్తున్నాయని అన్నారు కోటాలు లేవందువల్ల ఎన్నో శాఖలు బొంబాయి కేరళలో నిలబడివుండటాన్ని గమనించి, ఈ పద్ధతి పంస్కరించడం యోగ్యం అని సూచించారు వాణిజ్యమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి వీరికి సమాధానంఇస్తూ ఈ కోటాల విషయమై ప్రభుత్వం వెంటనే వ్యతిరేకించుటం దని చెప్పారు పుగాకు ఎగుమతుల విషయంలో విదేశాలకు పోతున్న ఉద్యోగుల భత్యాల పెంపకాన్ని గురించి శ్రీ రంగాచారిమాట్లాడినందుకు శ్రీమంత్రి గారు పన్నో కారు చర్యలకు పూనుకోవాలని సూచించారు ధరలను అదుపులో వుంచేందుకు చట్టవిహిత సంఘాన్ని ఒకదాన్ని ఏర్పాటుచెయ్యాలని గూడా సూచించారు వాణిజ్యమంత్రి శ్రీ కృష్ణమాచారి శ్రీ షహీద్ అలీ తమలు బాగా వున్నాయని, షహీద్ గారు తమ పోదరదర్మ వ్యాపారులకు ప్రభుత్వం లక్ష్యాలనుగూర్చి వివరించిచెప్పి, ప్రభుత్వంగారికి సహాయం చెయ్యడానికి వున్నదని, అవసరం వ్యాపార విషయాలలో కల్పించుకోదని నచ్చచెప్పాలని కోరారు చర్మాలఎగుమతులను వృద్ధిచెయ్యడానికి ఇతర దేశాలలో ప్రచారం చేసేందుకు అవసరమైతే ఒకరిద్దరు ఉద్యోగులను పంపించడానికి తమకే అభ్యంతరం లేదని చెప్పారు

ఖనిజాలను గురించి విదేశాలలో ప్రచారం చెయ్యడానికి రాయబార వర్గాలను పంపాలని శ్రీ శామభాయ్ పాయన్నూ, గనులను త్రివ్వేందుకు లైసెన్సులు ఇవ్వడం లో ఆలస్యం చెయ్యడం పనికిరాదని శ్రీ రంగాచారి యన్నూ, ఉన్నిమీద ఎగుమతిపన్ను అవసరమని శ్రీ కె పి పాయన్నూ జీడిపప్పుకు మధ్య బిరోపాలో వ్యాపారాన్ని సమకూర్చవలసివున్న అవసరాన్ని గూర్చి శ్రీ పి జి పర్గీజా న్నూ సూచించారు

శ్రీ కృష్ణమాచారి ఈ మూడవ సలను గురించి మాటాడుతూ ప్రభుత్వం అన్ని విషయాలను గురించిన్నీ తాను చేయగల్గినదంతా చేస్తుందనిహామీ ఇచ్చారు గనుల త్రివ్వకానికి లైసెన్సులు ఇవ్వడంలో ఆలస్యం అవుతున్నమాట నిజమేనని, అయితే ఈ విషయంలో కొన్నికొన్ని రాష్ట్రప్రభుత్వాలవైఖరులనుగూడా గమనించి వ్యవహరించవలసివుండటం ఇందుకు కొంతకారణం అని అన్నారు జీడిపప్పు ఎగుమతులను ప్రోత్సాహం చెయ్యడానికి ఏర్పడ సంఘం ఖర్చులను పగం ఆపరిశ్రమలో ఉన్నవారు భరిస్తారంటే, తక్కిన పగం ప్రభుత్వంభరించడానికి సిద్ధంగా వున్నదని చెప్పారు అంతేగాక కోటాల నిర్ణయంవిషయంలోగూడా ప్రభుత్వం ఉదారంగా వుంటున్నదని, ముందుగూడా అట్లాగే ఉంటుందని హామీ ఇచ్చారు

మాంగెనీజులమార్కెట్టువిషయాన్నాహం చెందవలసినది ఎంతమాత్రం లేదని, ఈ వ్యాపారాన్ని పెంచడానికి ప్రభుత్వం అన్ని మార్గాలను అవలంబిస్తుందని శ్రీ కృష్ణమాచారి వెల్లడిచేశారు వేరుసెనగ ఎగుమతులనుగురించి 10 వేల టన్నుల ఎగుమతికోటాను ప్రకటించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని, ముఖ్యంగా కెనడాకు ఈ పనుకు పోయేట్లు చూస్తుందని చెప్పారు

శ్రీ సిద్ధి సుందర్నం మాట్లాడుతూ, ఈ ఏడు ఆంధ్రదేశంలో వేరుసెనగ పంట క్రింద నేల ఎక్కువలయినా పంట బాగా పండలేదని, అయినా నిరుటిపంట చాలా మిగిలివుంది గనుక, డాలర్ విదేశీదేశాలకు ఈ పనుకు బాగా ఎక్కువగా ప్రభుత్వం తన ఎగుమతి విధానాన్ని పంస్కరించుకోవాలని విజ్ఞప్తిచేశారు ఎగుమతికోటాలలో గామగలవారికిగూడా స్థానం ఇవ్వాలని సూచించారు

తమిళంలో ఏకాంకికల పోటీ

మదరాసు, నవంబరు 27: హిందూ గుడ్ టెంప్లార్సులీగు వజ్రోత్సవ పూర్తి ఉత్సవం పందర్భంగా పైపమితివారు, తెలుగు తమిళములలో ఏకాంక నాటికలపోటీ 1954 డిశంబరు ఆఖరు వారములో జరుపనెంచియున్నారు అమెచూరు నటులుగల కాలేజీల నాటక సంఘాలు, ఇతర అమెచూరు నాటక సంఘాల పోటీ చేయవచ్చును.

పైపోటీలో పాల్గొనదలచే అమెచూరుసంఘాలు తమ దరఖాస్తులను హిందూ గుడ్ టెంప్లార్సులీగునాటకాల కార్యదర్శికి కెం 35 ఆదియప్ప వాయక్ వీధి విలాసానికి అందజేయాలి

గోధుమ రవాణా విక్రయ మండలాల్లో కొద్ది సవరణ

మదరాసు, నవంబరు 27 1954 సెప్టెంబరులో భారతప్రభుత్వమువారు కొచ్చిన్, తిరువాంకూరు కొచ్చిన్, మదరాసు, ఆంధ్ర, బొంబై, (బొంబైనగరం మినహా) మధ్యప్రదేశ్, మధ్యభారత్, రాజస్థాన్, భోపాల్, మైసూరు, హిమాచల్ ప్రదేశ్, కచ్, హైదరాబాదు రాష్ట్రాల్లోగోధుమల స్వేచ్ఛావాణిజ్య మండలములుగా ఏర్పరచారు ఈమండలములు వివిధప్రాంతాలలో ఎద్దుటికాబాగోధుములు గోధుమ వస్తువుల స్వేచ్ఛగా పంపబడుతున్నది అయితే ఈ మండలాలకి చెలుపలగా యీపదార్థముల ఎగుమతి అనుమతింపబడ లేదు పైమండలములో అట్టిరుకూడా ఇపుడు చేర్చబడినది

ఈమండలము అంతర్భాగము లైన రాష్ట్రాలలో వేటినుండిని మదరాసు రాష్ట్రానికి గోధుములు, గోధుమ పదార్థములను రప్పించుకోడం ఆలస్యాలకు పంపించుకోడం స్వేచ్ఛగా జరుగుతున్నదని ప్రజలకు యిందుమూలముగా తెలుపబడుచున్నది

మద్రాస్ పత్రికారచయితల సంఘ సభ

మద్రాసు, నవంబరు 30 ప్రెస్ కమిషను రిపోర్టును అమలు పరచాలని ప్రభుత్వాన్ని కోరడానికి డిసెంబరు 1 వ తేదీ సాయంత్రం 6 గంటలకు మద్రాసు మహాజనపథ్ హాలులో మదరాసు పత్రికారచయితల సంఘ అధ్వర్యాన సభ జరుగుతుంది తమిళ ప్రజాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎల్ ఎస్ కరయాలర్, శ్రీ పి టి రాజన్, ఎస్ సురుప్పాయి ప్రభృతులు మాట్లాడుతారు

మదరాసు, నవంబరు 27 మదరాసు రాష్ట్రంలో బట్టల వర్తకులు అంగాలైన్సులు పొందియున్నవారు తమ బట్టలను పాండిచేరి, మాహే, కారికాల్ ప్రాంతాలను రాష్ట్రంలో ఎక్కడ నుండి అయినాగాని రవాణా చేయుటకు మదరాసుప్రభుత్వం అనుమతి నొసగుచున్నది అదేప్రకారం లైసెన్సులు పొందిన వారులు తమ నూలును కారికాల్ మాహేలకు పంపుటకు అనుమతి దయగలదుతుంది

రాకపోకలు

మద్రాసు, నవంబరు 30 కొంతి రామమూర్తిగారు నిన్న ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్లారు

ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి చీఫ్